Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

మంగళవారం, మార్చి 18, 2025 | సంపుటి - 20 | సంచిక 167 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## పురుడు పోసుకున్న రాజీవ్ యువవికాసం

**ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ- నిరుద్యోగులకు రుణాలు**

**సబ్సిడీ ద్వారా రుణాలు అందచేత**

**లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేంవత్**



హైదరాబాద్ : రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అసెంబ్లీ ఆవరణలో జరిగిన కార్య క్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు పార్టీ నేతలతో కలిసి ఈ పథకాన్ని సీఎం ప్రారంభించారు. కార్యక్రమంలో మాట్లాడుతూ..


2లో

# తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు

## బిల్లును ఆమోదించిన తెలంగాణ శాసనసభ

## చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు పొట్టి శ్రీరాములు పేరు

## కేంద్రమంత్రులకు సిఎం రేవంత్ సూచన



తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరుకు బదులు.. సురవరం ప్రతాపరెడ్డి పేరు పెడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డిపేరు పెట్టాలని రాష్ట్ర గత శాసనసభ సమావేశాల్లో సభ దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాపరెడ్డి పేరును పెడుతున్నట్లు చెప్పారు. పేరు మార్చినంత మాత్రాన పొట్టి శ్రీరాములు త్యాగాలను తక్కువగా చూడటం లేదన్నారు.

హైదరాబాద్ : తెలుగువర్సిటీ పేరు ఇక సురవరం ప్రతాపరెడ్డి వర్సిటీగా మారనుంది. దీనికి సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. ఆయన ప్రాణత్యాగాలను మనం స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ ఏపీలో కొనసాగుతోందన్నారు. తెలంగాణ వచ్చాక అనేక వర్సిటీలకు పేర్లు మార్చుకున్నామని చెప్పారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం ఎంతో అవసరమన్నారు. తెలంగాణ వచ్చాక ఆర్టీసీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేర్లు మార్చుకున్నామని చెప్పారు. కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు పేర్లు పెట్టుకున్నామని తెలిపారు. అదే ఒరవడిలో తెలుగు వర్సిటీ పేరును మారుస్తున్నామన్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయం ఒక వ్యక్తి కోసమో.. ఒక కులం కోసమో కాదన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలంగాణకు గొప్ప సేవ చేశారని గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా సురవరం ప్రతాప్‌రెడ్డి పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలు కలుషితమయ్యాయో నాయకుల ఆలోచనలు కలుషితమయ్యాయో తెలియడం లేదన్నారు. పొట్టి శ్రీరాములు చేసిన కృషిని ఎవరూ తక్కువగా చూడటంలేదని.. వారి ప్రాణత్యాగాన్ని గుర్తించి అందరూ స్మరించుకోవాలన్నారు. పరిపాలనలో భాగంగా కొన్ని పాలనా పరమైన నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించు కుని వారి పేర్లు పెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన తరువాత గత పదేళ్లుగా ఈ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కొన్ని వర్గాలకు కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

మిగతా 2లో

# తెలంగాణలో పిచ్చోడి చేతిలో రాయిలా పాలన

**మాపై నిందలు మోపినప్పుడు మేం ఎన్నో బాధలు పడ్డాం..**

**మాకు కుటుంబాలు ఉన్నాయ్.. వారు గతంలో ఎన్నో బాధలు పడ్డారు**

**రెవెన్యూను సాధించడంలో రేవంత్‌రెడ్డి ఘోర విఫలం**

**రేవంత్‌రెడ్డి భాష జుగుప్సాకరం : అసెంబ్లీలో కేటీఆర్ ఫైర్**



హైదరాబాద్ : గతంలో రేవంత్‌రెడ్డి తన పట్ల చేసిన వ్యాఖ్యలపై మా కుటుంబాలు ఎంతగానో బాధపడ్డాయని, మాకు కుటుంబాలు ఉన్నాయనే విషయాన్ని మరిచి ఎన్నోసార్లు ఇష్టారీతిన విషయాన్ని మాజీమంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయి మాదిరి తయారైందని ఘాటువ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా పలు కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి అప్రూవర్‌గా మారి.. తన పాలన అట్టర్ ప్లాప్ అని తానే చెప్పారన్నారు. 71 వేల కోట్లు రెవెన్యూ తీసుకురాలేమని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. 2014లో రేవంత్ లాంటి మూర్ఖుడు సీఎం అయి ఉంటే.. తెలంగాణ వెనక్కి పోతుందన్న సమైఖ్యాంధ్ర నేతల మాటలు

2లో

## గ్రీన్ కార్డ్ హోల్డర్లకు వేధింపు

**ఎయిర్‌పోర్టులో నిర్బంధిస్తున్న యూఎస్ అధికారులు**



2

వాషింగ్టన్ : డోనాల్డ్ ట్రంప్ అధ్యక్ష పగ్గాలు చేపట్టాక అమెరికాలో ఉన్న వలసదారులకు చుక్కలు చూపిస్తున్నారు.అమెరికా ఫస్ట్ అన్న నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. ఆ దిశగా వేగంగా అడుగులేస్తున్నారు.

## బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్

**అసెంబ్లీలో చర్చలో మంత్రి పొన్నం**

హైదరాబాద్ : బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్ అవుతుందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. బీసీ బిల్లుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన.. బ్యాక్ వర్డ్ క్లాస్ అంటే సమాజానికి బ్యాక్ బోన్ అని అన్నారు. బీసీ బిల్లును పక్కాగా రూపొందించామన్నారు పొన్నం. బీసీ బిల్లుపై 15 మంది మాట్లాడారు.. బీసీ బిల్లుపై సమగ్రంగా చర్చ జరిగిందన్నారు. బీసీ బిల్లుకు మతమపరమైన రంగు పూయొద్దన్నారు పొన్నం. బీసీ బిల్లుకు న్యాయపరమైన చిక్కులు రాకపోవచ్చన్నారు పొన్నం. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లును అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి..

మిగతా 2లో

# ఉద్యోగాల కల్పనతో పాటు స్వయం ఉపాధి

**రాజీవ్ యువవికాసం మంచి పథకం: సీతక్క** 2



# బిసి రిజర్వేషన్ల బిల్లు కోసం కేంద్రంపై ఒత్తిడి

## తానే నాయకత్వం వహిస్తానన్న సిఎం రేవంత్

**అసెంబ్లీ బిసి, ఎస్సీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదం**

**ప్రభుత్వానికి మద్దతు ప్రకటించిన విపక్ష బిఆర్ఎస్**




హైదరాబాద్ :


రిజర్వేషన్ల సాధనాకు తాను నాయకత్వం వహిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలిసి కట్టుగా అందరం ప్రధాని మోదీ వద్దకు వెళ్దామని ఆయన అన్ని పార్టీలకు పిలుపు నిచ్చారు. అసెంబ్లీలో బిసి, ఎస్సీ రిజర్వేషన్లపై చర్చ సందర్భంగా సిఎం మాట్లాడారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ ఇప్పించాలని కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో తాము రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ సైతం తీసుకుంటామన్నారు. ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సైతం కలిసి రావాలని కోరుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. అసెంబ్లీలో ఆమోదానికి బీసీ రిజర్వేషన్ బిల్లు వచ్చింది. ఈ బిల్లు ఆమోదం కోసం చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించి.. ఈ బిల్లు పెట్టామని పేర్కొన్నారు. అలాగే రాజకీయంగానూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. బీసీలకు రిజర్వేషన్లపై పార్టీలకతీతంగా ఐక్యంగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 1979లోనే ఈ రిజర్వేషన్ల కోసం మండల్ కమిషన్ వేశారని గుర్తు చేశారు. మండల్ కమిషన్‌తోనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ శాసనభలో కీలక బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో పాటు- దేవాదాయ చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం సభ ముందుకు తీసుకొచ్చింది. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు భారాస సంపూర్ణ మద్దతు ఇస్తుందని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఫలాలు అందినప్పుడే బీసీలు సంతోషిస్తారని అన్నారు. ఈ అంశంపై శాసనసభలో ఏకగ్రీవ తీర్మానానికి, పార్లమెంట్‌లో పోరాటానికి భారాస కలిసి వస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఏకగ్రీవంగా

# డీలిమిటేషన్‌పై ఉమ్మడి పోరు

**కలసికట్టుగా ముందుకు సాగాలని నిర్ణయం**

**అఖిలపక్ష భేటీలో ప్రభుత్వం వెల్లడి**

**సమావేశానికి బిజెపి, బిఆర్ఎస్ దూరం**




హైదరాబాద్ : డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా కేంద్రంపై పోరుకు దక్షిణాది రాష్ట్రాలు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే తమిళనాడు కేంద్రంలోని మోడీ సర్కార్‌పై యుద్ధం ప్రకటించింది. డీలిమిటేషన్ విషయంలో తమిళనాడు బాటలోనే తెలంగాణ వెళ్తోంది. ఈ క్రమంలోనే నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని అన్ని పార్టీలను ఏకంగా చేసేందుకు కాంగ్రెస్ పావులు కదుపుతోంది. ఈ మేరకు కాంగ్రెస్ సోమవారం అఖిల పక్ష సమావేశం నిర్వహించింది. డిప్యూటీ- సీఎం భట్టి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్‌లో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, బీజేపీ దూరంగా ఉన్నాయి. ఈ రెండు పార్టీ తరుపున ఎవరూ సమావేశానికి హాజరు కాలేదు. సీపీఐ, సీపీఎం, ఎంఐఎం ప్రతినిధులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సంధ్భరంగా డీలిమిటేషన్‌పై చర్చించారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణా భారత్ కు జరిగే అన్యాయం.. ఈ విషయంలో కేంద్రంపై ఏ విధంగా ఒత్తిడి తీసుకురావాలనే అంశాలపై ప్రధానంగా చర్చ చేసినట్లు తెలిసింది. ఈ సమావేశం అనంతరం జానారెడ్డి మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీలిమిటెషన్‌పై ఉన్న ఆందోళనను అన్ని పార్టీలతో చర్చించి అభిప్రాయాలు తెలుసుకున్నామని అన్నారు.

మిగతా 2లో

# తెలంగాణలో పిచ్చోడి చేతిలో రాయిలా పాలన

నిజం అయ్యేవాన్నారు. 'కుటుంబాలు మాకు లేవా.. పిల్లలు మాకు లేరా? రేవంత్‌కే ఉన్నారా? నాకు అడ్డమైనవారితో లింకులు పెట్టిన నాడు.. మా కుటుంబాలు బాధ పడలేదా? ఢిల్లీలో రేవంత్ రెడ్డి దూకిన గోడలు, హైదరాబాద్‌లో దాటిన రేఖలు, వాటిలు బయట పెట్టాలా? పిచ్చి పనులకు చేస్తున్నారు కాబట్టే.. సీఎంను ప్రజలు తిడుతున్నారు.. దానికి ఎవరు ఏం చేస్తారు? నిండు సభలో బట్టలు విప్పి కొడతామని రేవంత్ బజారు భాష మాట్లాడారు' అంటూ ఫైర్ అయ్యారు. మెదటి ఏడాదిలో రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు కూడా రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. సంపద సృష్టించే జ్ఞానం, తెలివి రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చారే.. తెలంగాణ పెరుగుతుందా అని ప్రశ్నించారు. కేంద్రంతో సఖ్యతగా ఉండి.. నిధులు సాధిస్తానని ఎంత తెచ్చారని నిలదీశారు. కేసీఆర్‌పై కోపంతో.. రైతులను గోస పెడుతున్నారని ఫైర్ అయ్యారు. గాసిప్స్ బంద్ చేసి.. రేవంత్ రెడ్డి గవర్నెన్స్‌పై దృష్టి పెట్టాలని హితవుపలికారు. పదిహేనేళ్లుగా రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్‌లో పత్తాలు ఆడేవారితో గాసిప్స్ నడపటం అలవాటంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. సీఎం ఢిల్లీకి పంపే మూటల లెక్కలు చెప్తున్నారన్నారు. ఖర్గే, రాహుల్, ప్రియాంకగాంధీ, కేసీ వేణుగోపాల్‌కు డబ్బులు పంపే పనిలో రేవంత్ బిజీ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాల్లో రాజాసింగ్ చేసిన కామెంట్స్‌ను ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. రాజాసింగ్‌ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా అని అడిగారు. సోషల్ మీడియా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యవస్థ అని.. అమెరికాలో ఉన్నవారు కామెంట్ పెడితే.. ఎలా కట్టిస్తారా? అని రేవంత్ చెప్పాలన్నారు. సాగర్ సొసైటీలో ఎంత సమయం గడిపేవారో కూడా తెలుసన్నారు. ఇప్పటికే సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ.. ఉదయ 5 గంటలకు మైహోం బాజాకు రేవంత్ రెడ్డి వెళ్తున్నారన్నారు. బీజేపీ నేతల బాగోతాలు కూడా తన దగ్గర ఉన్నాయన్నారు. పదేళ్లు అధికారంలోకి ఉన్న తమకు ఎవరు ఎంటో అన్నీ తెలుసన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆందోళన అవుతుంటే.. రాహుల్ గాంధీ ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు.ఫార్ములా ఈరేసింగ్ కేసును రేవంత్ వదిలిపెట్టినా తాను వదిలిపెట్టేది లేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక.. ఈ రేసింగ్ ఏపిసోడ్ రద్దుపై విచారణ జరుపుతామన్నారు. ఒలంపిక్స్ నిర్వహణలు ఎంత ఖర్చు అవుతుందో రేవంత్‌కు తెలుసా అని అన్నారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చిన సన్నాసికి ఒలంపిక్స్ కావాలా అంటూ మండిపడ్డారు. ఎంఐఎం విషయంలో తాము కూడా తప్పు చేశామన్నారు. ఎంఐఎంకు ఉన్న సంఖ్యా బలమెంత? అక్బరుద్దీన్‌కు ఇస్తోన్న సమయం ఎంత అని ప్రశ్నించారు. అక్బర్ స్పీచ్‌ను పది నిమిషాల్లో క్లోజ్ చేయాలన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చి... ఈసారి తామేంటో ఎంఐఎంకు చూపిస్తామని హెచ్చరించారు. పదేళ్లు అధికారంలో ఉండగా.. అక్బరుద్దీన్ తీరును గమనించలేదని తెలిపారు. అలగటం.. ఏదొక పని చేపించుకోవటం ఆయన నైజమన్నారు. వాళ్ళ పని అయిపోయిందని కాంగ్రెస్ సీనియర్ నేతలే చెప్తున్నారన్నారు. ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ అని.. మంత్రులే చెప్తున్నారన్నారు. అందాల పోటీలు పెట్టి.. ఏం సాధించాలనుకుంటున్నారో రేవంత్ చెప్పాలన్నారు. రైతులకు ఇవ్వటానికి లేని డబ్బులు.. అందాల పోటీలకు ఎక్కడవి అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహిస్తే ఎలా తప్పు అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఉద్యోగాల కల్పనతో పాటు స్వయం ఉపాధి

హైదరాబాద్ : నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూనే మరోవైపు స్వయం ఉపాధి కల్పించాలనేదే మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. యువ వికాసం పథకం ఉపయోగించుకొని యువత ఉపాధి కల్పించుకోవాలని సూచించారు. ఉద్యోగాలు లభించక గ్రామీణ యువత ఇబ్బందులు ఎదుర్కొంటోందని.. వారికి ఉపాధి కల్పించేందుకు ఈ పథకం తీసుకొచ్చామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ పాలనలో యువతకు అండగా ఉంటామని పేర్కొన్నారు మంత్రి సీతక్క. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. యువత ఆర్థికంగా నిలదొక్కుకునేందుకే రాజీవ్ యువ వికాస పథకం తీసుకొచ్చామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాజీవ్ యువ వికాసం పథకం ఆన్‌లైన్ అప్లికేషన్ల ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభం అయ్యింది. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత ఎవరైనా ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు అప్లికేషన్ల వెరిఫికేషన్ కొనసాగుతుంది. అర్హులను ఎంపిక చేసి, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున (జూన్ 2) లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తారు. ఈ పథకం కింద ఒక్కొక్కరు గరిష్టంగా రూ.3 లక్షల వరకు ప్రభుత్వం నుంచి సబ్సిడీ పొందవచ్చు. ఈ పథకం కింద దాదాపు 5 లక్షల మందికి రూ.6 వేల కోట్లతో సబ్సిడీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేయనుంది. దీన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా అమలు చేయనుంది. ఈ పథకానికి సంబంధించిన అర్హతలు, ఎంపిక విధానం తదితర వివరాలు ఆయా కార్పొరేషన్ల వెబ్‌సైట్‌లో ఇప్పటికే వెల్లడించారు.

# ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

**భారత్-న్యూజిలాండ్ నిర్ణయం**

న్యూఢిల్లీ : ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఉగ్రవాదంపై సమష్టి పోరాటానికి భారత్-న్యూజిలాండ్ నిర్ణయించాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఉభయదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగుపరచుకోవడం, అంతర్జాతీయ సవాళ్లను కలిసికట్టు-గా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ తో భేటీ- అనంతరం ఉభయులూ సంయుక్తంగా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. న్యూజిలాండ్ ప్రధాన లక్సన్ మాట్లాడుతూ, భారతదేశంతో పటిష్ట సంబంధాలకు తాము కట్టు-బడి ఉన్నామని అన్నారు. ఇరుదేశాల మధ్య వారధిగా న్యూజిలాండ్‌లోని ఎన్ఆర్ఐలు నిలుస్తున్నారని ప్రశంసించారు. న్యూఢిల్లీకి తనను ఆహ్వానించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కాగా, లక్సన్ పర్యటన సందర్భంగా రక్షణ రంగంలో రెండు దేశాల మధ్య సహకారాన్ని కొనసాగించే ఒక ఒప్పందంపై ఇరుదేశాలు సంతకాలు చేశాయి.

# ప్రధాని మోడీతో తులసీ గబ్బార్డ్ భేటీ

న్యూఢిల్లీ : భారత పర్యటనలో ఉన్న అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ ప్రధాని మోదీతో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా ఉగ్రవాదం, సైబర్ సెక్యూరిటీ వంటి ముప్పును ఎదుర్కోవడంలో సహకారాన్ని పెంపొందించే మార్గాలపై చర్చించినట్లు- సమాచారం. సమావేశం సందర్భంగా గబ్బార్డ్‌కు మోదీ గంగా జలం అందజేశారు.. మోదీకి ఆమె రుద్రాక్ష మాల బహూకరించారు. గడిచిన రెండు నెలల్లో ప్రధాని మోదీతో గబ్బార్డ్ రెండోసారి భేటీ కావడం గమనార్హం. అంతకుముందు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో గబ్బార్డ్ సమావేశమయ్యారు. నిఘా సమాచారాన్ని పంచుకోవడంతోపాటు- భారత్-అమెరికా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. ఖలిస్తానీ ఉగ్ర సంస్థ సిక్కు ఫర్ జస్టిస్‌తో పాటు- దాని వ్యవస్థాపకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూపైనా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రాజ్‌నాథ్ కోరారు. అనంతరం జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో తులసీ గబ్బార్డ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

# తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు

కేంద్ర పదవుల్లో ఉన్నవారు కూడా ఇలా చేయడం సమంజసం కాదన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకున్నామని.. ఇది ఎన్టీఆర్ ను అగౌరవపరిచినట్టు కాదు అని తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీకి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టుకున్నామని చెప్పారు. వైఎస్ పేరుతో ఉన్న హార్టికల్చర్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామన్నారు. వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరును పెట్టుకున్నామన్నారు. ఇందులో భాగంగానే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకున్నామని చెప్పారు. ఏపీలో ఆ పాత పేర్లతో కొనసాగుతున్న యూనివర్సిటీలకు తెలంగాణలో పేర్లు మార్చుకున్నామన్నారు. ఒకే పేరుతో రెండు యూనివర్సిటీలు ఉంటే పరిపాలనలో గందరగోళం ఉంటుందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలకు, సంస్థలకు తెలంగాణ పేర్లు పెట్టుకుంటున్నామని వెల్లడించారు. అంతే కానీ వ్యక్తులను అగౌరవపరిచేందుకు కాదని క్లారిటీ ఇచ్చారు. విశాల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు బాధ్యతాయుత పదవుల్లో ఉన్నవారు కులాన్ని ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. కుల, మత ప్రాతిపదికన విభజించి రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకుంటే అది తప్పని అన్నారు. గుజరాత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరుతో ఉన్న స్టేడియం పేరు తొలగించి ప్రధాని మోదీ పేరు పెట్టారన్నారు. తాము అలాంటి తప్పిదాలు చేయలేదని.. చేయమని స్పష్టం చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుందామన్నారు. చిత్తశుద్ధి ఉంటే కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్రం నుంచి అనుమతులు తీసుకురావాలని అన్నారు. బల్కంపేట నేచర్ క్యూర్ హాస్పిటల్‌కు రోశయ్య పేరు పెట్టుకుందామన్నారు. రోశయ్య సేవలను కీర్తించుకునేలా అక్కడ వారి విగ్రహాన్ని ఆవిష్కరించుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# పురుడు పోసుకున్న రాజీవ్ యువవికాసం

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలోనే 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. తొలి ఏడాదిలోనే ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రంలో 50లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. త్వరలోనే స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న 65 లక్షల మంది మహిళలకు 1.20 కోట్ల నాణ్యమైన చీరలు పంపిణీ చేయనున్నట్లు- సీఎం వెల్లడించారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో ఇప్పటివరకూ కులగణన జరగలేదు. సమాజానికి ఎక్స్ రే వంటి కులగణన దేశమంతా జరగాలని రాహుల్ గాంధీ చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ.. అసెంబ్లీలో బిల్లు కూడా ప్రవేశపెట్టాం. ఎస్సీల వర్గీకరణ కోసం 35 ఏళ్లుగా ఉద్యమం సాగుతోంది. దశాబ్దాలుగా నానుతున్న ఎస్సీ వర్గీకరణపై కూడా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాం. అబద్ధాల పునాదుల మీద మేము ప్రభుత్వాన్ని నడపలేం. గత ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారాకు పాల్పడింది. దుబారా ఖర్చులను తగ్గించుకుంటూ అప్పులు చెల్లిస్తున్నాం. ఒక్క ఇసుక విక్రయంలోనే రోజువారీ ఆదాయం రూ.3 కోట్లు పెరిగిందని వివరించారు. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లలో 17 శాతం పెరుగుదల నమోదైంది. ధరల పెరుగుదలను నియంత్రించడంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఉందని సిఎం అన్నారు. నాకు పరిపాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. మంత్రివర్గం నుంచి మంత్రులను తొలగిస్తేనే.. పట్టు ఉన్నట్లా? అధికారులను తొలగించి, బదిలీలు చేస్తేనే పాలనపై పట్టు- సాధించినట్లు అవుతుందా?ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాం. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని మా ఎమ్మెల్యేలకు.. అసలైన అర్హులకు పథకాలు తప్పకుండా వర్తింపజేయాలని అధికారులకు చెబుతున్నాను. అన్నింటినీ సవ్యంగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లడమే నా విధానం. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగించడమే మా లక్ష్యం అని సీఎం అన్నారు. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూనే స్వయం ఉపాధి కల్పించాలనేదే ప్రభుత్వ లక్ష్యం. యువ వికాసం పథకాన్ని ఉపయోగించుకొని యువత ఉపాధి కల్పించుకోవాలి. ఉద్యోగాలు లభించక గ్రామీణ యువత ఇబ్బందులు ఎదుర్కొంటోంది. యువ వికాసం పథకాన్ని గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలి. ఏడాది వ్యవధిలోనే గ్రూప్-1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు కూడా ఇచ్చాం. రాష్ట్రంలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వాలని ధర్నాలు జరిగే రోజులొచ్చాయి. యువతకు ప్రభుత్వ, ప్రైవేటు- ఉద్యోగాల కల్పనతో పాటు- స్వయం ఉపాధిపైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని భట్టి అన్నారు. రాజీవ్ యువ వికాసం' పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ- నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయనుంది. యువ వికాసానికి ఇవాళ్టి నుంచి ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 6 నుంచి మే 30 వరకు లబ్ధిదారుల ఎంపిక, యూనిట్ల కేటాయింపు ప్రక్రియ ఉంటుంది.ఎన్నికల వేళ ఇచ్చిన హామీల్లో ఒక్కో హామీని నెరవేరుస్తూ వస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆరు హామీల్లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం.. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మరో పథకాన్ని ప్రారంభించారు. సోమవారం నాడు.. తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ స్కీమ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా 5 లక్షల మందికి రూ. 6 వేల కోట్ల రాయితీ రుణాలు మంజూరు చేయనున్నారు. ఒక్కో లబ్దిదారుడికి రూ. 4 లక్షల వరకు రుణం మంజూరు చేయనున్నారు. 60 నుంచి 80 శాతం వరకు రాయితీతో ఈ రుణాలు మంజూరు చేయనున్నారు. ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఏప్రిల్ 6వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుంది. జూన్ 2వ తేదీన రాయితీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున రుణాలు మంజూరు చేయనుంది ప్రభుత్వం. 5 లక్షల మంది యువతకు రూ 6 వేల కోట్లు- ఇవ్వనుంది ప్రభుత్వం. రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తే.. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి సగటు-న 4,200 మందికి లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# డీ లిటిటేషన్‌పై ఉమ్మడి పోరు

అన్ని పార్టీల అభిప్రాయాలు తెలుసుకోమని ప్రభుత్వం తనకు చెప్పిందన్నారు. డీలిమిటేషన్‌పై ఐక్యంగా పోరాడాలని ప్రాథమికంగా నిర్ణయించామని తెలిపారు. ఇది డీలిమిటేషన్ విషయంలో కేంద్రానికి వ్యతిరేకంగా చేస్తోన్న పోరాటంలో తొలి అడుగు అని పేర్కొన్నారు. భవిష్యత్‌లోనూ ఇలాంటి సమావేశాలు మరిన్ని జరుగు తాయన్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్ నేతృత్వంలో చెన్నైలో జరగనున్న దక్షిణాది రాష్ట్రాల అఖిలపక్ష సమావేశానికి తెలంగాణ డెలిగేషన్ వెళుతుందని.. ఈ బృందంలో అన్ని పార్టీల నుండి ఒక్కొకరు హాజరవుతారని తెలిపారు. ఇక.. ఈ సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ దుమ్మా కొట్టడంపైన ఆయన స్పందించారు. అఖిల పక్ష సమావేశానికి పార్టీల గైర్హాజరు తాత్కాలికమేనని.. భవిష్యత్తులో అన్ని పార్టీలు కలిసి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ విషయంలో అందరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో చివరకు అందరం ఒక్క దగ్గర కలుస్తామని పేర్కొన్నారు. అయితేకాంగ్రెస్ పార్టీకి డిలిమిటేషన్ పై చిత్తశుద్ధి లేదని మీడియాతో జరిగిన చిట్ చాట్ లో బీఆర్ఎస్ నేతలు మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ మాట్లాడుతూ.. అన్నారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ వైఖరి ఎంటో చెప్పలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి కేంద్రంలో అధికారం లేదు.. అధికారంలో ఉన్న బీజేపీకి మేము డీ లిమిటేషన్ పై చెప్పాల్సింది గట్టిగా చెప్తాం.. ఇవాళ్టి అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టారో స్పష్టత లేదని వారు పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న వివక్ష, అన్యాయంపై మేము ఎప్పటి నుంచో పోరాటం చేస్తున్నామని హరీష్ రావు, కేటీఆర్ తెలిపారు. ఇక, దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కంటే ముందే మేము గొంతు ఎత్తామని కేటీ-ఆర్, హరీష్ రావు చెప్పుకొచ్చారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన పాలసీపై కేంద్రానికి మేము చెప్తామని తెలిపారు. అలాగే, ఈ నెల 22వ తేదీన తమిళనాడులో జరిగే దక్షిణాది రాష్ట్రాల జేఏసీ సమావేశంకు మా ప్రతినిధుల బృందం హాజరవుతుందని వెల్లడించారు.

# సీతారామతో ఎవరికి ఉపయోగం

**తెలంగాణ ఆదివాసి సంక్షేమ పరిషత్**

ఖమ్మం : సీతారామ ప్రాజెక్ట్ నీళ్లను తరలించేది జిల్లా ప్రజల సౌకర్యార్థమా లేక మంత్రుల సాగు భూములకా అని తెలంగాణ ఆదివాసి సంక్షేమ పరిషత్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టం నాగేశ్వరరావు ప్రశ్నించారు. కారేపల్లి మండల కేంద్రంలో గల కొమరం భీమ్ సెంటర్‌లో సోమవారం ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో సీతారామ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం వల్ల పినపాక, కొత్తగూడెం, ఇల్లెందు, భద్రాచలం నియోజకవర్గ ప్రజలు తమ బీడు భూములు సాగు భూములుగా మారుతాయని ఎంతో ఆశపడ్డారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వారి ఆశలను నిర్వీర్యం చేస్తూ ఏజెన్సీ ప్రాంతాలకు చుక్క నీళ్లను ఇవ్వకుండా అన్యాయానికి గురిచేస్తుందన్నారు. ఏజెన్సీ ప్రాంత నీళ్లను ఖమ్మం జిల్లాలోని మంత్రులు పొంగులేటి, తుమ్మల, భట్టిల భూములకు ఉపయోగపడే విధంగా తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాంత హక్కులను కాపాడాల్సిన ఇల్లెందు, పినపాక, భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మకు నీరెత్తినట్లు- వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఆదివాసీల రక్షణ గురించి మాట్లాడక పోవడంతో పాటు- పాలక ప్రభుత్వానికి వత్తాసు పలికే విధంగా ఈ ప్రాంత శాసనసభ్యులు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. కాల్వలు తవ్విన రైతుల భూముల్లో చుక్క నీళ్లు ముట్టే పరిస్థితులు లేవన్నారు. జిల్లాలో నలుగురు ఆదివాసి ఎమ్మెల్యేలు ఉండి కూడా సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఖమ్మం, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాలకు తరలిస్తుంటే చోద్యం చూస్తున్నారని ఎద్దేవా చేశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు జిల్లా రైతులందరి భూములకు అందే వరకు ఎమ్మెల్యేల కార్యాలయాలను ముట్టడించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఈసాల సురేశ్, పూనెం శివరాం, వాగబోయిన చంద్రయ్య దొర, చీమల వెంకటేశ్వర్లు, రామచంద్రు పాల్గొన్నారు.

# నటి రన్యారావుపై బీజేపీ వివాదాస్పద వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : బంగారం స్మగ్లింగ్ కేసులో అరెస్టయిన కన్నడ నటి రన్యారావుపై బీజేపీ ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆమె ప్రైవేట్ భాగాల్లో బంగారం దాచి స్మగ్లింగ్ చేసిందంటూ హాట్ కామెంట్స్ చేశారు. అంతేకాకుండా బంగారం స్మగ్లింగ్ వ్యవహారంలో రాష్ట్ర మంత్రుల ప్రమేయం కూడా ఉందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. బీజాపూర్ సిటీ ఎమ్మెల్యే బసంగౌడ పాటిల్ యత్నాల్ మాట్లాడుతూ.. 'ఆమె (రన్యారావు) తన శరీరమంతా బంగారంతో కప్పేసింది. తన ప్రైవేట్ భాగాల్లో బంగారం దాచి స్మగ్లింగ్ చేసింది. ఈ కేసులో రాష్ట్రానికి చెందిన కొందరు మంత్రుల ప్రమేయం ఉంది. అందుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించాను. రన్యారావుకు ఎయిర్‌పోర్ట్‌లో ఎవరు సహకరించారు, బంగారం ఎలా తీసుకొచ్చారు వంటి విషయాలన్నీ శాసనసభ సమావేశాల్లో బహిర్గతం చేస్తాను. ఈ వ్యవహారంతో ప్రమేయం ఉన్న మంత్రుల బండారం కూడా బయటపెడతాను' అంటూ హాట్ కామెంట్స్ చేశారు. రన్యా రావు దుబాయ్ నుంచి రూ.14 కోట్లకు పైగా విలువైన బంగారం స్మగ్లింగ్ చేస్తూ బెంగళూరు విమానాశ్రయంలో పట్టుబడిన విషయం తెలిసిందే. ఆమెను అరెస్ట్ చేసిన అనంతరం డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు లావెల్లె రోడ్‌లోని ఆమె ఇంటిలో సోదాలు నిర్వహించగా రూ.2.06 కోట్ల విలువైన బంగారు నగలు, రూ.2.67 కోట్ల నగదు పట్టుబడ్డాయి. దీంతో పట్టుబడిన మొత్తం నగదు, బంగారం విలువ 17.29 కోట్లుగా అధికారులు నిర్ధారించారు. ప్రస్తుతం ఆమె బెంగళూరులోని పరప్పన అగ్రహార జైలులో ఉన్నారు. అయితే, తాను ఏతప్పూ చేయలేదని.. తప్పుడు కేసులో ఇరికించారంటూ పేర్కొన్నారు. తనను విమానంలోనే అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వివరణ ఇవ్వడానికి కూడా అధికారులు అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు.

# బిసి రిజర్వేషన్ల బిల్లు కోసం కేంద్రంపై ఒత్తిడి

మద్దతు తెలుపుతూ ఓటేస్తామని చెప్పారు. బిల్లుపై రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ఒత్తిడి తీసుకురావాలని హరీశ్‌రావు కోరారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ, బీసీ రిజర్వేషన్ల బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. దేవాదాయ చట్టసవరణ బిల్లును మంత్రి కొండా సురేఖ శాసనసభ ముందుకు తీసుకొచ్చారు. వీటితో పాటు- తెలుగు యూనివర్సిటీ-కి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టే బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆ తర్వాత వీటిపై పలువురు సభ్యులు మాట్లాడారు. అనంతరం ఈ బిల్లులు సభ ఆమోదం పొందినట్లు- స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రకటించారు.

# గ్రీన్ కార్డ్ హోల్డర్లకు వేధింపు

అక్రమ వలసదారులను యుద్ధప్రాతిపదికన తరిమేసిన ట్రంప్ ఇప్పుడు సీనియర్ గ్రీన్ కార్డ్ హోల్డర్స్ పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. అమెరికన్ ఇమ్మిగ్రేషన్ అధికారులు గ్రీన్ కార్డు హోల్డర్స్ పై గట్టి నిఘా పెట్టారు. ముఖ్యంగా ఇండియన్స్ పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. గ్రీన్ కార్డులను అయిర్ పోర్టులో సబ్మిట్ చేసి వెళ్లాలంటూ ఆంక్షలు విధిస్తున్నట్లు సమాచారం. ఎయిర్ పోర్టులో గ్రీన్ కార్డులు సబ్మిట్ చేయకపోతే రాత్రంతా ఎయిర్ పోర్టులోనే నిర్బంధిస్తున్నట్లు సమాచారం.అయితే.. గ్రీన్ కార్డు హోల్డర్స్ ని నిర్బందించే అధికారం ఎయిర్‌పోర్టు అధికారులకు లేదని.. ఈ అంశంపై కోర్టుకెళ్లే హక్కు గ్రీన్ కార్డు హోల్డర్స్ కి ఉందని.. ఇండియన్ ఎంబసీ అధికారులు అంటున్నారు. అమెరికా అధికారుల బెదిరింపులకు భయపడొద్దని.. గ్రీన్ కార్డులు ఎయిర్పోర్టులో సబ్మిట్ చేయాల్సిన అవసరం లేదని అంటున్నారు.

# బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్

బడుగులకు అండగా నిలబడ్డ ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బడుగుల కోసం పార్టీలకు అతీతంగా ఒక్కటవడం అభినందనీయమని అన్నారు. 2017లో గత ప్రభుత్వం బీసీలకు 37శాతం రిజర్వేసన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిందని చెప్పారు. ఆ బిల్లును గవర్నర్ కాన్సెంట్ కోసం పంపిందని, గవర్నర్ రాష్ట్ర పతికి పంపారని తెలిపారు. దానిని ఉపసంహరించుకుంటూ.. కొత్త బిల్లును పంపుతున్నట్టు- సీఎం చెప్పారు. 50??? రిజర్వేషన్లు మించొద్దనే నిబంధన ఉందని, దానిపై పార్లమెంటు-లో రాజ్యాంగ సవరణ అవసరమని సీఎం అన్నారు. ఇందుకోసం మనందరం పార్టీలకు అతీతంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలుద్దామని సీఎం చెప్పారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ప్రధాన మంత్రి అపాయింట్ మెంట్ ఇప్పించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. అదే విధంగా పార్లమెంటు-లో ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కూడా కలుద్దామని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోసం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రయత్నించాలని కోరారు.

# కోల్‌కతా హైకోర్టుకు వెళ్లవచ్చు

**అత్యాచార బాధితుల తల్లిదండ్రులకు సుప్రీంకోర్టు అనుమతి**

న్యూఢిల్లీ : కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో అత్యాచారం, హత్యకు గురైన బాధితురాలి కేసులో మరింత లోతుగా దర్యాప్తు జరిపేందుకు సీబీఐని ఆదేశించాలని కోరుతూ ఆమె తల్లిదండ్రులు వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. దీనిపై దర్యాప్తు చేయించాలని కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించేందుకు పిటిషనర్లకు అత్యున్నత న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. సీజేఐ సంజీవ్ ఖన్నా సారథ్యంలోని ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. ఈ దశలో తిరిగి దర్యాప్తు జరపాల్సిందిగా సీబీఐని ఆదేశించలేమని పేర్కొంది. బాధితురాలి కుటుంబ సభ్యుల తరఫున సీనియర్ అడ్వకేట్ కరుణ నుండి హాజరుకాగా, సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరయ్యారు. మెడికో హత్యాచారం కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌కు జనవరి 20న సీల్దా సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధించింది. అయితే మరికొందరి పాత్రను నిర్ధారించేందుకు సీబీఐ మరింత లోతైన దర్యాప్తు జరపాలని బాధితురాలి తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈమేరకు సీబీఐను ఆదేశించాల్సిందిగా వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే సీబీఐ తరఫు న్యాయవాది వాదన విన్న అనంతరం కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించడం సముచితమని సుప్రీం ధర్మాసనం భావించింది. కాగా, హత్యాచార బాధితురాలి న్యాయం జరగాలని కోరుతూ ఈనెల మొదట్లో రెండు ర్యాలీలు కోల్‌కతాలో జరిగాయి. హత్యాచార ఘటన జరిగిన ఏడు నెలలైన సందర్భంగా ఈ ఘటనను ఖండిస్తూ పౌర సమాజాలు ర్యాలీలు చేపట్టారు. మార్చి 1న విద్యాశాఖ మంత్రి బ్రత్య బసు వాహనం ఢీకొనడంతో జాదవ్‌పూర్ క్యాంపస్ స్టూడెంట్ గాయపడిన ఘటనపై కూడా వీరు నిరసన తెలిపారు. ఆర్జీ కర్ మెడికో హత్యాచార ఘటనలో నిందితులందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సంజీవ్ రాయ్‌కు జీవితాంతం జైలులోనే ఉండాలని సీల్దా కోర్టు శిక్ష విధించగా, ఈ నేరంలో ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ మరో ముగ్గురి ప్రమేయం ఉందని, వారిని కూడా అరెస్టు చేయాలని బాధితురాలి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. తొలుత ఈ కేసుపై కోల్‌కతా పోలీసులు దర్యాప్తు చేపట్టగా ఆ తర్వాత కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించారు.

# ఓయూ క్యాంపస్‌లో విద్యార్థుల ర్యాలీ



## పోలీసుల మోహరింపుపై ఆగ్రహం

హైదరాబాద్ : ఉస్మానియా యూనివర్సిటీలో అన్ని రకాల ఆందోళనలను నిషేధిస్తూ అధికారులు సర్క్యులర్ విడుదల చేసిన నేపథ్యంలో ఓయూలో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతోంది. క్యాంపస్ మొత్తం ఖాకీల అడ్డాగా మారిపోయింది. పరిపాలన భవనం గేటు వద్ద పదుల సంఖ్యలో పోలీసులు, మరోవైపు పదుల సంఖ్యలో ఓయూ సెక్యూరిటీ– సిబ్బందిని మోహరించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మెయిన్ లైబ్రరీ నుండి ఆర్ట్స్ కళాశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిరసన ప్రదర్శన నిర్వహించిన అనంతరం లా కళాశాల ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించేందుకు వెళు–ండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో విద్యార్థులు ఓయూ వీసీ, ప్రభుత్వం, పోలీసులకు వ్యతిరేకంగా నినదించారు. పోలీసులు అడ్డుకోగా విద్యార్థులు ప్రతిఘటించారు. ఈ నేపథ్యంలో ఇరుపక్షాల మధ్య తీవ్ర తోపులాట చోటు–చేసుకుంది. అక్కడ ఉన్న విద్యార్థి నాయకులను అందర్నీ పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకొని అంబర్‌పేట,నల్లకుంట పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. యూనివర్సిటీలను నిర్వీర్యం చేసే కుట్ర రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది అని ఆరోపించారు. వర్సిటీలో విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేసే పని ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు. ఉస్మానియా ఉద్యమ స్ఫూర్తి ముఖ్యమంత్రి కి ఏం తెలుసని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ పార్టీ ఇకనైనా కక్షపూరిత రాజకీయ పాలన మానుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఓయూ విద్యార్థులను వాడుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. ఉస్మానియా విద్యార్థులతో బస్సు యాత్ర చేయించింది అప్పుడే మర్చిపోయారా అని దుయ్యబట్టారు. తమ హక్కుల కోసం పోరాడే విద్యార్థులను అణగదొక్కేందుకు ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టు–కొని నిర్బంధం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి–కై–నా అధికారులు జారీ చేసిన సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల రాజ్యాంగ హక్కులను అణిచివేసేందుకు నియంతృత్వ మార్గాలను ఎంచుకున్న ఓయూ వైస్ ఛాన్సలర్ చర్యలను తీవ్రంగా ఖండించారు. వైస్ ఛాన్సలర్ ఎం.కుమార్ తీరు నియంతృత్వ పోకడలతో ఉన్నదని మండిపడ్డారు. యూనివర్సిటీ–లలో ప్రజాస్వామ్య చర్చలు, పరిశోధనలు సహజమైన అంశమని గుర్తు చేశారు. దేశంలో, రాష్ట్రంలో సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ అంశాల్లో అన్యాయం జరిగితే ఓయూ విద్యార్థులు స్పందిస్తారని చెప్పారు. తెలంగాణ ఉద్యమం మొదలు అనేక ప్రజాస్వామ్య ఉద్యమాలకు ఓయూ వేదికగా ఉన్నదని గుర్తు చేశారు. విద్యార్థులు తమ సమస్యల పరిష్కారానికి, రాజ్యాంగం కల్పించిన హక్కుల అమలుకు ఉద్యమాలు నిర్వహిస్తారనే కనీస అవగాహన లేకుండా సర్క్యులర్ జారీ చేయడం అధికారుల అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఓయూ అభివృద్ధికి, ఓయుకు నిధులు కోసం ఓయూ విద్యార్థి సంఘాలు, ప్రొఫెసర్లు ఉద్యమించడం సాధారణమేనని చెప్పారు. కానీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మాత్రం విద్యార్థుల సంక్షేమం గాలికొదిలి, యూనివర్సిటీ– అస్తిత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులపై చెత్త నిర్ణయాలు రుద్దాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. వర్సిటీ–లో అకడమిక్ వాతావరణ కాపాడటం అంటే విద్యార్థులకు అవసరమైన టీ–చర్ పోస్టుల భర్తీ గురించి మాట్లాడటమని అభిప్రాయపడ్డారు. కానీ అధికారులకు విద్యాసదుపాయాలు, వసతులు మెరుగు పరచడం అనే కనీస అవగాహన లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు నెలల వీసీ పాలనలో ఆయన విద్యార్థులతో, విద్యార్థి సంఘాల నాయకులతో ఒక్క సమస్య మీద కూడా చర్చించలేదని గుర్తు చేశారు. దివ్యాంగ విద్యార్థులు తమ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తే, వారిని అమానుషంగా అరెస్టు చేయించి, కేసులు నమోదు చేశారని వాపోయారు. ఓయూ వైస్ ఛాన్స్లర్ అంటే విద్యార్థులు, ప్రొఫెసర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ కు అందుబాటులో ఉండాలి అనే సోయి మరిచి, తానొక కార్పొరేట్ కంపెనీ సీఈవోగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఓయూ అభివృద్ధికి బడ్జెట్ లో నిధులు కేటాయించి, విశ్వ విద్యాలయాల సమస్యలు పరిష్కరించాలని విద్యార్థి సంఘాలు కోరుతుంటే దానికి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం వైస్ ఛాన్స్లర్ల ద్వారా ఇటు–వంటి అణిచివేత చర్యలకు దిగుతుందా అనే సందేహాలు విద్యార్థులలో కలుగుతున్నాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రభుత్వ పెద్దలు ఈ అంశంపై తక్షణమే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది ప్రభుత్వ విధానమైతే ఓయూ విద్యార్థులు ఆగ్రహానికి గురి కావల్సి ఉంటుందని హెచ్చరించారు.

## సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి రైల్వే లైన్ ఆమోదం

### దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం దక్కింది

### రైల్వే బడ్జెట్ చర్చలు ఎంపి కేశినేని చిన్ని

న్యూఢిల్లీ : ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో రైల్వే బడ్జెట్ కేటాయింపులు 2019–20లో రూ.68,000 కోట్ల నుంచి 2025–26 నాటికి రూ.2 లక్షల కోట్లకు పెరిగిందని తెలుగుదేశం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. సోమవారం లోక్‌సభలో రైల్వేపై డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్‌పై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి రైల్వే లైన్‌ను ఆమోదించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ కేశినేని శివనాథ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ రైల్వే బడ్జెట్ దేశా రైల్వే భవిష్యత్తుకు అనుకూలంగా మార్చాలనే ఎన్డీఏ ప్రభుత్వ నిబద్ధత ప్రతిబింబిస్తోందని అన్నారు. విజయవాడ సమీపంలోని పరిటాలలో మల్టీ–మోడల్ కమర్షియల్ కార్గో –టె–ర్మినల్ ఏర్పాటు– చేయడాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ స్వాగతించారు. అమరావతి రాజధానిని ప్రధాన నగరాలు, ఓడరేవులతో అనుసంధానిచడం ద్వారా ఆర్థిక వృద్ధిని పెంపొందించడంలో అమరావతి రైల్వే లైన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కోచ్ ఉత్పత్తి లక్ష్యం 2023–24 నుంచి 2024–25 వరకు 11శాతం పెరిగిందని, దేశీయ తయారీలో పురోగతిని పరిగణనలోకి తీసుకుంటూ కోచ్‌లను ఎగుమతి చేసే సామర్థ్యాన్ని ప్రభుత్వం అన్వేషించాలని ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు. గత మూడేళ్లుగా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద స్టేషన్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఎంపీ కేశినేని శివనాథ్ తీసుకెళ్లారు. విజయవాడ గుణదల–బెజవాడ క్రాసింగ్ వద్ద ఆర్ఓబీ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంతో జాయింట్ సర్వే పూర్తి కాగా, ఈ ప్రతిపాదన ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం వద్ద ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్న అంశాన్ని ఎంపీ శివనాథ్ ప్రస్తావించారు. అజిత్‌సింగ్ నగర్‌లో ఆర్ఓబీ లేకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు వివరించి, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ జోక్యం చేసుకుని పరిష్కరించాలని ఎంపీ శివనాథ్ కోరారు. కేందప్రభుత్వం రైల్వే వేగవంతమైన, మెరుగైన సమర్థత, స్థిరత్వాన్ని నిర్ధారించడంపై దృష్టి కేంద్రీకరించడం శుభ పరిణామమని అన్నారు. రైల్వే రూట్లలో 97శాతం విద్యుద్దీకరణలో సుస్థిరత పట్ల కేంద్ర ప్రభుత్వ నిబద్ధత స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఆధునికీకరణ కోసం 1,337 స్టేషన్లను ఎంపిక చేసినట్లు– తెలిపారు. 136 వందే భారత్ రైళ్ల ఏర్పాటు–తో సుదూర ప్రాంతాలకు వేగవంతమైన అనుసంధానం గణనీయంగా మెరుగుపడిందని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

## హిందూ ఆలయాల నియంత్రణ ఎవరిది?

### లోక్‌సభలో జనసేన ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

న్యూఢిల్లీ : హిందూ ఆలయాలపై ప్రభుత్వాల నియంత్రణ గురించి లోక్‌సభలో కాకినాడ జనసేన ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ చర్చించారు. హిందూ ఆలయాలు రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రణలో, ఇతర మతాల ప్రార్థనా స్థలాలు స్వతంత్రంగా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్న హిందూ ఆలయాల నుంచి వచ్చిన ఆదాయం ఎంత అని నిలదీశారు. ఆలయాల నుంచి వచ్చిన నిధులను ఇతర అవసరాల కోసం ఖర్చు చేశారా అని అడిగారు. ఆలయాలకు స్వతంత్రత కోరుతూ మత సంస్థల నుంచి డిమాండ్లు ఏమైనా వచ్చాయా అని ప్రశ్నించారు. ఈ విషయంపై కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా ఆలయాలతో సహా 3,698 చారిత్రక కట్టడాలు, పురాతన నిర్మాణాలను జాతీయ ప్రాముఖ్యత కలిగిన వాటిగా వర్గీకరించామని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. ఆర్కియాలాజికల్ సైట్స్ అండ్ రిమెయిన్స్ యాక్ట్ 1958 ప్రకారం వాటిని పరిరక్షిస్తున్నామని చెప్పారు. వాటిలో ఆలయాలతో సహా 143 చారిత్రక ప్రదేశాల్లో టికెట్ల ద్వారా ఆర్కియాలిజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆదాయాన్ని గడిస్తోందని అన్నారు. వాటి ద్వారా 2023–24లో రూ. 317.92 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ నిధులను భారత పురావస్తు శాఖ (ఆ÷ూఒ) పురాతన కట్టడాల పరిరక్షణకు తప్ప దారి మళ్లించదని స్పష్టం చేశారు. ఆ÷ూఒ పరిధిలో ఉన్న ఆలయాలకు స్వతంత్రత కల్పించాలని డిమాండ్ ఏదీ తమ దృష్టికి రాలేదని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు.

## బిసిలకు అన్ని రంగాల్లో న్యాయం జరగాల్సిందే

### వారికి రాజ్యాంగ పరంగా హక్కులు దక్కాలి

### బిసి బిల్లుకు మద్దతు తెలిపిన బిజెపి

హైదరాబాద్ : జనాభా లెక్కన రిజర్వేషన్లు ఉండాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన అని బీజేఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ అన్నారు. పూలే వారసులం అయిన బీసీలకు చదువులు దక్కడం లేదు.. తాము కరిగిపోతూ సమాజానికి సేవ చేస్తున్నాం.. అవకాశాలు మాత్రం బీసీలకు రావడం లేదు.. గత పాలకులు 7లక్షల కోట్ల అప్పులు చేశారు.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ అప్పు మరింత పెరిగింది.. లక్షల కోట్ల రూపాయల అప్పు బీసీలపై పెట్టారు అని ఆయన ఎద్దేవా చేశారు. 2 కోట్లకు పైగా ఉన్న బీసీలకు ఎంత ఉపాధి దక్కుతుంది, ఎన్ని నిధులు ఇస్తున్నారు అని ప్రశ్నించారు. బీసీలకు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది.. 60 శాతం బీసీలకు స్థానిక సంస్థల ప్రతినిధులు అయితే సరిపోదు.. శాసనసభలో కూడా ప్రాతినిధ్యం కావాలని డిమాండ్ చేశారు. రెండు పార్టీలు ఆడుతున్న నాటకంలో బీసీలు బలి అవుతున్నారని పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఇక, మతపరమైన రిజర్వేషన్లు చెల్లవని హైకోర్టు కొట్టివేసిందని శంకర్ తెలిపారు. దీనిపై సుప్రీం కోర్టులో స్టే కొనసాగుతుంది.. టెక్నికల్ గా కూడా ఆలోచన చేయాలని కోరుతున్నాను.. అలాగే, అడ్వకేట్ జనరల్ గా బీసీలకు అవకాశం రావడం లేదు.. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి అన్నారు. ఆ మేరకు ఆదేశాలు ఇచ్చి సీఎం చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. జడ్జి నియామకంలో కొలీజియంకు పంపే పేర్లలో అన్యాయం జరుగుతుంది.. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు 7నుంచి 8 వేల కోట్ల రూపాయలు వస్తాయని అనుకున్నాం.. 22 ఓట్లు ఉన్న ఓ ఇంట్లో 5 పదవులు ఉన్నాయి.. అలాగే, నల్గొండ జిల్లా నేతలకు ఒక్క ఇంట్లినే రెండు మూడు పదవులు ఉన్నాయని ఆరోపించారు. 19 మంది మాత్రమే బీసీలు ఉన్నారంటే అందరూ అర్థం చేసుకోవాలి.. బీసీల ఆత్మగౌరవ భవనాల్లో కూడా అన్యాయం జరిగింది.. ఎవరితోనూ సంబంధం లేదు.. బీసీలకు జరిగిన అన్యాయంపై మాట్లాడుతాను అని పాయల్ శంకర్ చెప్పుకొచ్చారు. ఇక, భవిష్యత్తులో బీసీలకు మంచి జరగాలనేదీ ఈ బిల్లు ఉద్దేశం అని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. కాగితాల మీద కార్పోరేషన్లు ఇస్తే బ్రతుకులు మారవు.. 33 జిల్లాలను పాలిస్తున్న మీకే ఇంత ఆతృతగా ఉంటే దేశంలో ఇన్ని రాష్ట్రాలు దేశాన్ని పాలిస్తున్న మాకెంత ఆతృత ఉంటుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు సహేతుకం అయితే రిజర్వేషన్లు పెంచుకోవచ్చని చెప్పింది.. అప్పుడు సుప్రీంకోర్టులో సరైన వాదనలు వినిపించి ఉంటే ఆ తీర్పు వచ్చేది కాదు.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సరైన వాదనలు వినిపించింది కాబట్టి ఎస్సీ వర్గీకరణ జరుగుతుంది.. సుప్రీంకోర్టు తీర్పును బూచిగా చూపించి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు కోర్టును ఒప్పించగలిగాం.. మా బాధలు అందరికీ తెలియాలి.. కాంగ్రెస్ ఆలోచన తీర్మానం చేసి పంపితే అయిపోతుంది అన్నట్టు– ఉంది.. మంచి పని చేసే ముందు పాజిటివ్ గా ఆలోచన చేయాలి.. చర్చ ప్రారంభానికి ముందే ఇతరులపై ఎందుకు ఆరోపణలు చేస్తున్నారు.. రాజకీయాల్లో బీసీల రిజర్వేషన్లకు మేం మద్దతు ఇస్తున్నామని బీజేఎల్పీ ఉప నేత పాయల్ శంకర్ వెల్లడించారు.

## ముంబై నటి జత్వానికి మహిళా ఐక్యవేదిక మద్దతు

### వేధింపుల కేసు త్వరగా తేల్చాని డిమాండ్

విజయవాడ : ముంబై నటి కాదంబరి జత్వానీకి మహిళా ఐక్య వేదిక మద్దతుగా నిలిచింది. జత్వానీపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని, మహిళలపై వేధింపుల కేసులు త్వరితంగా పరిష్కరించాలని మహిళా ఐక్య వేదిక డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా నటి జత్వానీ మాట్లాడుతూ... తన మీద పెట్టిన తప్పుడు కేసులు వెంటనే ఎత్తివేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, హోం మినిస్టర్ వంగలపూడి అనిత తనకు న్యాయం చేయాలన్నారు. 'నేను, నా కుటు–ంబం ఎన్నో సమస్యలు ఎదుర్కొంటు–న్నాం. నా కుటు–ంబం ఎన్నో వేధింపులకు గురైంది. నా మీద ఎన్నో అక్రమంగా తప్పుడు కేసులు పెట్టారు.. వాటన్నింటినీ వెంటనే తీసివేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను' అని అన్నారు. ఇంత వరకు ఫారెన్సిక్ రిపోర్టు రాలేదన్నారు. తన కేసును సీఐడీకి షిఫ్ట్ చేసిన తర్వాత ఇంత వరకు నిందితుల మీద ఎటు–వంటి యాక్షన్ తీసుకోలేదని తెలిపారు. కుక్కల విద్యాసాగర్ బెయిలు మీద బయటకు వచ్చి యెదేచ్ఛగా తిరుగుతున్నారన్నారు. కుక్కల విద్యాసాగర్, జిందాల్ ఢిల్లీ కోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ పెట్టి తనను వేధిస్తున్నారని తెలిపారు. విద్యాసాగర్ వెనక జిందాల్ ఉండి నడిపిస్తున్నారని నటి జత్వానీ వాపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జత్వానీ కేసు గాలికి వదిలేశారని సుంకర పద్మశ్రీ, ఐద్వా రమా దేవి వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లను అసభ్య పదాజాలంతో దూషించారని వెంటనే యాక్షన్ తీసుకున్నారని.. మహిళలపై జరిగే అగాయిత్యాల కేసులపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సుగాలి ప్రీతికి న్యాయం చేస్తానని, వేలాది మంది మహిళలు వైసీపీ ప్రభుత్వ పాలనలో అదృశ్యమయ్యారని ఆరోపించిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని అడిగారు. జత్వానీపై పెట్టిన అక్రమ కేసులన్నీ ప్రభుత్వం వెంటనే తొలగించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేశారు. కాగా.. గత ప్రభుత్వ హయాంలో నటి జత్వానీ చిత్రహింసలకు గురైన విషయం తెలిసిందే. ఓ పారిశ్రామికవేత్తపై జత్వానీ పెట్టిన కేసును వెనక్కి తీసుకునేందుకు నటిపై ఇబ్రహింపట్నంలో కేసు నమోదు అయ్యింది. దీంతో ముంబై వెళ్లిన ఏపీ పోలీసులు జత్వానీతో పాటు– ఆమె తల్లిదండ్రులను కూడా అరెస్ట్ చేసి విజయవాడకు తీసుకువచ్చారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనిపై నటి ఫిర్యాదు చేయగా.. సర్కార్ సీరియస్‌గా తీసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు కుక్కల విద్యాసాగర్‌ను అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. అలాగే ఈ కేసులో ముగ్గురు ఐపీఎస్ అధికారులు కూడా సస్పెండ్ అయిన విషయం తెలిసిందే. అయితే ఎన్నోసార్లు విద్యాసాగర్ బెయిల్ కోసం న్యాయస్థానాలను ఆశ్రయించగా.. ఎట్టకేలకు అతడికి బెయిల్ మంజూరు అయ్యింది. మరోవైపు ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం..సీఐడీకి కేసును అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. సీఐడీ విచారణ ప్రారంభించగా.. జత్వానీతో పాటు– ఆమె తల్లిదండ్రుల స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డు చేసుకున్నారు.

## బిఆర్ఎస్ నేతల తీరు దారుణం

### సిఎం రేవంత్‌పై అదేపనిగా ఆరోపణలు

### మండిపడ్డ కాంగ్రెస్ ఎంపి బలరామ్ నాయక్

న్యూఢిల్లీ : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మీద బీఆర్ఎస్ నేతలు లేని పోని నిందలు వేస్తున్నారని మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీ బలరామ్ నాయక్ ఆరోపణలు చేశారు. సోమవారంఢిల్లీ వేదికగా బలరామ్ నాయక్ మీడియాతో మాట్లాడారు. మీడియా సోదరులు ప్రజా సేవకులని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి జర్నలిస్టులను ఒక్క మాట కూడా అనలేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు బోనస్ ఇచ్చామని గుర్తుచేశారు. మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని అన్నారు. రైతులకు బేడీలు వేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు.అప్పుల పాలైన తెలంగాణను అభివృద్ధి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ బలరామ్ నాయక్ చెప్పారు. ఇచ్చిన అన్ని హామీలను, గ్యారెంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు అందరితో సీఎం రేవంత్‌రెడ్డిని తిట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఇబ్బంది పెట్టే విధంగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని మడిపడ్డారు. తెలంగాణలో అప్పులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. కాస్మోటిక్స్, మెస్ చార్జీలను కూడా రేవంత్ ప్రభుత్వం పెంచిందని కాంగ్రెస్ ఎంపీ బలరామ్ నాయక్ తెలిపారు.రైతులకు బోనసులు కూడా ఇచ్చామని అన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి అన్ని విధాలా పని చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై ఇలాంటి నిందలు వేయడం బీఆర్ఎస్ నేతలకు సరికాదన్నారు. తాము బీఆర్ఎస్ నేతలపై ఎలాంటి అక్రమ కేసులు పెట్టలేదని చెప్పారు. తెలంగాణ కోసం కష్టపడి పనిచేసిన తమపైనే కేసీఆర్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిందని విమర్శలు చేశారు. కేసీఆర్ హయాంలో మహిళలపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారని ఎంపీ బలరామ్ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అక్రమ నిర్మాణాలు కూల్చేసిన జిహెచ్ఎంసి

హైదరాబాద్ : హైదరాబాద్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ అధికారులు దృష్టి పెట్టారు. అక్రమ నిర్మాణాలపై ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినా వెంటనే యాక్షన్ తీసుకుంటు–న్నారు. తాజాగా జూబ్లీహిల్స్, రహమత్ నగర్‌లో జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేతలు ప్రారంభించారు. రోడ్డును ఆక్రమించి నిర్మించిన వైన్ షాప్‌తో పాటు– షెడ్లను నేలమట్టం చేశారు. కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, స్థానికుల ఫిర్యాదుతో అక్రమాలను కూల్చివేశారు. గతంలో పలుమార్లు నోటీ–సులు ఇచ్చిన వైన్ షాపుల నిర్వాహకులు పట్టించుకోకపోవడంతో జీహెచ్ఎంసీ టౌన్ ఎ÷–లానింగ్ అధికారులు రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగుతున్నాయి. జీహెచ్ఎంసీ అధికారుల కూల్చివేతలపై ప్రజల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.

## ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎఐఎం వాకౌట్

హైదరాబాద్ : ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సభ నిర్వహణపై ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా.. అధికార పక్షానికే ఎక్కువ సమయం కేటాయించడాన్ని ఓవైసీ తప్పుబట్టారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. సభలో మాట్లాడుదామంటే మైక్ ఇవ్వరు. అధికార పక్షం ఇలా చేయడం మంచిది కాదు. శాసనసభను నడపడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. ప్రశ్నలు కూడా మార్చుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం. ఇది గాంధీ భవన్ కాదు.. అసెంబ్లీ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి.. గాంధీ భవన్‌లా కాదు అని ఎమ్మెల్యే ఓవైసీ సూచించారు.

## అసెంబ్లీలో సెల్ ఫోన్ మాట్లాడరాదు

### సభ్యులకు డిప్యూటి స్పీకర్ రఘురామ సూచన

### పిహెచ్‌సిలపై దృష్టి పెట్టామన్న మంత్రి సత్యకుమార్

అమరావతి : ఏపీ అసెంబ్లీ సమావేశాలు క్వశ్చన్ అవర్‌తో ప్రారంభం అయ్యాయి. నెల్లూరు జిల్లాలో నీటి సమస్య, పశు వైద్య కళాశాలపై క్వశ్చన్ అవర్‌లో చర్చ జరిగింది. అయితే అసెంబ్లీలో కొంతమంది సభ్యులు ఫోన్ మాట్లాడుతుండడంను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు గమించారు. అత్యవసర పరిస్థితి అయితే ఫోన్ బయటకు వెళ్లి మాట్లాడాలని, ఫోన్‌ను సభ్యులు సైలెంట్‌లో పెట్టుకోవాలని సూచించారు. ఇది విజ్ఞప్తి అని, విజ్ఞప్తులు ఒకటి రెండు సార్లు మాత్రమే ఉంటాయని డిప్యూటీ స్పీకర్ హెచ్చరించారు. అసెంబ్లీలో జామర్లు పెట్టాలని సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అనగా.. మన బలహీనత జామర్లపైకి నెట్టొద్దని డిప్యూటీ స్పీకర్ సమాధానం ఇచ్చారు. అసెంబ్లీలో పీహెచ్‌సీలపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. పీహెచ్‌సీల నిర్మాణంపై దృష్టి పెట్టామని, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా పీహెచ్‌సీల ఆధునికీకరణ జరుగుతుందన్నారు. వెంటనే ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో సరైన సౌకర్యాలు లేవని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించి కనీస సౌకర్యాలు కూడా కిడ్నీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో ఏర్పాటు చేయలేదని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ విషయంలో మంత్రి సత్యకుమార్ దృష్టి పెట్టాలని కోరారు. గత ప్రభుత్వంలో రైతులు అనేక రకాల సమస్యలు ఎదుర్కొన్నారన్న సభ్యులు తెలిపారు. వ్యవసాయంలో ఎలాంటి ఆధునిక చర్యలు తీసుకుంటారనే అంశంపై సభ్యులు ప్రశ్నలు అడిగారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

### ముగ్గురు తెలంగాణ వాసుల మృతి

న్యూయార్క్ : అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అమెరికాలోని ఫ్లోరిడాలో సోమవారం జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు తెలంగాణ వాసులు అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతులు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోని టేకులపల్లి వాసులుగా తెలుస్తోంది. సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది. మృతులు ప్రగతి రెడ్డి ( 35 ) ఆమె కుమారుడు హార్విన్ ( 6 ), అత్త సునీత ( 56 ) అని సమాచారం. ప్రగతి రెడ్డి భర్త రోహిత్ రెడ్డి .. చిన్న కుమారుడు స్వల్పంగా గాయపడినట్లు సమాచారం ..ఈ సంఘటనతో టేకులపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాద సమయంలో కారును ప్రగతి రెడ్డి భర్త రోహిత్ రెడ్డి నడుపుతున్నట్లు బంధువులు తెలిపారు .కారు, ట్రక్కును ఢీకొండడంతో ప్రమాదం జరిగినట్లు తెలిసింది. రోహిత్ రెడ్డి దంపతులు గత 15 సంవత్సరాలనుండి అమెరికాలో నివాసం ఉంటున్నారని బంధువులు తెలిపారు.ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మరణించటంతో వారి కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## సొరంగం వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

### మృతదేహాలను గుర్తించే పనిలో కేరళ డాగ్స్

నాగర్‌కర్నూలు : ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోని డీ1, డీ2 ప్రదేశాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. టన్నెల్లో చిక్కుకున్న మిగిలిన ఏడుగురిని గుర్తించడానికి రెస్క్యూ ఆపరేషన్ 24వ రోజుకు చేరుకున్నది. డీ1 ప్రదేశంలో నీటి ఊట భారీగా రావడంతో రెస్క్యూ ఆపరేషన్‌కు ఇబ్బందిగా మారింది. ఏడుగురి మృతదేహాలను గుర్తించడానికి సోమవారం ఉదయం రెస్క్యూ బృందాలతో పాటు– కేరళకు చెందిన క్యాడర్ డాగ్స్ లోపలికి వెళ్లాయి. సోమవారం ఎస్–ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ , సహాయక బృందాల ఉన్నతాధికారులతో సహాయక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు సహాయక బృందాలు నిర్విరామంగా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు– జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రమాదంలో చిక్కుకున్నవారు ఉన్న ప్రదేశంగా డీ1, డీ2 ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో సహాయక చర్యలను మరింత వేగవంతం చేశామన్నారు. సహాయక చర్యల్లో అడ్డంకి గా మారుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ భాగాలను తొలగించే పనులు కొనసాగిస్తూ, ఎస్కావేటర్, రెట్టింపు సహాయక బృందాలతో మట్టిని తొలగించే పనులు వేగవంతం చేసినట్లు– వివరించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ర్యాట్ హోల్ మైనర్స్ బృందాలు, డీ 1, డీ2 ప్రదేశాల్లో సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు– తెలియజేశారు. ప్రమాద ప్రదేశంలో నీటిని తొలగించేందుకు డి–వాటరింగ్ పక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీ–మ్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, ర్యాట్ హోల్ మైనర్స్, క్యాడర్ డాగ్స్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే, జీఎస్ఐ, బృందాల అధికారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## వెన్నాడుతున్న ఉక్రెయిన్ యుద్ధం నీడలు!

ఇప్పటికే అంతా సద్దుమణిగిందనుకుంటున్న తరుణంలో ఉక్రెయిన్ యుద్ధం ప్రంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసింది. పుతిన్ తగ్గినట్లు తగ్గి..యుద్ధం ముగిస్తున్నామని ప్రకటించినా,యుద్ధజ్వాలలు ఆగడం లేదు. వరుసగా ఉక్రెయిన్‌పై తాజా డ్రోన్ దాడులు పుతిన్ యుద్ధకాంక్షను తెలియచేస్తున్నాయి. యుద్ధ నివారణకు ట్రంప్ మధ్యవర్తిత్వం పనిచేయడం లేదని గుర్తించాలి. ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచ దేశాలను తలాకుతలం చేస్తోంది. పుతిన్ హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచ దేశాధినేతలంతా ముందు రష్యాతో చర్చించి యుద్ధాన్ని అంతమొందించే చర్యలకు దిగకుండా రెచ్చగొట్టే చర్యలకు దిగుతూ రావడంతో ఇది రావణకాష్టంలా తయారయ్యింది. దీంతో ఉక్రెయిన్‌ను మరింతగా రెచ్చగొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో ప్రపంచ దేశాలపై వంటనూనెలు, పెట్రో ధరలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ క్రమంలో ట్రంప్ పగ్గాలు చేపట్టిన తరవాత ముందుగా ఉక్రెయిన్ యుద్ధాన్ని నిరోధించడానికి పూనుకున్నారు. రష్యా ను కూడా ఒప్పించారు. అయితే దాడులు కొనసాగడం ఆందోళనకరంగా తయారయ్యింది. ప్రధానంగా ఇప్పటికే ఉక్రెయిన్ భారీగా నష్టపోయింది. అలాగే రష్యాకూడా నష్టపోయింది.ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలం అయ్యాయి. అందువల్ల ప్రపంచ దేశాల నేతలు ఇప్పుడు మరింత బాధ్యతగా వ్యవహరించాలి. ప్రపంచ సంక్షోభాన్ని నివారించగలగాలి. అందుకు ఇగోలు పక్కన పెట్టి ముందుకు రావాలి. ఉక్రెయిన్ యుద్ధాన్ని నివారించాలి. అమెరికా తదితర దేశాలు ఇంకా ఉక్రెయిన్‌ను రెచ్చగొట్టే యత్నాలను ఆపాలి. అప్పుడే ప్రపంచ దేశాలకు శాంతి కలుగుతుంది. మూడో ప్రపంచ దేశాలు మరింత దెబ్బతినకుండా చూడాలి. ఉక్రెయిన్ యుద్ధసంక్షోభ ఫలితంగా ఇంధన ధరలు పెరిగిన ప్రభావం ఎరువుల ఉత్పత్తిపై కనిపిస్తుందని పరిశోధకుల అంచనా. ఇలాగే యుద్ధం కొనసాగితే ఆహార సంక్షోభం కూడడా పెరుగుతుంది. దీనిని నివారించకుంటే తీవ్ర పరిణమాలు ఉంటాయన్న హెచ్చరికలు వస్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధ ఫలితంగా ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్, వంటచమురు ధరలకు రెక్కలు వచ్చాయి. త్వరలో ఈ ప్రభావం ప్రపంచ ఆహార వ్యవస్థపై పడుతుందని ఆందోళనలున్నాయి. తాజాగా ఈ ప్రభావం ఎరువుల ఉత్పత్తిపై పడుతుందని, దీంతో ఒక్కమారుగా వీటి ధరలు పెరిగి పంట ఉత్పత్తి భారీగా క్షీణిస్తుందని అంచనా వేస్తున్నారు. ఎరువుల ఉత్పత్తి తగ్గడం తత్ఫలితంగా ఆహార పదార్థాల ఉత్పత్తి తగ్గడం కలిసి అంతిమంగా ప్రపంచ ఆహార భద్రతను ప్రమాదంలోకి నెడతాయని ప్రపంచం ఆందోళన చెందుతోంది. ఆయాదేశాల ప్రభుత్వాలు తక్షణం తగిన చర్యలు తీసుకోకపోతే చాలామంది కరువు రక్కసికి బలికాక తప్పదని నిపుణుల హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మనదేశంలో ప్రజలను బతికించుకోవాలంటే ప్రభుత్వాలు ముందుగా మేలుకొని ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టడం, దేశీయంగా ఎరువుల ఉత్పత్తిని పెంచడం, పేదరిక రేఖకు దిగువన ఉన్నవారికి తగినంత ఆహార భద్రత కల్పించడం, సరిపడా ఆహారధాన్యాలను సమీకరించి నిల్వ చేసుకోవడం తదితర చర్యలు చేపట్టాలని సూచించారు. ఇంధన ధరల పెరుగుదల అమ్మోనియా ఉత్పత్తిపై ప్రభావం చూపనుంది. అలాగని ఎరువులు తక్కువగా వాడితే దాని ప్రభావం దిగుబడి, నాణ్యతపై పడుతుంది. ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో ఎరువుల రేట్లు విపరీతంగా పెరిగి ఉంటాయి. దీనివల్ల రైతు తక్కువగా ఎరువులు కొనుగోలు చేయడం జరగవచ్చని, ఇది కమతంలో పంట దిగుబడి తగ్గడానికి దారితీస్తుందని విశ్లేషించారు. ప్రపంచ ఎరువుల ఉత్పత్తికి అవసరమైన ముడి పదార్థాల సరఫరా అత్యధికంగా రష్యా, ఉక్రెయిన్ నుంచి జరుగుతుంది. యూరప్‌లో అతిపెద్ద ఎరువుల ఉత్పత్తిదారైన యారా కంపెనీ అవసర ముడిపదార్థాలను ఉక్రెయిన్ నుంచి కొంటుంది. సంక్షోభం కారణంగా ఉక్రెయిన్ పతనమవడం, రష్యాపై ఆంక్షలు విధించడం ముడిపదార్థాల సరఫరాపై ప్రభావం చూపనున్నాయి. బెలారస్, రష్యాలు ప్రపంచ పొటాషియం ఉత్పత్తిలో మూడోవంతును ఉత్పత్తి చేస్తున్నాయి. ఎరువుల తయారీలో పొటాషియం కూడా కీలకపాత్ర పోషిస్తుంది. మొత్తంగా ట్రంపం ఇప్పుడుఉన్న పరిస్థితులను దారికి తెచ్చే ప్రయత్నాలు తీవ్రంచేయాల్సి ఉంది. రషా–ఉక్రెయిన్ యుద్ధం అగితే తప్ప సాధారణ స్థితికి వచ్చేలా లేదు. ప్రపంచల ఏదాలపై తీవ్ర ప్రబావం చూపుతున్న ఈపరిణమాలను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలి. ప్రధానంగా భారత ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోంది. ద్రవ్యోల్బణం కట్టడి కావడం లేదు. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. దేశీయంగా వంటనూనెలకు ప్రోత్సాహం దక్కడం లేదు. దేశీయంగా ఆహారధాన్యాల స్వయం సమృద్ధి సాధించినా దిగుబడులపై ఆధారపడడంతో మనదేశం భారీ మూల్యం చెల్లించుకుంటోంది. ఈ దశలో మన పాలకులు గట్టి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. దేశీయంగా పంటలకు ప్రోత్సాహకాలు పెంచాలి. పంటించిన పంటలను గిట్టుబాటు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలి. వీటిని ప్రజలకు తక్కువ ధరలకు సరఫరా చేయగలగాలి. అప్పుడే దేశంలో ఆర్థికవ్యవస్థ బలోపేతం కాగలదు. ప్రజలకు ఆహారపదార్థాలు అందుబాటులోకి రాలవు. అందుకు కఠిన చర్యలు తీసుకుని ముందుకు సాగితే మన ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకోగలదు.

# జిల్లాలో ఏటా గడ్డు పరిస్థితులే



### పంటలు పండించినా దక్కని ధరలు

### పసుపు రైతులను పట్టించుకోని పాలకులు

నిజామాబాద్ : వ్యవసాయమే ప్రధాన జీవనాధారమైన జిల్లాలోని రైతులకు యేటా గడ్డు పరిస్థితులే ఎదురవుతున్నాయి. ఏటా అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు. ఓ యేడు నష్టం వచ్చినా.. మరో యేడు లాభం రాక పోతుందన్న అతి ధీమాతో పంటలను సాగు చేస్తున్న రైతన్నలను అతివృష్టి, అనావృష్టి, చీడపీడల బెడద, మద్దతుధర కరువై గోస పడుతున్నారు. ప్రస్తుతం పసుపు ధరలు రైతులను దెబ్బతీసాయి. పసుపు బోర్డు ఏర్పాటు చేసినా పెద్దగా లాభం లేదని రైతులే వాపోతున్నారు. దీనిపై అధ్యయనం చేయల్సి ఉంది. పసుపు రైతులు ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. వ్యవసాయం తప్ప మరే ఇతర రంగంలోనూ పరిజ్ఞానం లేకపోవడంతో గత్యంతరం లేక సాగు పనులనే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా పత్తి, సోయా, కంది, శనగ పంటలను సాగు చేస్తుంటారు. జిల్లావ్యాప్తంగా లక్షా 42వేల మంది రైతులు ఉన్నారు. మొత్తం 5లక్షల 75వేల ఎకరా ల సాగుభూమి అందుబాటులో ఉంది. మరో లక్షా ఎకరాల వరకు పోడు భూమి ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. జిల్లాలో ఎక్కువగా వర్షాధార పంటలనే పండించడంతో.. యాసంగిలో సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోతోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, రైతుబీమా పథకా లు అన్నదాతకు అండగా నిలుస్తున్నా.. బిందుసేద్యం, చిన్న నీటి పథకాలపై నిం డూ నిర్లక్ష్యమే కనిపిస్తోంది. అలాగే ఎరువులు, విత్తనాల ధరలపై నియం త్రణ లేకపోవడం, సబ్సిడీలను ఎత్తివేయడంతో పెట్టుబడి ఖర్చులు పెరిగిపోయి రైతన్నలు కుదేలవుతున్నారు. కౌలు రైతుల పరిస్థితి అయితే మరీ దయనీయంగా మారింది. కొనుగోళ్లకు కొర్రీలే..పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని అధికార పార్టీ నేతలు ఆర్భాటాలు చేస్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం భిన్నమైన పరిస్థితులే కనిపిస్తున్నాయి. కొద్ది మొత్తంలో పంటలు కొనుగోలు చేయడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. పత్తి పంట కొనుగోళ్లలోనూ తేమశాతం పేరిట కోతలు విధించడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. అలాగే కంది పంట కొనుగోళ్లలోనూ అధికారులు ఇదే తీరును ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వ మద్దతుధర కంటే బయట మార్కెట్‌లోనే ధర ఎక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రైవేట్ వ్యాపారులు మాత్రం వివిధ రకాలుగా కోతలు పెట్టి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులతో రైతుల కష్టమంతా దళారుల పాలే అవుతోందని అన్నదాతలు వాపోతున్నారు. పాలకులు మారినా.. జిల్లాలో రైతు ఆత్మహత్యలు మాత్రం ఆగడం లేదు. ప్రతియేటా పంట దిగుబడులు చేతికొచ్చిన సమయంలోనే ఎక్కువ మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దిగుబడి రాక కొందరు అప్పుల భారం పెరిగిపోవడంతో, మరికొందరు బెంగపెట్టుకొని ఉసురు తీసుకుంటున్నారు. గతంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కిసాన్‌సెల్‌ను ప్రారంభించినా.. ప్రస్తుతం మున్నాళ్ల ముచ్చటగానే మారింది. జిల్లాలో సాగునీటి వసతి అంతంత మాత్రంగానే కనిపిస్తోంది. రైతులు ఎక్కువగా వర్షాధార పంటలనే సాగు చేస్తు న్నారు. నీటి ఆధారంగా పండించే వరి పంట జిల్లావ్యాప్తంగా వెయ్యి ఎకరాల లోపే ఉందంటే నీటి వసతి ఏ మేరకు ఉందో తెలు స్తూనే ఉంది. జిల్లా వ్యాప్తంగా 5లక్షల 75వేల ఎకరాల సాగుభూమి ఉండగా.. కేవలం 2లక్షల 40వేల ఎకరాలకు మాత్రమే చెరువులు, బావులు, బోరుబావులు, కుంటలు, కాల్వలు, ప్రాజెక్టుల ద్వారా నీటి వసతి అందుతోంది. మిగితా ఎకరాలలో వర్షాధారం ద్వారానే పంటలు పండించాల్సి వస్తుంది. జిల్లాలో ప్రధానంగా సాత్నాల, మత్తడివాగు ప్రాజెక్టులు ఉన్నా.. వాటి కింద కాల్వల పరిస్థితి అధ్వానంగా తయారు కావడంతో సగం ఆయకట్టుకే నీరందించే పరిస్థితి ఏర్పడింది. గత కొన్నేళ్లుగా పెన్‌గంగా నదిపై నిర్మిస్తున్న కోర్టా–చనకా బ్యారేజీకి నిధుల కటకటతో పనులు అసంపూర్తిగానే నిలిచిపోయాయి. అలాగే ఇప్పటికీ కుప్టి ప్రాజెక్టు పునాదులు కూడా పడడం లేదు. ఇదిగో.. అదిగో అంటూ నేతలు ఊరిస్తూ వస్తున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలి: సంగెపు బొర్రన్న, రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడుఎన్నో ఇబ్బందులతో సతమతమవుతున్న జిల్లా రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి. ప్రభుత్వం ఒకపక్క రైతు ఆత్మహత్యలను నివారించామ ని చెబుతున్నా.. జిల్లాలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. సరైన పంట దిగుబడులు రాక కొందరు, చేసిన అప్పులు తీర్చలేక మరికొందరు ఉసురు తీసుకుంటూనే ఉన్నారు. అరకొరగా బీమా సొమ్మును అం దిస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందే తప్ప, రైతు ఆత్మహత్యల నివారణకు శాశ్వత పరిష్కారం చూపడం లేదు. అలాగే పండించిన పంటలను అమ్ముకునేందుకు కూడా రైతులు పడరాని పాట్లు పడాల్సి వస్తోంది.

## కొండగట్టులో ఏటా తాగునీటి ఎద్దడి

### వేసవిలో మరింత తీవ్రం కానున్న సమస్య



జగిత్యాల : కొండపైన తాగునీటి సమస్య అత్యంత తీవ్రంగా ఉంది. యేటా హనుమాన్ జయంత్యుత్సవాలకు ట్యాంకర్ల ద్వారా నీరు తెప్పించాల్సిన పరిస్థితి ఉంది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కోనేరులో స్నానాలు చేద్దామంటే మురికి నీరు ఉండటంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రెండవ కోనేరును నిర్మించినా నీరు లేకపోవడంతో నిరుపయోగంగా ఉంది. శాశ్వత పరిష్కారం కోసం సంతల లొద్ది నుంచి నీటిని కొండపైకి తరలించాలని ప్రతిపాదనలు ఉన్నా నిధుల లేమితో వెనుకడుగు వేస్తున్నారు. ఎండాకాలంలోనైతే భక్తులు కొండపై కాలు పెట్టడానికి కూడా వీలు లేకుండాపోతుంది. ఆలయం చుట్టూ షెడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. మూత్రశాలలు, స్నానాల గదులు లేకపోవడంతో ఆరుబయటే మల విసర్జనతో పాటు స్నానాలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఎండాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రం అవుతోంది. కొండగట్టు అంజన్న దేవాలయంపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఇక్కడికి వస్తున్న భక్తులు ఆరోపిస్తున్నారు. యేటా భక్తులు పెరుగుతున్నా సౌకర్యాలు మెరుగుపడటం లేదు. యేటా లక్షలాది మంది భక్తులతో కిటకిటలాడే ఆలయం వద్ద భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు లేకపోవడంతో పాటు బస చేసేందుకు కనీస సౌకర్యాలు లేవు. దీక్షాపరులు నానా అగచాట్లు పడుతుంటారు. భక్తుల సౌకర్యార్థం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులు చేపట్టాలని ఆలయ అధికారులు ప్రతిపాదనలు పంపినా బుట్ట దాఖలయ్యాయి. కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధానంలో మాస్టర్ ప్లాన్ కాగితాలకే పరిమితమైంది. కొండపై వెలసిన ఆంజనేయ స్వామి దేవస్థానానికి దాదాపు 500 ఏళ్ల చరిత్ర ఉంది. నలుమూలల నుంచి భక్తులు వస్తుంటారు. యేటా ఇక్కడ చైత్ర పౌర్ణమి రోజున చిన్న హనుమాన్ జయంతి, పూర్వాభాద్ర నక్షత, వైశాఖ బహుళ దశమి రోజున పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహిస్తుంటారు. ఈ రెండు జయంతిలకు కొండగట్టుకు దాదాపు 6 లక్షల మంది దీక్షాపరులు వచ్చి స్వామివారిని దర్శించుకుని మాల విరమణ చేస్తారు. చిన్న హనుమాన్ జయంతి ఐదు రోజుల పాటు జరుగుతుండగా, 3.50 లక్షల మంది దీక్షాపరులు కొండపైకి వస్తుంటారు. పెద్ద హనుమాన్ జయంతి మూడు రోజుల పాటు జరుగుతుండగా, 2.50 లక్షల మందికి పైగానే భక్తులు వస్తుంటారు. దీనికి తోడు ప్రతి మంగళవారం, శనివారం భక్తుల రద్దీ ఎక్కువగానే ఉంటుంది. శ్రావణ మాసంలో భక్తుల తాకిడి చెప్పనలవి కాదు. ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని నాయకులు పేర్కొని ఆరేళ్లు అవుతున్నా ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. యేటా ఈ ఆలయానికి రూ.20 కోట్ల మేరకు ఆదాయం వస్తుందని అంచనా. ఆదాయం కూడా భారీగానే వస్తున్నా సర్కారు మాత్రం అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయడం లేదు. రూ.100 కోట్లతో కొండపైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు గతంలో ప్రతిపాదనలు కూడా తయారు చేశారు. కొండపైన ప్రధాన సమస్య వసతి గృహాలు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు రాత్రి పూట బస చేసేందుకు ఎలాంటి సౌకర్యాలు లేవు. కొండగట్టుపైకి మరో ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులు ప్రతిపాదనలు కూడా తయారు చేశారు. అధికారులు, నాయకులు హడావిడి చేసి ఆరేడు మాసాలవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదు. దీంతో కొండగట్టు అంటేనే భక్తులు భయపడాల్సిన పరిస్థితి వస్తుంది.

## వలంటీర్లకు పదివేల జీతం ఏమయ్యింది

### మండలిలో వైసిపి సభ్యుడు రమేశ్ నిలదీత


అమరావతి : ఎన్నికల్లో అధికారంలోకి వస్తే వాలంటీర్లకు జీతం రూ.10 వేలు ఇస్తామంటూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి హామీ ఇచ్చిన సంగతి మరిచారా అని వైసిపి నిలదీసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా కానీ.. వాలంటీర్ల ఉద్యోగాలు రెన్యూవల్ చేయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇదే అంశాన్ని సోమవారం శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ప్రస్తావించారు. తమకు రూ. 10 వేలు జీతం ఎప్పుడిస్తారని.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2 లక్షల మంది వాలంటీర్లు జున్ను స్వీట్లతో ఎదురుచూస్తున్నారని కూటమి ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. ఎన్నికలక ముందు ప్రచారంలో భాగంగా మంత్రి నిమ్మల రామానాయుడు వాలంటీర్లతో అన్న మాటలను ప్రస్తావిస్తూ ఎమ్మెల్సీ రమేష్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. గత ప్రభుత్వ హయాంలో జీవో ప్రకారం నియమించబడ్డ వాలంటీర్ల భవిష్యత్తుతో ఆడుకుంటోందని.. విజయవాడ వరదల సమయంలో వాలంటీర్ల సేవలను వినియోగించుకున్న ప్రభుత్వం.. వాలంటీర్ వ్యవస్థనే చట్టబద్దం కాదని అంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అనకాపల్లిలో క్వారీ లారీ బీభత్సం

అనకాపల్లి : ఆదివారం రాత్రి అనకాపల్లిలో క్వారీ లారీ సృష్టించిన బీభత్సం పలు రైళ్లు రాకపోకలను తీవ్ర ప్రభావితం చేసింది. విజయరామరాజు పేట అండర్ పాస్ దగ్గర లారీ అదుపు తప్పి ఐరన్ గడ్డర్‌ను ఢీ కొట్టింది. ప్రమాద ధాటికి రైల్వే ట్రాక్ అలైన్మెంట్ మారిపోయింది. దీంతో అదే సమయంలో బ్రిడ్జి దాటుతున్న గూడ్స్ రైలును చాకచక్యంగా లోకో పైలెట్ నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. ట్రాక్ దెబ్బతినడం, గూడ్స్ రైలు నిలిచిపోవడంతో విశాఖ–విజయవాడ మార్గంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విజయవాడ నుంచి విశాఖకు వెళ్లాల్సిన ప్యాసింజర్ రైళ్లు వివిధ స్టేషన్లలో నిలిచిపోయాయి. మరమ్మత్తులు పూర్తయి క్లియరెన్స్ వస్తే తప్ప ముందుకు కదిలే పరిస్థితి లేదు. దీంతో ప్యాసింజర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఊహించని ఘటన రైల్వే వర్గాలను టెన్షన్ పెట్టాయి. హుటాహుటిన మరమ్మతు పనులు ప్రారంభమయ్యాయి.

## గోవిందుని మధురావిందులు

శుక మహర్షి పరీక్షిత్తుతో– రాజా! జలజ నేత్రుడు, ఖల విదారి కృష్ణుడు బలరామ సహితుడై కోటలు, విశాలమైన బాటలు, శృంగాటకములు–చతుష్పథాలు, హాటక (బంగారు) భవనాలు, ధనాలు, ధాన్యాలు, ఉద్యానవనాలు, ఘోటకాలు, పోటుదొరలు–రణశూరులు, రథాలు, ధ్వజాలు, భద్రగజాలు, సామజ గమనలు– అందగత్తెలతో కూడి అత్యద్భుతమైన కళతో మిలమిల మెరిసిపోతున్న మథురా నగరాన్ని కలయ చూచాడు. పురవీధుల్లో నడచి వస్తున్నస్మర జనకుని పురుషోత్తముని తిలకించి పులకించిన కలకంఠులు కలతలు– మనస్తాపాలు మాని ‘ఓ ఇందువదనలారా! నందుని తపస్సుకు ఫలమైనవాడు, వాసి కెక్కిన మేలి గుణాల చాలు– రాశి, గోప తొగకంటుల (సుందరుల) నోముల పంట, ఇందిరా సుందరి (లక్ష్మి) హృదయానికి విందు– పరమానందం అందించువాడు, కరుణకు వరుణాలయుడు– సముద్రుడు, పరమ యోగి బృందాలు తమ డెందాలలో– హృదయాలలో కోరుకొనే కడింది– అపురూపమైన పెన్నిధి అయిన గోవిందుడు వస్తున్నాడు. కన్నుల కోరిక తీరేటట్లు కందాం రండి’ అంటూ నందనందనుని సందర్శించడానికి తొందరపడుతూ ఒకరినొకరు పిలుచుకున్నారు. వారు భోజనాలు చేస్తూ భాజనా– గిన్నెలను అవతలకు నెట్టారు. పరున్న వారు పడకలు వీడారు. స్నానాలు ఆడుతున్న మానవతులు– స్త్రీలు మధ్యలోనే మానివేశారు. రమణులతో రమణీయంగా రమిస్తున్నవారు కూడా గణనీయంగా విరమించారు. గురువుల–పెద్దల వద్ద శిక్షణ పొందుతున్న ముద్దుగుమ్మలు, అది బరువని– వద్దనుకొని గ్రద్దన– వేగంగా బయటపడ్డారు. ఇంటి పనులలో నిండా మునిగి ఉన్న వాల్గంటులు కూడా వాటిని విడిచి పరుగుపరుగున వచ్చారు. చంటిపిల్లలను ఎత్తుకొని మోస్తున్న కిన్నెర కంఠులు తత్తరపడి చిన్నవారిని దింపివేశారు. తీరుబడిగా అలంకరించుకుంటున్న తరుణులు తడబడి చీరలు, హారాలు, పూదండలు, మైపూతలు తారుమారుగా ధరించి వచ్చారు. ఎత్తయిన బంగారు మేడలపై ముత్తయిదువులు గుంపులుగా చేరి మత్తచిత్తులై వారిజాక్షుని అవ్వారిగా– తనివి తీర వీక్షించి మనువు– జన్మ సఫలమని భావించారు.



ఆధ్యాత్మికం

## బిజిగిరి షరీఫ్ దర్గాను సందర్శించిన సబ్బని వెంకట్

**- దర్గా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ**





**జమ్మికుంట మార్చి 17 (ది క్రైమ్ న్యూస్):** హుజరాబాద్ నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అత్యంత ప్రసిద్ధిగాంచిన జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ లోని హజ్రత్ సయ్యద్ ఇంకెషావలి అలీ దర్గా ను సామాజికవేత్త జన్పాక్ట్ కంపెనీ వైస్ చైర్మన్ సబ్బని వెంకట్ సందర్శించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ వారు ఘన స్వాగతం పలికి మత గురువు మహమ్మద్ యాసిన్ తో ప్రత్యేకమైన ఫాతిహా ఖానీ(ప్రత్యేక పూజ) జరిపించారు. అనంతరం దర్గా కమిటీ వారు అభివృద్ధి కొరకు పలు పనులను సబ్బని వెంకట్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి 50 బస్తాల సిమెంటును అందజేశారు. అంతేకాకుండా భవిష్యత్తులో బిజిగిరి షరీఫ్ దర్గా అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అధ్యక్షులు మహ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో సబ్బని వెంకట్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన వెంట బిజిగిరి షరీఫ్ గ్రామ ప్రజలు, ముస్లిం సోదరులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పంటలు నీళ్లు లేక ఎండుతున్నాయి

**• మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**





**బెజ్జంకి (ది క్రైమ్ న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గుండారంలో ఎండిన పంట పొలాలను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ పంటలకు సాగునీళ్లు తీసుకురావడంలో ఎమ్మెల్యే విఫలమై రైతులు ఆరుగాలం శ్రమించిన కష్టం మట్టిపాలౌతుందని ఆవేదన చెందారు. రైతు సమస్యలను గాలికొదిలి ఎమ్మెల్యే కవ్వంపల్లి కమీషన్లపై దృష్టి పెట్టారని ఆరోపిస్తూ రైతు కన్నీరు పెడితే రాజ్యం నిలువదు...ఎద్దు ఏడిస్తే ఎవుసం నిలువదని రైతుల నోట్లో మట్టికొట్టే విధంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందని మండిపడ్డారు. చుట్టూ నీళ్లున్నా చుక్కా నీరు కరువాయే అన్న విధంగా పంటలు ఎండి రైతులు అన్నమో రామచంద్ర అంటున్నా మానవత్వం లేకుండా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రంగులు చల్లుకుంటూ డాన్సులు చేస్తున్నాడని విమర్శించారు. సాగునీళ్లు ఇవ్వాలని అడిగితే ఎండిన పొలాల్లో ఉచ్చ పోసి నింపుతామని ఎమ్మెల్యే అనుచరులు దుర్భాశలాడారని ఆగ్రహం చెందారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి రైతు రుణమాఫీ చేయకపోగా, రైతుభరోసా 15000లు కూడా రైతులకు ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. రైతులను రాజులను చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితోనే నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని, మేడిగడ్డ వద్ద గోదావరిలో పుష్కలంగా నీళ్లున్నా బీఆర్ఎస్ పై కుట్రతో ప్రభుత్వం నీళ్లు పంపింగ్ చేయడం లేదన్నారు. ఎండిన పంటలకు ఎకరాకు 20 వేల నష్టపరిహారం ఇచ్చి అర్ధాంతరంగా నిలిచిన కాల్వల పనులు పూర్తి చేయించి నీళ్ళు విడుదల చేసి రైతుపై చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం చౌడారం వద్ద రంగనాయక సాగర్ ఎస్ 5 కెనాల్ ను నాయకులతో కలిసి సందర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు లింగాల లక్ష్మణ్, ఎలుక దేవయ్య, దీటి రాజు, లక్ష్మరెడ్డి, బోడపట్ల తిరుపతి రెడ్డి, కత్తి అంజయ్య, భీమయ్యా, గురువారెడ్డి, బండ బాబు, రామలింగారెడ్డి, అమరేందర్ రెడ్డి, నరేష్ గౌడ్, సాన రమేష్, బాబు, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్, సురేష్, మాజీ సర్పంచ్ మల్లేశం, కత్తి రాములు, తిరుపతి రెడ్డి, ప్రవీణ్, యాదయ్య, చౌడారం భూంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాశీల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల "ధర్నా "



**జమ్మికుంట మార్చి 17 (ది క్రైమ్ న్యూస్):** ఆశాలకు 18 వేల రూపాయలు ఫిక్స్ వేతనం ఇవ్వాలని పిఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కు సిఐటియు జిల్లా జైంట్ సెక్రెటరీ కొప్పుల శంకర్ హాజరై మాట్లాడుతూ 19 సంవత్సరాల నుంచి ఫిక్స్ వేతనం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆశలతో వెట్టిచాకిరి చేయించుకుంటుంది. ఏ ఎన్ సి, గౌట్ డెలివరీ టార్గెట్లు పెట్టి మానసికంగా ఆశలను హింసిస్తున్నారు., ఉద్యోగ భద్రత లేదు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించలేదు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తమ అధికారంలోకి వస్తే ఆశలకు పిక్స్ వేతనం ఇస్తామని అన్నారు 50 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని. 50,000 మట్టి ఖర్చులకు ఇవ్వాలని. ఏఎన్ఎం ట్రైనింగ్ చేసిన ఆశలకు ఏఎన్ఎం ప్రమోషన్ ఇవ్వాలని, ఇంకా తదితర డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కొలుగూరి సుజాత, ప్రధాన కార్యదర్శి పర్లపల్లి కవిత, ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి, నేదూరి రమ కళావతి, కోమల, యాదక్క మండలంలోని అన్ని గ్రామాల ఆశలు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్ల, హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మహా ధర్నా
- అంగన్వాడి సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు ఉధృతం చేస్తాం
- అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయ లక్ష్మీ






**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అంగన్వాడి టీచర్ల, హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ (సిఐటియు )ఆధ్వర్యంలో సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమన్ని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడుస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని ఈ బడ్జెట్ లోనే 18 వేల వేతనం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్ పని భారం తగ్గించాలని ఐసిడిఎస్ బలహీనపరిచే చర్యలు మానుకోవాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ సౌకర్యం ఇవ్వాలని , పర్మినెంట్ చేయాలని అన్నారు. మే నెల అంతా అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు ఒకేసారి వేసవి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి వనజారాణి జి జ్యోతి, సిహెచ్ సులోచన, రాజనర్సమ్మ, కే శోభ, శ్యామల, ఎస్ రామలక్ష్మి, ఆర్ స్వరూప, టి కృష్ణ కుమారి, అమృత, వినోద, సిఐటియు నాయకులు ఎర్రవెల్లి ముత్యంరావు, ఎస్ రవీందర్ టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో వీడ్కోలు సమావేశం




**ముత్తారం.మార్చి.17.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్, ముత్తారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో సోమవారం 10 వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆట పాటలు,నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాబోయే పరీక్షల్లో విద్యార్థులు ప్రణాళికను రూపొందించుకొని పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. అంతే కాకుండా పరీక్షల సమయంలో విద్యార్థులు టీవీ మరియు చరవాణికి దూరంగా ఉంటూ చదువు పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,పాఠశాల చైర్మన్లు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం వేలం డబ్బులను మిల్లర్లు జమ చేయాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** 2022-23 యాసంగి ధాన్యం వేలం సోమ్ము ప్రభుత్వానికి సకాలంలో జమ చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు రైస్ మిల్లర్లను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తన చాంబర్ లో. ధాన్యం సోమ్ము జమ పై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ 2022-23 యాసంగి ధాన్యం పంటను ప్రభుత్వం వేలం వేసిందని, ధాన్యాన్ని దక్కించుకున్న రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి వేలం సొమ్ము పూర్తిస్థాయిలో చెల్లించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం పలుమార్లు గడువు పొడిగించినప్పటికీ రైస్ మిల్లర్లు కొంతమంది దాన్యం జమ చేయడం లేదని, ప్రభుత్వం అందించిన గడువులోగా కొనుగోలు చేసిన దాన్యానికి సరిపడా నిధులను తప్పనిసరిగా జమ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ రాజేందర్, బియ్యం సివిల్ సప్లై శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణవ్‌ను కలిసిన దళితబంధు లబ్ధిదారులు



**హుజురాబాద్ మార్చి 17 (ది క్రైమ్ న్యూస్):** దళిత బంధు రెండవ విడత నిధులు రావడానికి కృషి చేసిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు దళితబంధు లబ్ధిదారులు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఆంక్షలు లేకుండా సిఎం రేవంత్ రెడ్డి,మంత్రులతో మాట్లాడి నిధుల విడుదలకు కృషి చేశామని గతంలో జరిగిన అవకతవకలకు ఎలాంటి అవకాశం లేకుండా పకడ్బందీగా అమలు చేస్తున్నామని, దళారి వ్యవస్థకు అవకాశం లేకుండా అమలు చేస్తున్నామని, దీనిపై ఇప్పటికే సంబధిత అధికారులకు సూచనలు చేశామని తెలిపారు. దీంట్లో భాగంగా డైరీఫార్మ్ యూనిట్ లబ్దిదారులు ఎలాంటిఆందోళన చెందాల్సిన అవసరంలేదని అన్నారు.

## పాత్రికేయునీ కుటుంబాన్ని పరామర్శించిన సబ్బని వెంకట్..



**జమ్మికుంట మార్చి 17 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మండల పరిధిలోని పెద్దంపల్లె గ్రామానికి చెందిన పాత్రికేయుడు దొడ్డే రాజేంద్రప్రసాద్ తండ్రి దొడ్డే నర్సయ్య ఇటీవల మృతి చెందారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి సామాజికవేత్త, జెన్పాక్ట్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సబ్బనివెంకట్‌పరామర్శించి,వారికుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఐఎన్టియుసి యూనియన్‌లో చేరికలు



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** స్థానిక ఐఎన్టియుసి కార్యాలయంలో సోమవారం యూనియన్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఉదయం యూనియన్ రెండవ బ్రాంచ్ ఉపాధ్యక్షులు బి.శంకర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, యూనియన్ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై, బ్రాంచ్ పరిధిలోని వివిధ సంఘాల నుండి వచ్చిన పలువురు కార్యకర్తలకు, కండువాలు కప్పి యూనియన్ లోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు శంకర్ నాయక్ మాట్లాడుతూ.. నేడు యూనియన్ లో చేరిన వారు జనక్ ప్రసాద్ గారి నాయకత్వానికి ఆకర్షితులై చేరారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ ఉపాధ్యక్షులు ధర్మపురి, ప్రధాన కార్యదర్శి వికాస్ కుమార్, జిల్లా అధ్యక్షులు దాస్, సహాయక ప్రధాన కార్యదర్శి దేవులపల్లి రాజేందర్, ఒకటవ బ్రాంచ్ ఉపాధ్యక్షులు సదానందం, నాయకులు గడ్డం కృష్ణ, ఎన్. దశరథం గౌడ్, నవీన్ కుమార్, మధు, సిద్దోజీ, మల్లికార్జున్, సురేష్, రవి కుమార్, శ్రీకాంత్, ఓంకార్, కృష్ణా, శ్రీనివాస్, రైసుద్దీన్, సందీప్, ఇస్మాయిల్, వెంకటేశం, అరుణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో హిందూ వాహిని నూతన కమిటీ ఏర్పాటు

**ధర్మపురి, మార్చి 17, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురిలో హిందూ వాహిని నూతన కమిటీ ఏర్పాటు చేసినట్లు హిందూ వాహిని ప్రాంత సంపర్గా సహ ప్రముఖ్ వేముల సంతోష్ జగిత్యాల జిల్లా వారు ప్రకటించారు. సోమవారం రోజు ధర్మపురిలో హిందు వాహిని నూతన నగర కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కమిటీ లో కొత్తపెల్లి కిషన్, బొంగురాల రాజేష్, సిహెచ్ దేవేందర్, సోమిశెట్టి శివ సాయి, వేముల ఆదర్శ్, దినేష్ లను నూతన హిందూ వాహిని కార్యకర్తలుగా హిందూ వాహిని ప్రాంత సంపర్గా సహ ప్రముఖ్ వేముల సంతోష్ జగిత్యాల ప్రకటించడం జరిగింది. ఈ సందర్బంగా హిందూత్వం కోసం, హిందూ ఆలయాల పరిరక్షణ, హిందూ దర్మం కోసం తమ వంతుగా హిదువులలో ఐక్యత అలవర్చుతు హిందూత్వంకు సంబందించిన కార్యక్రమాల లో చురుకుగా పాల్గొని హిందూ వాహిని కమిటీ ఆదేశాల, నియమ నిబంధన లకు లోబడి పని చేయడం జరుగుతుంది అని వారు తెలిపారు.



## ఓ లెజెండు... నీ నోటి దూల వల్లే కదా

# విగ్రహాల ఆవిష్కరణ ఆగింది

### • జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్ అలువాల కోటి



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీలోని నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కాంగ్రెస్ నాయకులను కుక్కలు అంటూ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి ఆద్వర్యంలో నియోజకవర్గంలోని నాయకులు సోమవారం సాయంత్రం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వివిధ మండలాలకు చెందిన నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి,ఉట్కూరి వెంకటరమణారెడ్డి వారి వారి మండలాల్లో రసమయి బాలకిషన్ చేసిన అవినీతి, అక్రమాలపై మాట్లాడిన అనంతరం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్ అలువాల కోటి మాట్లాడుతూ... వీల్లంతా మాట్లాడడం ఎందుకు రసమయికి అత్యంత సన్నిహితుడిగా తనకున్న రుణబందం తీర్చకోలేనిదని రసమయి పదేండ్లలో చేసిన చిల్లర పనులన్నింటినీ ఎకైక ప్రత్యక్ష సాక్షిని తానేనని పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో విగ్రహాలను ఏర్పాటు చేసి దాదాపు 4ఏళ్ళు దాటిందని ఆ విగ్రహాలకు ముసుగలేషిన దుర్మార్గుడు ఎవడని ప్రశ్నిస్తూ అప్పుడున్న ఎమ్మెల్యే ఎవరో జర గుర్తు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా అల్లునూరులోని అంబేద్కర్ విగ్రహాన్ని తమరు పక్కన పడేస్తే తిరిగి విగ్రహాన్ని పెట్టించింది ఎమ్మెల్యే కవ్వంపల్లేనని ఈ రెండు విగ్రహాలను కూడా ఆవిష్కరించేది కవ్వంపల్లేనని సూచించారు. ఆర్టీసీకి చెందిన స్థలంలో ఎవరి అనుమతి లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేసిందే కాక సీనియర్ ఐఏఎస్ అధికారి సజ్జనార్ ను అంతు చూస్తా అనడం వల్లే విగ్రహల ఆవిష్కరణ ఆగిపోయిందని కుండ బద్దలు కొట్టారు. ప్రెస్ మీట్లలో ఎం మాట్లాడుతున్నావో నీకైనా అర్థమౌతోందాని మేమంతా నీకన్నా సీనియర్లమేనని మాతో మాట్లాడే స్థాయిలేదు ఎమ్మెల్యే కవ్వంపల్లితో మాట్లాడే స్థాయి నీకు అంతకన్నా లేదని సూచించారు. పదేండ్లలో రసమయి ఎన్ని ఎల్వోసీలు ఇచ్చాడో యాడాదిలో ఎమ్మెల్యే కవ్వంపల్లి ఎన్ని ఎల్వోసీలు ఇచ్చాడో చర్చకు సిద్ధమా అంటూ రసమయికి సవాల్ విసిరారు.పదెండ్లు ఎమ్మెల్యేనని,నేను లెజెండ్ నని చెప్పుకునే ఓ లెజెండు తమరు చేషిన అభివృద్ధికి గుండ్లపల్లి వద్ద కారు ఆపి మరీ చెప్పు దెబ్బలతో జనాలు సన్మానించిర్రు మరిచిపోయినవా లెజెండు అంటూ చమత్కరించారు. మాటిమాటికి కమిషన్లు అంటున్నాడని మానకొండూర్ నియోజకవర్గంలో ప్రతి పనికి కమీషన్ తీసుకుని కమిషన్లకు తెరలేపిందే రసమయి బాలకిషనేనని ప్రభుత్వ పథకాలలో ఒక్కొక్క పతకానికి ఎంత వసూలు చేశాడో నిరూపించడానికి నేను సిద్ధమన్నారు. అంతగిరి ప్రాజెక్ట్ ద్వారా మొదటగా లబ్ధిపోందింది రసమయేనని రైతులను కాపాడుకున్న చరిత్ర కాంగ్రెస్దేనన్నారు. ఖాసింపేటలో విగ్రహానికి అలువాల కోటి లక్షా యాభై వేల రూపాయల ఖర్చు చేస్తే ఖర్చు మొత్తం తానే పెట్టినట్లు చెప్పుకున్న దగుల్బాజీ రసమయి అని మండిపడ్డారు.అంబేద్కర్ సంఘలను రెండుగా చీల్చిన మహనీయుడు కూడా రసమయేనని కొనియాడుతూ వలస భాదితుడు రసమయి జీవితంలో ఎక్కడ పోటీచేసిన దళితులందరితో వచ్చి డప్పు కొట్టిమరీ డిపిజిట్ కూడా దక్కకుండా చేస్తానని ఎమ్మెల్యే కవ్వంపల్లి గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని రసమయిని అలువాల కోటి హెచ్చరించారు. కర్యక్రమంలో పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, గోపు మల్లారెడ్డి, బి.రాఘవ రెడ్డి, మర్రి ఓదెలు యాదవ్,బందెల మహేందర్, పులి కృష్ణ, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, పోలు రాము, చింతల లక్ష్మారెడ్డి, చిరంజీవి, దుర్గాప్రసాద్, తిరుమల్ రెడ్డి, అలువాల కుమార్, భాస్కర్ రెడ్డి, ఆకుల సత్యం,ఆకుల రాజు, పోతుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరవు

### • గోదారి గొసకు కారణం ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి : మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్





గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్)వృధాగా సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను ఒడిసి పట్టి తెలంగాణ బీల్లకు మల్లించిన అపర భగీరథుడు కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కడితే కడుపు మంటతో మేడిగడ్డ పేరుతో కాళేశ్వరాన్ని ఎండబెట్టి గోదావరి కన్నీటి గోసకు కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ అన్నారు. కాంగ్రెస్ దుర్మార్గాలను ఎండగట్టేం దుకోసం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టిన 'గోదావరి తల్లి కన్నీటి గోస' మహాపాదయాత్ర ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోదావరి తల్లి కన్నీటి గోసను వివరిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టు విశిష్టత, కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ ఈ నెల 22వరకు ఉద్యమాల పురిటి గడ్డ నుంచి గోదావరిఖని నుంచి ఎర్రవెల్లికి 180కిలో మీటర్ల మహా పాదయాత్ర కొనసాగనుందని తెలిపారు. రామగుండంలో అగ్గి రాచుకుంటుందని, ఈ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా సాగుతుందన్నారు. ఈ మహా పాదయాత్ర అన్నదాతల కష్టాలను, కన్నీళ్లను ప్రజలకు వివరించుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎండిన గోదావరితో రైతన్నల కన్నీళ్లు, కష్టాలను చూసి చలించిపోయిన కేసీఆర్, కాళేశ్వరం ప్రాజెక్టులో కన్నీళ్లను తుడిస్తే అలవి కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్పై అక్కసుతో కాళేశ్వరం కూలిందని నెపం మోపి నీటిని దిగువకు వదిలి తెలంగాణను ఎండబెట్టిందని విమర్శించారు. కాళేశ్వరం అంటే ఏదో ఒక చిన్న ఆనకట్ట కాదని, కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మూడు బరాజ్‌లు, 15రిజర్వాయర్లు, 19సబ్ స్టేషన్లు, 21పంపు హౌస్లు, 200 కిలో మీటర్ల సొరంగాలు, 1530కిలో మీటర్ల గ్రావిటీ కెనాళ్లు, 98కిలో మీటర్ల ప్రెజర్ మెంట్స్??, 141టీఎంసీల కెపాసిటీ ఉన్న 530మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం, 240టీఎంసీల ఉపయోగంతో కాళేశ్వరం ప్రాజెక్టును గొప్పగా నిర్మించారని అన్నారు. కాళేశ్వరం ఎండబెట్టడం వల్లే తెలంగాణలో రైతన్నల పంట పొలాలు ఎండుతున్నాయని ప్రజలకు వివరించే విధంగా ఈ 180కిలో మీటర్ల యాత్ర సాగుతుందన్నారు.పాదయాత్ర కు రూపకల్పన చేసిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, తెలంగాణ ఉద్యమకారుడు బొడ్డు రవీందర్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం...





**ఇల్లందకుంట మార్చి 17 (ది క్రైమ్ న్యూస్):** ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయప్రకాష్ మాట్లాడుతూ పిఎం శ్రీ పాఠశాలగా ఇల్లంతకుంట పాఠశాల ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉందని ఇది రెండవ సంవత్సరంగా పీఎం శ్రీ కొనసాగుతుంది పీఎం శ్రీ పాఠశాలలో భాగంగా పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులచే ఎక్స్పోజర్ విసిట్ లో భాగంగా రామప్ప వేయి స్తంభాల గుడి వరంగల్ కిల రీజినల్ సైన్స్ సెంటర్ కాకతీయ జూ పార్క్ సందర్శించడం జరిగింది, ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా జమ్మికుంట లోని ప్రకాశం కృషి విజ్ఞాన్ వ్యవసాయ కేంద్రం వావిలాల లోని ఖాదీ గ్రామోద్యోగు కాదిబండార్ చూపించడం జరిగిందని అలాగే మా పాఠశాలలో అటల్ టింకరింగ్ సైన్స్ ల్యాబ్ గత సంవత్సరం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సంవత్సరం సైన్స్ ల్యాబ్ 13 లక్షల వ్యయంతో నిర్మించడం జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలచే 10 కంప్యూటర్లు మరియు 25 ట్యాబులను ఇవ్వడం జరిగిందని మా పిల్లలకి నాణ్యమైనటువంటి బోధన చేస్తున్నామని అనుభవాద్యులైనటువంటి ఉపాధ్యాయులచే ప్రతి సబ్జెక్టు టీచర్ విద్యార్థులకు బోధన చేస్తున్నారని గత సంవత్సరం మా పాఠశాలలో 9.5 జిపిఏ ప్రథమ స్థానంగా నిలిచిందని అలాగే ఈ సంవత్సరం కూడా ఇల్లంతకుంట మండలంలో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తామని తెలియజేశారు.ఇల్లంతకుంట మండల విద్యాధికారి కె. రాములు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఇల్లందకుంట పాఠశాల విద్యార్థులలో అత్యధిక విద్యార్థులచే కొనసాగుతుందని అలాగే విద్యాసామర్థ్యాలతో ప్రథమ స్థానంలో ఉందని అనుభవజ్ఞో అయినటువంటి ఉపాధ్యాయులచే విద్యాబోధన కొనసాగుతూ చాలా చక్కగా ఈరోజు పాఠశాల వార్షికోత్సవం నిర్వహించడం జరిగిందని అభినందించారు. అలాగే ఈ పాఠశాలలో మంజూరైనటువంటి పీఎం శ్రీ లో భాగంగా సైన్స్ ల్యాబ్ మరియు కంప్యూటర్ ల్యాబ్ ఎక్స్పోజర్ విజిట్ ,ఫీల్డ్ ట్రిప్ వీటన్నింటినీ సందర్శించడం జరిగిందని విద్యార్థుల్లో ఒక నూతన ఒరవడిని, ఉత్తేజాన్ని నింపడం కొరకు ఇల్లందకుంట పాఠశాల పాల్పడుతుందని, అలాగే గత సంవత్సరం 100% ఉత్తీర్ణతతో 9.5 జిపిఏ సాధించిందని ఈ సంవత్సరం కూడా అత్యధిక మార్కులతో 100% ఉత్తీర్ణతతో కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. జయ ప్రకాష్, మండల విద్యాధికారి కె. రాములు, పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, శంకర్, కే సత్యనారాయణ, జి. అన్నపూర్ణ, రాధికారా నీ, కౌసల్య, సురేష్, మనోహర్ రెడ్డి, రామకృష్ణ , సుధాకర్, లక్ష్మణాచారి, తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీల కార్మికుల పిల్లలకు విద్యను అందించాలి

**- కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలి - సిపిఎం మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల సర్వేలో భాగంగా సోమవారం పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామంలోని ఇటుక బట్టీలను సందర్శించారు. ఇటుకబట్టిలలో పనిచేస్తున్న కార్మికుల స్థితిగతులపై ఇటుకబట్టిలను సందర్శించి ఇటుక బట్టీలో పని చేస్తున్న కార్మికులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ కార్మికులను 17 నుండి 19 గంటలు పని చేపిస్తున్నారని కార్మికులు చెప్పడం జరిగిందిని, వారి పిల్లలకు కనీసం విద్యను చెప్పించడం లేదని కార్మికులు మొరపెట్టుకున్నారని,పని ప్రదేశాలలో కార్మికులకు కనీస వసతులు కల్పించడంలో యజమానులు విఫలమయ్యారని, ఒకటి రెండు మినహా ఏ ఇటుక బట్టీలలో కూడా కార్మికుల పిల్లలకు విద్యను అందించడం లేదని, పని ఒత్తిడి వల్ల అనేకమంది కార్మికులు చనిపోతున్న పరిస్థితులు కనబడుతున్నయని, సంబంధిత అధికారులు ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కార్మికులకు ప్రాణ నష్టం కలగకుండా అధిక పని భారం తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు తప్పకుండా విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీగా ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. బట్టిలను సందర్శించిన వారిలో సిపిఎం నాయకులు మోదంపల్లి శ్రావణ్, కుమ్మరి నవీన్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## హెూం గార్డ్ రాములుకి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు



**ధర్మపురి, మార్చి 17, (ది క్రైమ్ న్యూస్):** పదవి విరమణ పొందుతున్న హెూం గార్డ్ రాములు కి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలును చెబుతూ ఘనంగా సన్మానించారు. వివరాల్లోకి వెళితే గత కొన్నేళ్లుగా జిల్లా పోలీస్ శాఖలో హెూంగార్డ్ గా గత 25 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రాములు ను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని రాములు కు ఎస్పీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన ఆయన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు ఎలాంటి సమస్య వచ్చిన తమను సంప్రదించ వచ్చని తెలిపారు. కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, ఆర్.ఐ కిరణ్ కుమార్, ఆర్ ఎస్ ఐ సుమన్ పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదివి పాఠశాలకు గుర్తింపు తేవాలి

**- ఎంఈఓ విజయ్ కుమార్**







**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 17:** ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదివి పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలని కమాన్ పూర్ మండల విద్యాధికారి విజయ్ కుమార్ అన్నారు. సోమవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ .. నేడు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని అనుభవం గల ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. పాఠశాలలో రాష్ట్రస్థాయిలో సైతం ఉత్తమ ప్రతిభ కనబరిచారని విజయకుమార్ అన్నారు. నేడు ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే ప్రముఖ పోటివేటర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు సంపాదించాలని ఆమె అన్నారు . పరీక్షల సమయంలో గానీ ఇంట్లో ఉన్న సమయంలో గానీ ఫోను ఉపయోగించే రాదని ఆమె విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వాసంతి ఎంపీడీవో లలిత ఎంపీ ఓ భాస్కర్ అలాగే ఉపాధ్యాయులు జి. సరళ రాజేశ్వరరావు , ఈశ్వరయ్య,సతీష్, ఎస్ నంబయ్య, రజిత కుమారి, భరత్ కుమార్, శంకర్ ,మల్లేశ్వరరావు, రమేష్ ,నఫీజ్ అబ్దుల్ బాషా అబ్దుల్ కలీఫ్ ,రేణుక ,స్రవంతి, తదితరులు పాల్గొన్నారు. వచ్చిన అతిథులకు మెమొంటో అందజేసి సత్కరించారు.

## పరిసరాల పరిశుభ్రత పై అవగాహన ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్





**కూకట్ పల్లి మార్చ్ 17 (ది క్రైమ్ న్యూస్):** ప్రతిఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ చెత్తను రోడ్ల పై వేయకూడదని సూచిస్తూ కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. సోమవారం డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ జి.ఎచ్.ఎం.సి శానిటేషన్ అధికారి శ్రీనివాస్ రావు, పారిశుధ్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరూ వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వారానికి ఒకసారైనా తనిఖీచేసుకుని తమ ఇంటి పరిసరాలలో ఉన్న నీటి నిల్వలను తొలగించాలని అన్నారు. ముఖ్యంగా చెత్తను వీధుల్లోనూ, కాలువలోను, చెరువుల్లోనూ వేయకుండా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి, చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. పారిశుధ్య కార్మికులకు సహకరించి, తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని రోగాల బారిన పడకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, పాండుగౌడ్, గుడ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, సయ్యద్, అగ్రవాసు, కైసర్, ఇస్మాయిల్, పోశెట్టిగౌడ్, వాలి నాగేశ్వరరావు, మహేష్, ఖలీమ్, రసూల్, రాజ్యలక్ష్మి, సౌందర్య, పుట్టం దేవి, జి.ఎచ్.ఎం.సి అధికారులు శానిటేషన్ సూపర్వైజర్ మనోహర్ రెడ్డి, ఎస్.ఆర్.పి నాయక్, మల్లేష్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం



**కూకట్ పల్లి మార్చ్ 17 (ది క్రైమ్ న్యూస్):** కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గాంధీ నగర్ లో నివసించే భానుప్రసాద్(22) అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ప్రభాకర్, కాలనీ వాసులు, తదితరులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొత్కపల్లి విద్యార్థుల క్షేత్ర పర్యటన





**ఓదెల,(ది క్రైమ్ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధాన్ మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా. కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొత్కపల్లి విద్యార్థులు క్షేత్ర పర్యటన చేశారు.ఇందులో భాగంగా రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ మరియు మంథని ఇంజనీరింగ్ కళాశాల ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో 80 మంది విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రైతులు పంట పండించడానికి అవసరమగు యూరియా మరియు అమ్మోనియా తయారీ అయ్యే విధానాన్ని అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన యూరియా తయారీకి సంబంధించిన విధివిధానాలు, రోజువారి ఉత్పత్తి సామర్థ్యం, ఫ్యాక్టరీ స్థితిగతులు, కార్మికుల పని తీరు గురించి విద్యార్థులు తెలుసుకున్నారు. ఫ్యాక్టరీకి ఏ విధంగా అమ్మోనియా గ్యాస్ వస్తుంది, కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ ఏ విధంగా వస్తుంది, ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నీటిని ఏ విధంగా తీసుకొస్తా రనే విషయాలను క్షుణ్ణంగా అడిగి అవగాహన చేసుకున్నారు. అత్యవసర ఫైర్ సిబ్బంది ఇచ్చిన డెమోను చూసి విద్యార్థులు ఫైర్ బ్రిగేడర్స్ యొక్క పనితీరును తెలుసుకున్నారు. ఫైర్ సిబ్బంది నిర్వహించిన ఫైర్ ఇంజన్ల డెమో విద్యార్థులను ఎంతగానో ఆకర్షించింది. అలాగే మంథనిలో మౌళిక వసతులు, ఫిజిక్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ ల్యాబ్స్ సందర్శించారు. విద్యార్థులకు కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా పరిసరాల పరిశీలన ద్వారా నైపుణ్యాలు మెరుగవుతాయనే ఉద్దేశంతో నిర్వహించిన ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాషబోయిన సాంబయ్య ఉపాధ్యాయులు. శ్రీనివాస్, శ్రీనివాస్, రమేష్, జైపాల్ రెడ్డి, రఘుపతి, రామకృష్ణ, అమృత కిషోర్, తోట రవిందర్, పద్మావతి, ఇ.శ్రీనివాస్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### సంకష్టహర చతుర్థి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు

**ధర్మపురి, మార్చి 17, (ది క్రైమ్ న్యూస్):** సంకష్టహర చతుర్థి సందర్భంగా ఆలయంలో అధికారులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహా స్వామి వారి ఆలయంలో సోమవారం సంకష్టహర చతుర్థి సందర్భంగా అనుభంద దేవాలయం అయిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం లో గల గణపతికి గణపతి ఉపనిషత్ లతో అభిషేకం, హారతి, మంత్రపుష్పం కార్యక్రమములు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో దేవస్థానం ట్రస్ట్ బోర్డు అద్యక్షులు జక్కు రవీందర్, మరియు సభ్యులు, సూపరింటెండెంట్ కిరణ్, వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, స్థానిక వేదపండితులు మధు రామ శర్మ, అర్చకులు విశ్వనాథ శర్మ, బొజ్జ సంతోష్ కుమార్ రాజగోపాల్, ద్యావళ్ల సాయికుమార్, అదిక సంఖ్యలో భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గోదారి కన్నీటి గోసకు కారణం కాంగ్రెస్ ప్రభుత్వం

- తొలి సిఎం కేసీఆర్ గోదారినదికి జీవం పోస్తే రేవంత్ సర్కార్ గోదారిని ఎడారి మార్చారు
- గోదావరి గోసను కేసీఆర్ కి విన్నవించేందుకు గోదావరిఖని టూ ఎర్రవెల్లి మహాపాదయాత్ర
- రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్







**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** వృధాగా సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను ఒడిసి పట్టి ఎంతో గోప్పగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ గోదావరినదికి జీవం పోస్తే అబద్ధాపు హామిలతో అధికారంలోకి వచ్చిన రెవంత్ సర్కార్ గోదావరినదిని ఎండబెట్టి రైతులను ప్రజలను అరిగొస పెడుతున్నరని గోదావరినదిని ఎడారిగా మార్చిన ఘనత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డికి దక్కుతుందని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిగొసను, ప్రజల రైతులు బాధలను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి విన్నవించేందుకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కో ఆర్డినేటర్ బోడ్డు రవీందర్ ఆధ్వర్యంలో గోదావరి గొస మహ పాదయాత్రను మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ ప్రారంభించగా మాజీ జడ్పి పుట్ట మధుకర్ మాజీ శాసనసభ్యులు దివాకర్ రావు రఘువిర్ సింగ్ ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఎండిన గోదావరితో రైతన్నల కన్నీళ్లు, కష్టాలను చూసి చలించిపోయిన కేసీఆర్, కాళేశ్వరం ప్రాజెక్టులో కన్నీళ్లను తుడిస్తే అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్‌పై అక్కసుతో కాళేశ్వరం కూలిందని నెపం మోపి నీటిని దిగువకు వదిలి తెలంగాణను ఎండబెట్టిందని విమర్శించారు. కాళేశ్వరం అంటే ఏదో ఒక చిన్న ఆనకట్ట కాదని, కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మూడు బరాజ్‌లు, 15రిజర్వాయర్లు, 19సబ్ స్టేషన్లు, 21పంపు హౌస్లు, 200 కిలో మీటర్ల సొరంగాలు, 1530కిలో మీటర్ల గ్రావిటీ కెనాళ్లు, 98కిలో మీటర్ల ప్రెజర్ మెంట్స్??, 141టీఎంసీల కెపాసిటీ ఉన్న 530మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం, 240టీఎంసీల ఉపయోగంతో కాళేశ్వరం ప్రాజెక్టును గొప్పగా నిర్మించారని అన్నారు. కాళేశ్వరం ఎండబెట్టడం వల్లే తెలంగాణలో రైతన్నల పంట పొలాలు ఎండుతున్నాయని ప్రజలకు వివరించే విధంగా ఈ 180కిలో మీటర్ల యాత్ర సాగుతుందన్నారు. తెలంగాణ బీల్లకు సస్యశామలం చేసేందుకు కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరినదిని నిండుకుండలగా మార్చి రైతులకు సాగునీరు, తాగునీరు అందించారన్నారు. అపర భగీరథుడు కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కడితే కడుపు మంటతో మేడిగడ్డ పేరుతో కాళేశ్వరాన్ని ఎండబెట్టి గోదావరి కన్నీటి గోసకు కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గాలను ఎండగట్టేందుకోసం చేపట్టిన గోదావరి తల్లి కన్నీటి గోస మహాపాదయాత్ర చేపట్టామన్నారు. గోదావరి తల్లి కన్నీటి గోసను వివరిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టు విశిష్టత, కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ ఈ నెల 22వరకు ఉద్యమాల పురిటి గడ్డ నుంచి గోదావరిఖని నుంచి ఎర్రవెల్లికి 180కిలో మీటర్ల మహా పాదయాత్ర కొనసాగనుందన్నారు. రామగుండంలో అగ్గి అంటుకున్నదని మరో ముద్దం మెరదలైయుందని ఈ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా సాగుతుందన్నారు. ఈ మహా పాదయాత్ర అన్నధాతల కష్టాలను, కన్నీళ్లను ప్రజలకు వివరించుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి మాజీ జడ్పీటీసి అముల నారాయణ కౌశిక హరి మాజీ కార్పోరేటర్లు పెంట రాజేష్ బాదె అంజలి కల్వచర్ల కృష్ణావేణీ ముదాం శ్రీనివాస్ నాయకులు బోడ్డుపల్లి శ్రీనివాస్ మేతుకు దేవరాజ్ నూతి తిరుపతి జె.వి రాజు రాకం వేణు చల్లా రవీందర్ రెడ్డి వడ్డెపల్లి శంకర్ కౌటం బాబు కుడుదుల శ్రీనివాస్ ఆడప శ్రీనివాస్ జక్కుల తిరుపతి మేడి సదానందం బండారి ప్రవీన్ ఆర్శనపల్లి శ్రీనివాస్ కోల్లూరి సతీష్ ఎడివెల్లి శ్రీనివాస్ ధరని రాజేష్ ధర్మాజి కృష్ణ గంగధరి రాములు కొల సంతోశ్ ఇంజపురి నవీన్ సారయ్య నాయక్ చింతకింది సంపత్ దొమ్మేటి వాసు ఇరుగురాళ్ల శ్రావన్ ముల్లల కోమురయ్య పట్ల మధు ఉప్పు రాజ్ కుమార్ బోబ్బలి సతీష్ పిల్లి రమేష్ మామిడాల ప్రభాకర్ బుర్ర వెంకన్న రామారాజు కిరన్ జీ ముద్దసాని సంధ్యారెడ్డి ఆవునూరి వెంకటేష్ అతారోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వయంభు నాగలింగేశ్వర ఆలయంలో శివ పార్వతి కళ్యాణం

- ధారుణ వేసుకున్న పార్వతులకు, భక్తులకు బ్రాహ్మణ ఆశీర్వాదం అక్షింతలు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలోని శ్రీ వేములవాడ అనుబంధ దత్తత దేవాలయమైన శ్రీ స్వయంభు నాగలింగేశ్వర దేవాలయంలో వేములవాడ ప్రధాన అర్చకులు రాజేశ్వర శర్మ ఆదేశాల మేరకు దేవాలయంలో కళ్యాణం నిర్వహించారు. **కళ్యాణం ప్రత్యేకత:** రాష్ట్రంలోని శైవ క్షేత్రాల్లో కారణాగమము అనుసరించి మహాశివరాత్రి పర్విదినం రోజునే శివకళ్యాణోత్సవాలు నిర్వహిస్తారు. వేములవాడలో మాత్రం స్మార్థ వైదిక పద్దతిని అనుసరించి మహాశివరాత్రి జాతర అనంతరం కామదహనం మరుసటి రోజున పార్వతీ రాజరాజేశ్వరుల వివాహం జరుపుతారు. ఈ శివ కళ్యాణానికి శివపార్వతులుగా పిలువబడే జోగినీలు, హిజ్రాలు, దారణ చేసుకున్న శివపార్వతులు పెద్ద సంఖ్యలో వేములవాడ కు చేరుకుని శివుడితో పరిణయం ఆడుతారు అదే తరహాలో అనుబంధ దేవాలయమైన రాగినేడు శ్రీ స్వయంభు నాగలింగేశ్వర ఆలయంలో కళ్యాణం జరిపారు.శ్రీ శివపార్వతుల కళ్యాణం సందర్భంగా దారణ చేసుకున్న శివపార్వతులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.శివపార్వతులు కళ్యాణ వేదిక ముందు స్త్రీపురుష వయోభేదం లేకుండా త్రిశూలమే భర్తగా భావిస్తు లింగం కాయ తాళిబొట్టుగా పరిగణిస్తు త్రిశూలానికి బాసికం కట్టి లింగం కాయ మెడలో వేసుకుని తమకు తాము అక్షింతలు వేసుకుంటు శివుడితో పెళ్ళి అయినట్లు భావించారు. శ్రీ శివపార్వతుల కళ్యాణం చూసి స్వామివారి ఆశీస్సుల కోసం చుట్టుపక్కల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# భవిష్యత్తులో మహిళా ఉద్యోగుల బాధ్యత పెరుగుతుంది

## - సింగరేణి ఏరియా జీఎం వెంకటయ్య



**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ డివిజన్ వకీల్ పల్లి ప్రాజెక్టు లో సోమవారం డివిజన్ జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య కంటిన్యూస్ మైనర్ అను సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టారు. ఉదయం ప్రాజెక్టు ఆవరణలో ప్రాజెక్టు అధికారి ఎ. నెహ్రూ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జీఎం, మరమ్మత్తులు పూర్తిచేసుకుని ఉత్పత్తి దశలోకి వెళ్లేందుకు సిద్ధమైన కంటిన్యూస్ మైనర్ యంత్రాన్ని ప్రారంభించి, లాంచన ప్రాయంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి గనిలోకి ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన స్థానిక ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ..ఈ సంవత్సరం కంటిన్యూస్ మైనర్ యంత్రానికి కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలు పూర్తి చేసుకొన్న తరువాత మరమత్తులు చేయడం జరిగిందన్నారు. ఇక ఇప్పటి నుండి మూడు సంవత్సరాల వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తిని చేస్తుందని తెలిపారు. యువ ఉద్యోగులు డీజిగ్నేషన్ ఉద్యోగాలు చేయడానికి ముందుకు రావడం లేదని, ఇదే పునరావృతం అయితే సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించారు. సంస్థ ప్రగతి పథలో ముందుకు సాగలంటే, విధ్యావంతులైన యువ ఉద్యోగులు అన్నీ రకాల పనుల పట్ల అవగాహన పెంచుకుంటూ, పనిలో మెళకువలు నేర్చుకుంటూ.. నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని, రక్షణతో సాధించాలని కోరారు. ఇక భవిష్యత్తులో మహిళా ఉద్యోగుల భాధ్యత మరింత పెరుగుతుందని జిఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి జి. రవీందర్, డివిజన్ ఇంజినీర్ నరసింహారావ్, ఎస్ఓ టు జీఎం ఎం. రాముడు, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, గని మేనేజర్ రవికిరణ్, అధికారులు వెంకట రామచంద్ర, బుక్య దేశాయి, చంద్ర శేఖర్, షరీఫ్ మహమ్మద్, గని అసిస్టెంట్ మేనేజర్ తిరుపతి, రక్షణ అధికారి రామ్ కుమార్, సర్వేయర్ రైమత్అలీ, డివైపిఎం శ్యామ్ ప్రసాద్, జాయ్ సంస్థ ప్రతినిధి హామిత్, నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి

## • అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 17(ది క్రైమ్ న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో (రెవెన్యూ) అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారి తో కలసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దరఖాస్తుదారులకు దిశా, నిర్దేశము చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సోమవారం మహబూబాబాద్ పట్టణానికి చెందిన జర్పుల జ్యోతి లక్ష్మి తనకు వివాహమై ఇద్దరు పిల్లలు నాపై ఆధారపడి ఉన్నారని, తను వికలాంగురాలినని, ఆసరా పెన్షన్ మాత్రమే నాకు ఆసరా అని కానీ నా ఇద్దరు పిల్లలతో ఆసరా పెన్షన్ సరిపోక ఇబ్బంది పడుతున్నానని బ్రతుకు దెరువుకు, ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కేందుకు ఏదైనా ఉపాధి ఇప్పించగలరని కోరారు. మహబూబాబాద్ పట్టణంలోని 4వ వార్డు గాంధీపురానికి చెందిన గందమల్ల నర్సయ్య గుమ్మూనురు శివారు లోని 287 సర్వే నందు ఉన్న తన 3 ఎకరాల 6 గుంటల భూమిలో 2 ఎకరాల 6 గుంటల భూమిలో మునిసిపల్ అధికారులు అక్రమంగా నర్సరీ, గుంతలు తీస్తున్నారని తనకు న్యాయం చేసి తన భూమిని ఇప్పించాలని కోరారు. మహబూబాబాద్ పట్టణంలో పలు ప్రయివేటు విద్యాసంస్థలలో బెస్ట్ ఆవేలబుల్ స్కీం ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వం ద్వారా విద్యార్థుల బిల్స్ రావడం లేదని ఇంటికి పంపించారని సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన సోమారపు లింగయ్య దంతాలపల్లి సూర్యపేట ప్రధాన రహదారిలో మద్యం షాపు ఉండడం వలన దగ్గర్లోని నివాస ప్రాంత ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని అట్టి షాపును తరలించి నివాస ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ విధంగా వివిధ శాఖల కు చెందిన (69 ) మొత్తం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సీఈఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, ఎడి సర్వే ల్యాండ్ నరసింహమూర్తి, జిల్లా సివిల్ సప్లై అధికారి





ప్రేమ్ కుమార్, హార్టికల్చర్ అధికారి మరియన్న, గ్రౌండ్ వాటర్ డిడి సురేష్, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, మత్స్య శాఖాధికారి వీరన్న, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, వివిధ మండలాల డిప్యూటీ తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కాదు.. దగాకోరు పాలానా ప్రభుత్వం

## • కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదు • మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని సస్పెన్షన్ చేయడం శోచనీయం

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 17:** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను దగా చేస్తూ కాలం గడుపు తుందన్నారు. అందుకే రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదు అని ఇది దగాకోరు ప్రభుత్వమని బీఆర్ఎస్ నాయకులు అభివర్ణించారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. అసెంబ్లీ సమావేశంలో ప్రశ్నిస్తే.. ఏదో మాట్లాడరని అకారణంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం సరైంది కాదన్నారు. ఇంతకీ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఏమి అనుచిత వ్యాఖ్యలు చేశారో మాత్రం ఎందుకు సంబందించిన వీడియో విడుదల చేయకుండా సస్పెన్షన్ చేయడం శోచనీయమన్నారు. కమాన్ పూర్ మండలంలో శనివారం సాయంత్రం వాట్సాప్ గ్రూపుల్లో ఆదివారం కమాన్ పూర్ బస్టాండ్ వద్ద మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టి బొమ్మలను దగ్ధం ఛేస్యనున్నట్లు పోస్టులు పెట్టిన.. ఆ విషయం పోలీసుల దృష్టికి తీసుకెళ్లిన వారు పట్టించుకోకుండా అధికార పార్టీకి పోలీసు శాఖ అడుగులకు మడుగులొత్తేల వ్యవహారిస్తుందని ఆరోపించారు. దిష్టి బొమ్మలు దగ్ధం చేస్తే అదే ప్రతిపక్ష పార్టీలపైన మాత్రం కేసులు పెట్టినట్లు అధికార పార్టీ పై ఎందుకు కేసులు పెట్టడం లేదని ప్రశ్నించారు. ఈ విలేకర్ల సమావేశంలో



బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళ విభాగం అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, జూలపల్లి, సిద్దిపల్లె మాజీ ఉప సర్పంచులు పోలుదాసరి సాయి కుమార్, జాబు సతీష్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, నాయకులు నీలం శ్రీనివాస్, తోడేటి రాజీర్, గుర్రం శంకర్, పొట్ల శంకర్, ఎలాబోయిన రామ్మూర్తి లు పాల్గొన్నారు.

# శ్రీ పంచముఖి ఆంజనేయస్వామి దేవాలయ స్థలం విషయంలో న్యాయం చేయండి

## • ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన దేవాలయ కమిటీ బాధ్యులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర

**కరీంనగర్ టౌన్, మార్చ్ 17(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి సంబంధించిన స్థలం విషయంలో తగిన న్యాయం చేయాలని కోరుతూ సోమవారం రోజున శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య, ప్రధాన కార్యదర్శి బొంతల కళ్యాణ్ చంద్ర లు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. శ్రీ వెంకటేశ్వర కాలనీలో 14 సంవత్సరాల క్రితం శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయాన్ని నిర్మించడం జరిగిందని, దేవాలయానికి అనుబంధంగా శ్రీ రామ సాయి దేవాలయం, శ్రీ ఆదిత్యాది నవగ్రహాధిపతుల మండపం, శ్రీ శివాలయం, శ్రీ విఘ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవ మండప నిర్మాణాలన్నీ దేవాలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా చేపట్టడం జరిగిందని వివరించారు. దేవాలయ భవిష్యత్తు అవసరాల కోసం అవసరమైన భూమిని కేటాయించాలని గతంలో జిల్లామంత్రులకు , మానకొండూరు శాసన సభ్యులు , గ్రామపంచాయతీ పాలకవర్గానికి, సంబంధిత అధికారులకు విన్నవించి, వినతి పత్రాలు అందించిన క్రమంలో ప్రజా ప్రతినిధుల, అధికారుల ఆదేశానుసారం 2015 సంవత్సరంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి అలుగునూరు గ్రామ పంచాయతీ నుండి అధికారిక నిర్మాణ అనుమతి పత్రాలు కలిగి, దేవాలయానికి ఇంటి నంబరు ను పొంది, దేవాలయ సముదాయంలోని అన్ని నిర్మాణాలకు సంబంధించి వర్కింగ్ ప్లాన్ ను చట్టబద్ధంగా కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అలుగునూరు విద్యుత్ ఉపకేంద్రం ప్రహరీ గోడ నిర్మాణం కోసం దేవాలయ కి సంబంధించిన కొంత భూమిలో పునాది వేసి , కాంపౌండ్ నిర్మాణం చేయడానికి మార్కింగ్ చేశారని, దేవాలయ గుడిని అనుకుని చేపట్టాలను కుంటున్న ప్రహరీ గోడ నిర్మాణం వల్ల దేవాలయానికి అనేక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా దేవాలయ డెవలప్మెంట్ ప్లాన్ ప్రకారం గుడి చుట్టూ వాహనాలు తిరగడానికి , భక్తులు ప్రదక్షిణ చేయడానికి , ప్రతి ఏటా నాలుగు సార్లు జరిగే అన్నప్రసాద వితరణ కార్యక్రమాలకు, పూజారి అవసర నిమిత్తం



అవసరమైన స్థలం మొత్తం గుడి వెనుక భాగం లో ఉందని, దేవాలయానికి అవసరమైన మేరకు ప్లాను ప్రకారమే స్థలాన్ని దేవాలయం కలిగి ఉందని తెలిపారు. దేవాలయానికి ఉన్న ప్లాన్ ప్రకారం స్థలాన్ని విడిచిపెట్టి , విద్యుత్ సబ్ స్టేషన్ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు ప్రజావాణిలో అధికారులను కోరారు . అనంతరం దేవాలయ స్థల సమస్య పరిష్కరించాలని కోరుతూ కరీంనగర్ పార్లమెంటు సభ్యులు , కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ , మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ , టీఎస్ ఎన్పీడీసీఎల్, ఎస్ . ఈ, ఆలుగునూర్ సబ్ స్టేషన్ ఏ .ఈ కార్యాలయంలో వినతి పత్రాలు సమర్పించినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

## బాధ్యతారహితంగా విద్యార్థులతో ప్రీ ఫైనల్ ఎగ్జామ్ పేపర్ల కరేక్షన్ చేయించిన స్కూల్ ఇన్చార్జి.హెచ్.ఎం..

**- ఏకంగా పాఠశాలలో మొబైల్ ఫోన్ చూస్తూ రాసిన పేపర్లను కరేక్షన్ చేసుకుంటున్న విద్యార్థులు**

**- విద్యార్థులతో పేపర్ కరెక్షన్ చేయించవచ్చని డిప్యూటీ డిఈవోలు చెప్పినట్లు పాఠశాల హెచ్ఎం పలుకులు...**

**- ఒంటి పూట బడి అని, విధుల్లో లేమని సమాధానం..**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 17:-** విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే బాధ్యతారహితంగా వ్యవహరించి, విద్యార్థులు రాసిన పరీక్ష పత్రాలను అదే విద్యార్థులచే కరెక్షన్ చేయించిన ఘటన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లోని చందనాపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం చోటు చేసుకుంది. పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ సంబంధించిన ఇంగ్లీష్ సబ్జెక్టు ఎక్సమ్ పేపర్లను కరెక్షన్ చేసి మార్కులు వెల్లడించె బాధ్యత కలిగిన ఉపాధ్యాయులు, బాధ్యతారహితంగా వ్యవహరించి, అదే తరగతి విద్యార్థులతోనే, రాసిన పేపర్లు కరెక్షన్ చేయించి ఉపాధ్యాయ వృత్తి విశిష్టతను మంటగలిపారు. ఈ విషయంపై సంబంధిత పాఠశాల హెచ్ఎం ఎం. లక్ష్మి నీ వివరణ కోరగా డిప్యూటీ.డీఈవోలు విద్యార్థులతో ఎగ్జామ్ పేపర్ కరెక్షన్ చేయించుకోవచ్చని సలహా ఇచ్చినట్లు పేర్కొన్నారు. అసలు ఆ డిప్యూటీ.డీఈఓ లా నియామకం 2013 లోని ముగిసిపోయిన, డిప్యూటీ.డీఈఓ లు చెప్పినట్లు, విధులు నిర్వహిస్తున్న హెచ్ఎం చెప్పడం కోసమెరుపు... విద్యార్థులతో ఎగ్జామ్ పేపర్ లను కరెక్షన్ చేయించడం తప్పుకాగ, ఏకంగా పాఠశాలలో విద్యార్థులు మొబైల్ ఫోన్ చూస్తూ తమ పేపర్లను కరెక్షన్ చేసుకుంటున్న తీరు ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థ పై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లె ప్రమాదం పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ ఉన్నదా అధికారులు తీసుకోవాలని పలువురు విద్యావంతులు విజ్ఞప్తి చేస్తున్నారు..

# పేదింటి బిడ్డకు గౌరవ డాక్టరేట్

**- అట్టడుగు సామాజిక వర్గం - చదువే ఉన్నత స్థానానికి మార్గం**

**- కృషి పట్టుదలతో ఏదైనా సాధ్యం - నిరూపించిన అతి సామాన్యుడు**



**బ్యూరో న్యూస్ పెద్దపల్లి, (ది క్రైమ్ న్యూస్):** ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్స్ కాలేజీ లోనీ డిపార్ట్ మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం లో పెద్దపల్లి జిల్లా, రామగుండం, జ్యోతినగ్ పట్టణానికి చెందిన సిలివేరి గట్టయ్య (గణేష్) అనే యువకుడు చేసి డాక్టరేట్ సాధించాడు. లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం అధిపతి, ప్రొఫెసర్ డా..వివేకవర్ధన్ గారి పర్యవేక్షణలో హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇన్ స్పెషల్ లైబ్రరీస్ ఇన్ తెలంగాణ. అనే అంశంపై విస్తృతమైన పరిశోధనలు పూర్తి చేసి సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన విశ్వవిద్యాలయం ఎగ్జామ్నేషన్ బ్రాంచ్ అధికారులు ఈయనకు లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం లో పి. హెచ్. డి పట్టా ప్రధానం చేస్తున్నట్లు ఒక ప్రకటన లో తెలిపారు సిలువేరు గట్టయ్య ( గణేష్) అట్టడుగు సామాజిక వర్గం అంచలంచెలుగా ఎదుగుతున్న వ్యక్తి. తినడానికి తిండి కూడా సరిగ్గా దొరకని దీన కుటుంబ నేపథ్యం నుండి డాక్టరేట్ పట్టా పొందిన ఈ సుదీర్ఘ ప్రయాణంలో తను ఎదుర్కొన్న అవమానాలు అడుగడుగునా ఆర్థిక ఇబ్బందులు అన్నీ ఇన్ని కావు. అయినా ధైర్యంగా ముందుకు నడుస్తూ ఈరోజు అత్యున్నత స్థానానికి చేరుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య శ్రీ వివేకవర్ధన్ గారికి, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ శ్రీ ఆచార్య యం. కుమార్‌కి, ప్రోత్సహించిన మిత్రులకు శ్రేయోభలాషులకూ కృతజ్ఞతలు చెప్పారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఎలిగేడు మండలానికి చెందిన ఎం. అంజమ్మ. సుల్తాన్ పూర్ గ్రామ శివారులో తన తండ్రికి 10 గుంటల వ్యవసాయ భూమి ఉందని, తన తండ్రి మరణించినందున ఆ భూమిని ధరణి లో తన పేరు పై చేర్చి పట్టా పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ఎలిగేడు కు రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఏ.శంకరవ్వ తమ గ్రామంలో ప్రాజెక్టు కింద ముంపుకు గురైందని, ఆడపిల్లల కూలి వేతనం (ఆర్, ఆర్) ప్యాకేజ్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆర్మీ శిక్షణ కోరకు దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అగ్నిపథ్ నోటిఫికేషన్ వెలువడిన సందర్భంగా ఆర్మీ ఉద్యోగం కొరకు సన్నద్ధ మయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉచిత శిక్షణ కోసం సెలక్షన్ ప్రక్రియలో భాగంగా అభ్యర్థులకు మెడికల్ టెస్ట్ ఫిజికల్ టెస్ట్ రాత పరీక్ష నిర్వహించి అర్హత పొందిన అభ్యర్థులకు భోజనం , వసతి తో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. అగ్నిపథ్ రాత పరీక్షలో అర్హత పొందిన అభ్యర్థులకు ఈవెంట్స్ కోసం ఉచిత శిక్షణతో పాటు భోజన వసతి ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశం కేవలం పెద్దపల్లి జిల్లా యువకులకు మాత్రమే ఉంటుందని అన్నారు. అభ్యర్థులకు 01 అక్టోబర్ 2004 నుంచి 01 ఏప్రిల్ 2008 మధ్య జన్మించి ఉండాలని అన్నారు.ఆసక్తిగల యువకులు ఆన్ లైన్ లో అగ్ని పథ్ కు దరఖాస్తు చేసుకొని, దరఖాస్తు చేసుకున్న ఫారంతో నేరుగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవాలని, వివరాలకు 9440167222, 8333044460, 9573688952 నెంబర్లలో సంప్రదించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రభుత్వ విప్‌ని కలిసిన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లిడర్ ఇమ్మడి శ్రీనివాస్



**ధర్మపురి, మార్చి 17, (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లిడర్ ఇమ్మడి శ్రీనివాస్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ కి ఇటీవల అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లిడర్ గా నియామకం అయిన సందర్భంగా ఇమ్మడి శ్రీనివాస్ ఏ జి పి గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని వారి క్యాంప్ కార్యాలయంలో సహచర న్యాయవాధులు, మిత్రులు, శ్రేయోభిలాషులతో మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలయజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ నూతన ఏ జి పి గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ ని ఆయన అభినందించారు.

# లక్నోకు ఆడనున్న శార్దూల్

స్పోర్ట్స్

## గాయాలతో బాధపడుతున్న లక్నో కీలక ఆటగాళ్లు



భారత ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్.. మళ్లీ ఐపీఎల్లో కనిపించే సూచనలు ఉన్నాయి. తాజాగా తను లక్నో సూపర్ జెయింట్స్ జెర్సీతో ప్రాక్టీస్ చేస్తున్న ఫొటో సోషల్ మీడియాలో వైరలైంది. నిజానికి గతేడాది మెగా వేలంలో శార్దూల్ ను ఎవరూ కొనుగోలు చేయలేదు. దీంతో అతను అన్ సోల్డ్ గా మిగిలాడు. అయితే తాజాగా లక్నోకి చెందిన వివిధ ఆటగాళ్లు గాయాలతో బాధపడుతుండటంతో శార్దూల్ ను లక్నో తీసుకుందా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తమ జెర్సీతో ప్రాక్టీస్ చేస్తున్న వీడియోను స్వయంగా ఆ జట్టు సోషల్ మీడియా హేండిల్లో షేర్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అలాగే అంతకుముందు తను లక్నో ఆటగాళ్లతో కలిసి హెూలీ వేడుకను కూడా పూర్తి చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో తను లక్నో తరపున ఆడనున్నట్లు స్పష్టం అవుతోంది. నిజానికి దీనికి సంబంధించిన అప్డేట్ ను అధికారికంగా లక్నో ప్రకటించలేదు. ఎవరినైనా ప్లేయర్లను తీసుకుంటే కచ్చితంగా బోర్డుకు తెలియజేయాల్సి ఉంటుంది. ఇక ఐపీఎల్లో శార్దూల్ కు అపార అనుభవం ఉంది. మేటీ జట్ల తరపున తను ప్రాతినిథ్యం వహించాడు. చెన్నై సూపర్ కింగ్స్, కోల్ కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రైసింగ్ పూణే సూపర్ జెయింట్స్ (ప్రస్తుతం మనుగడలో లేదు) తరపున ఆడాడు. ఇక గత సీజన్ లో సీఎస్కే తరపున శార్దూల్ ఘోరంగా విఫలమయ్యాడు. 9 మ్యాచ్ ల్లో ఐదు వికెట్లు తీసి, కేవలం 21 పరుగులే చేశాడు. దీంతో మెగా వేలానికి ముందు తనను రిలీజ్ చేశారు. ఆ తర్వాత నవంబర్ లో జెడ్డాలో జరిగిన మెగా వేలంలో రెండ్రోజులపాటు తను వేలంలోకి వచ్చినా, ఏ జట్టూ కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపలేదు. గతంలో ఆర్పీఎస్ కు ఆడిన అనుభవం ఉండటం, ఆ జట్టు రద్దయినా, సదరు యాజమాన్యానికి చెందిన మరో టీమ్ లక్నో రూపంలో అందుబాటులో ఉండటంతో శార్దూల్ కు మళ్లీ రీ ఎంట్రీకి దారి దొరికింది. ఇక ఐపీఎల్ వేలంలో అన్ సోల్డుగా మిగలడంతో దేశవాళీ క్రికెట్లో ఆడటంపై తను ఫోకస్ పెట్టాడు. ముంబై తరపున సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో 24 సగటుతో 15 వికెట్లు తీశాడు. అలాగే రంజీ ట్రోఫీలో 35 వికెట్లతో సత్తా చాటాడు. రంజీలో అతని సగటు 22 కావడం విశేషం. అలాగే బ్యాటింగ్ లో విశేషంగా రాణించాడు. ఇక లక్నో జట్టులో మయాంక్ యాదవ్, అవేశ్ ఖాన్, మోసిన్ ఖాన్ తదితర పేసర్లు గాయాల బారిన పడటంతో వాళ్ల స్థానంలో శార్దూల్ ను లక్నో తీసుకునే అవకాశముంది. దీనిపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశముంది. లక్నో తన తొలి మ్యాచ్ ను ఈనెల 24న విశాఖపట్నంలో ఆడనుంది. ఆతిథ్య ఢిల్లీ క్యాపిటల్స్ తో లక్నో అమీతుమీ తేల్చుకోనుంది.

## కార్బిన్ బోష్‌కు పీసీబీ లీగల్ నోటీసులు

### ముంబయి ఇండియన్స్‌కు దూరమయ్యే అవకాశం

ముంబయి ఇండియన్స్ ఆల్ రౌండర్ కార్బిన్ బోష్‌కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) లీగల్ నోటీసులు జారీ చేసింది. ముందుగా పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ఆడేందుకు అంగీకరించి, హఠాత్తుగా ముంబయి ఇండియన్స్‌తో ఒప్పందం చేసుకోవడమే అందుకు కారణంగా తెలిపింది. సౌతాఫ్రికాకు చెందిన బోష్ ఈ ఏడాది పాకిస్థాన్ మీదే తన అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ఆ సిరీస్‌లో సత్తా చాటడం వల్ల అతడ్ని పీఎస్ఎల్ ఫ్రాంఛైజీ పెషావర్ జల్మి తమ జట్టులోకి తీసుకుంది.అయితే గతేడాది జరిగిన ఐపీఎల్ మెగావేలంలో తాము కొన్న దక్షిణాఫ్రికా పేసర్ లిజాడ్ విలియమ్స్ గాయపడడం వల్ల ముంబయి ఇండియన్స్ అతడి స్థానాన్ని బోష్?తో భర్తీ చేసుకుంది. ముందు పీఎస్ఎల్ ఫ్రాంఛైజీతో ఒప్పందం చేసుకుని, ముంబయి జట్టుకు మారడంపై పీసీబీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో బోష్?కు పీసీబీ లీగల్ నోటీసులు పంపించింది.2016లో పీఎస్ఎల్ ప్రారంభమైంది. ఇప్పటివరకు ఐపీఎల్, పీఎస్ఎల్ ఒకేసారి జరగలేదు. ఈ సారి మాత్రం రెండు లీగ్?లు కొద్ది రోజుల వ్యవధిలోనే జరుగుతున్నాయి. మామూలుగా ఐపీఎల్ కంటే పీఎస్ఎల్ ముందు జరుగుతుంది. కానీ ఈసారి ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహించాల్సి రావడం వల్ల ఐపీఎల్ మొదలైన రెండు వారాలకు పీఎస్ఎల్ ప్రారంభం కానుంది. దీంతో బోష్ పీఎస్ఎల్?కు దూరమై, ఐపీఎల్‌లోనే కొనసాగనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే అతడికి పీసీబీ నోటీసులిచ్చింది. లీగ్ నుంచి నిష్క్రమించడం వల్ల ఎదురయ్యే పరిణామాలను బోష్?కు వివరించింది. ఈ విషయంపై వివరణ ఇవ్వాలని కోరింది.కాగా, ఐపీఎల్ 18వ ఎడిషన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్? కోల్?కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్?కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరగనుంది. ఇప్పటికే అన్ని ఐపీఎల్ ఫ్రాంఛైజీలు ప్రాక్టీస్?ను ముమ్మరంగా చేశాయి. ఐపీఎల్?లో రాణించాలని విదేశీ ప్లేయర్లు సైతం తీవ్రంగా శ్రమిస్తున్నారు.



## సీరియల్ నటితో పీకల్లోతు ప్రేమలో మతీష పతిరణ



చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్కే) స్టార్ పేసర్ మతీష పతిరణ ఓ తమిళ సీరియల్ నటితో పీకల్లోతు ప్రేమలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2025 సీజన్ ముందు ఈ రూమర్స్.. తమిళ మీడియాలో హాట్‌టాపిక్‌గా మారాయి. మార్చి 22న ఐపీఎల్ 2025 సీజన్‌కు తెరలేవనుండగా.. పది ఫ్రాంచైజీలు ఇప్పటికే తమ ప్రాక్టీస్ క్యాంప్‌లను ప్రారంభించాయి. అందరి కంటే ముందే ప్రాక్టీస్ క్యాంప్ ప్రారంభించిన సీఎస్కే చెన్నైలోని చెపాక్ మైదానం వేదికగా ముమ్మరంగా సాధన చేస్తోంది. మార్చి 23న ముంబై ఇండియన్స్‌తో జరిగే మ్యాచ్‌తో సీఎస్కే తమ టైటిల్ వేటను ప్రారంభించనుంది. అయితే శ్రీలంకకు చెందిన మతీష పతీరణ.. సీఎస్కేకు ప్రధాన పేసర్. దిగ్గజ లంక బౌలర్ లసిత్ మలింగా శైలిని పోలీ ఉండే మతీష పతీరణ ఇప్పటికే తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు. మహేంద్ర సింగ్ ధోనీ పర్యవేక్షణలో అతను వరల్డ్ క్లాస్ బౌలర్‌గా ఎదిగాడు. ఒత్తిడిలో కట్టడిగా బౌలింగ్ చేయడంతో పాటు.. ప్రత్యర్థి బ్యాటర్లను తన బౌలింగ్‌తో ముప్పుతిప్పలు పెడుతున్నాడు. ఈ క్రమంలోనే అతనికి తమిళనాడులో ఫుల్ క్రేజ్ వచ్చింది. అతన్ని అభిమానించే వారు చాలా మంది ఉన్నారు. ముఖ్యంగా అతనికి లేడీ ఫ్యాన్స్ ఉండటం విశేషం. అయితే తమిళ పాపులర్ సీరియల్ భాగ్యలక్ష్మి నటి నేహా మీననన్‌తో పతీరణ ప్రేమాయణం నడిపిస్తున్నట్లు గత కొంతకాలంగా తమిళ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇటీవల నేహా డ్యాన్స్ వీడియో ఒకటి నెట్టింట వైరల్‌గా మారింది. ఆ వీడియోను నెటిజన్లు బాగా ట్రోల్ చేశారు. ఈ సమయంలోనే పతిరణతో నెహా మీనన్ డేటింగ్ చేస్తుందని, ఈ ఇద్దరూ తరుచూ కలుసుకుంటున్నారని కొందరు అభిమానులు కామెంట్ చేశారు. దాంతో వీరి ప్రేమాయణం వార్తలు మరోసారి వార్తల్లో నిలిచాయి. అయితే ఈ వార్తలను నేహా మీనన్ ఖండించింది. తాను ఎవరితోనూ డేటింగ్ చేయడం లేదని స్పష్టం చేసింది. తన వ్యక్తిగత జీవితం గురించి తప్పుడు వార్తలు రాయవద్దని పేర్కొంది. తాను ఏ క్రికెటర్, హీరోతో రిలేషన్‌లో లేనని స్పష్టం చేసింది. అయినా అభిమానులు నమ్మడం లేదు. పతీరణతో డేటింగ్ చేస్తుందని, ఐపీఎల్ 2025 సీజన్‌లో పతీరణ కోసం నేహా చెపాక్ స్టేడియానికి వస్తుందని కామెంట్ చేస్తున్నారు. ఇప్పటి వరకు 20 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన మతీష పతీరణ 34 వికెట్లు పడగొట్టాడు. 2023 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఆ సీజన్‌లో 12 మ్యాచ్‌లు ఆడిన మతీష పతీరణ 19 వికెట్లు పడగొట్టాడు. గత సీజన్‌లో 6 మ్యాచ్‌లే ఆడిన పతీరణ.. గాయంతో టోర్నీ మధ్యలోనే తప్పుకున్నాడు. అతని గైర్హాజరీ చెన్నై విజయవకాశాలను దెబ్బతీసింది. జట్టులో కీలక ఆటగాడిగా మారిన పతీరణను ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు చెన్నై సూపర్ కింగ్స్ రూ. 13 కోట్ల భారీ ధరకు రిటైన్ చేసుకుంది.

## ఛాంపియన్స్ ట్రోఫీతో పాక్‌కు తీవ్ర నష్టం

### దాదాపు రూ. 740 కోట్లు నష్టపోయిన బోర్డు

2025 ఛాంపియన్స్ ట్రోఫీ వల్ల పాకిస్థాన్?కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఈ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చిన పాక్? ఆర్థికంగా భారీగా నష్టపోయినట్లు తెలుస్తోంది. టోర్నమెంట్ నిర్వాహణతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు దాదాపు రూ. 740 కోట్లు నష్టపోయినట్లు కథనాలు వస్తున్నాయి. దీంతో నష్టాన్ని పూడ్చుకోవడానికి బోర్డు సతమతమవుతోంది. ఆటగాళ్ల ఫీజులు తగ్గించే ఆలోచన చేస్తున్నట్లు అక్కడి మీడియా పేర్కొంది. దాదాపు 29 ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నమెంట్? ఆతిథ్య హక్కులు దక్కించుకున్న పాకిస్థాన్ స్టేడియాల రెనొవేషన్ పనులపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే 58 మిలియన్ డాలర్లను రావల్పిండి, లాహెూర్, కరాచీ స్టేడియాల ఆధునీకరణ పనుల కోసం వెచ్చించింది. ఇక ఈవెంట్ సన్నాహాల కోసం మరో 40 మిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. అంటే దాదాపు 98 మిలియన్ డాలర్ల ఖర్చు అయ్యింది! అయితే హెూస్టింగ్ ఫీజు కింద పీసీబీకి 6 మిలియన్ డాలర్లే అందినట్లు తెలుస్తోంది. మరోవైపు టికెట్ విక్రయాలు, స్పాన్సర్?షిప్?లు కూడా అంతంత మాత్రంగానే వచ్చాయి. దీంతో పీసీబీకి దాదాపు 85 మిలియన్ డాలర్లు నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఇది పీసీబీకి కోలుకోలేని దెబ్బ అనే చెప్పుకోవాలి. పీసీబీ ఇంతటి భారీ నష్టాన్ని పూడ్చుకునే ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే ఆటగాళ్ల ఫీజుల్లో కోత విధించాలని డిసైడ్ అయ్యిందట. ఆటగాళ్ల మ్యాచ్ ఫీజును రూ.40 వేల నుంచి రూ.10 వేలకు పీసీబీ ఎలాంటి అధికారిక సమాచారం లేకుండా తగ్గించినట్లు అక్కడి మీడియా పేర్కొంది.


## నేను ఎదుర్కొన్న కఠినమైన బౌలర్ బుమ్రా

### మూడు ఫార్మాట్లలో అతనే అత్యుత్తమం

### బుమ్రాపై విరాట్ కోహ్లీ ప్రశంసల జల్లు



టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాపై స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రశంసల జల్లు కురిపించాడు. జస్ప్రీత్ బుమ్రా వరల్డ్ బెస్ట్ బౌలర్ అని కొనియాడాడు. క్రికెట్ కెరీర్‌లోనే తాను ఎదుర్కొన్న కఠినమైన బౌలర్ జస్ప్రీత్ బుమ్రా అని తెలిపాడు. అతన్ని ఎదుర్కోవడం సరదాగా ఉంటుందని చెప్పాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఆర్‌సీబీ నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న విరాట్ కోహ్లీ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'నేను ఎదుర్కొన్న అత్యంత కఠినమైన బౌలర్ జస్ప్రీత్ బుమ్రా. మూడు ఫార్మాట్లలో అతనే అత్యుత్తమ బౌలర్. ఐపీఎల్‌లో అతను కొన్నిసార్లు నన్ను ఔట్ చేశాడు. మరికొన్నిసార్లు నేను అతనిపై పే చేయి సాధించాను. అతన్ని నేను ఎదుర్కొన్న ప్రతీసారి చాలా సరదాగా ఉంటుంది. ఎందుకంటే నెట్స్‌లో కూడా మేం మ్యాచ్ ఆడుతున్నట్లే తలపడుతాం. ఐపీఎల్ తరహా ఇంటెన్సిటీని చూపిస్తాం. అతనికి నన్ను ఎలా ఔట్ చేయాలో తెలుసు. నేను ఔటవ్వకుండా ఉండేందుకు ప్రయత్నిస్తాను. అతని బౌలింగ్‌ను నేను బాగా ఆస్వాదిస్తాను. అలాగే కఠినంగా భావిస్తాను.'అని విరాట్ కోహ్లీ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్‌లో జస్ప్రీత్ బుమ్రాను విరాట్ కోహ్లీ 16 సార్లు ఎదుర్కొని ఐదు సార్లు ఔట్ చేశాడు. కోహ్లీ మాత్రం 147.36 స్ట్రైక్ రేట్‌తో 140 పరుగులు చేశాడు. ఐపీఎల్ 2025 సీజన్‌కు మార్చి 22న తెరలేవనుంది. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) తలపడనున్నాయి. ఐపీఎల్ 2025 ఆరంభ మ్యాచ్‌లకు బుమ్రా దూరం కానున్నాడు. ప్రస్తుతం అతను వెన్ను నొప్పితో బాధపడుతున్నాడు. బీసీసీఐ మెడికల్ టీమ్ అతని ఫిట్‌నెస్‌పై క్లీన్ ఛీట్ ఇవ్వలేదు. దాంతోనే బుమ్రా ఆరంభ మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. ఏప్రిల్‌లో ముంబై ఇండియన్స్‌తో బుమ్రా కలవనున్నాడు. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆఖరి టెస్ట్‌లో బుమ్రా వెన్ను గాయానికి గురైన విషయం తెలిసిందే.



## క్లాసెన్, నికోలస్ పూరన్ బలమైన బ్యాటర్లు

### ఇద్దరు భారీ సిక్స్ లు బాదుతారు

### స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్

గత కొన్ని రోజులుగా వార్తల్లో తెగ చర్చనీయాంశమవుతోన్న టీమిండియా సీనియర్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ మరోసారి వార్తల్లో నిలిచాడు. రీసెంట్ గా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ లో కొత్త గర్ల్ ఫ్రెండ్‌తో (రూమర్) కలిసి మైదానంలో సందడి చేసిన అతడు.. తాజాగా ఐపీఎల్ 2025 సీజన్ కోసం ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఈ క్రమంలోనే తాజాగా.. తనకు సవాల్ విసిరే బ్యాటర్లు ఎవరో పేర్లు తెలిపాడు. వారిలో కోహ్లీ, రోహిత్ లేకపోవడం గమనార్హం.చాహల్.. ఈసారి పంజాబ్ కింగ్స్ తరపున ఐపీఎల్ 2025 బరిలోకి దిగబోతున్నాడు. రూ.18 కోట్లు పెట్టి మరీ అతడని పంజాబ్ కింగ్స్ సొంతం చేసుకుంది. ఈ జట్టుకు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. అయితే తాజాగా ఓ చిట్ చాట్‌లో పాల్గొన్న చాహల్.. సన్ రైజర్స్ హైదరాబాద్ హెన్రిచ్ క్లాసెన్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ నికోలస్ పూరన్ బలమైన బ్యాటర్లు అని చెప్పాడు. వారు భారీ సిక్స్ లు బాదుతారని పేర్కొన్నాడు."నాకు టఫెస్ట్ బ్యాటర్లు ఇద్దరు. ఒకరు హెన్రిచ్ క్లాసెన్. ఇంకొకడు నికోలస్ పూరన్. వాళ్లకు చాలా శక్తి ఉంది. బంతులను బలంగా బాదుతారు. ఎడ్జెస్ లోనూ సిక్స్ లు బాదుతారు. వాళ్లకు బౌలింగ్ వేయడం సవాల్ గా ఉంటుంది. అలానే వాళ్లపై నేను కూడా సిక్స్ లు బాదాను. బానే రాణించాను. అయితే నేను బౌలింగ్ చేసేటప్పుడు ప్రత్యర్థి ఫేమ్ చూడను. స్టార్ బ్యాటర్లా లేదా చిన్న బ్యాటర్లా అనేది చూడను. ఎందుకంటే వాళ్ల ఫేమ్ చూస్తే మనపై ఒత్తిడి పెరుగుతుంది. నా దగ్గర బంతి ఉంది, వాళ్ల దగ్గర బ్యాట్ ఉంది అంతే. నేను యుద్ధంలో గెలవాలి అంతే. నేను 6.5 అడుగుల ఎత్తు ఉండకపోవచ్చు. వెడల్పైన ఛాతీ లేకపోవచ్చు. నా మెదడే నా బలం. నేను దానిపైనే మాత్రం ఫోకస్ చేస్తాను." అని చెప్పుకొచ్చాడు. అలానే ఈ ఐపీఎల్ కొత్త సీజన్‌లో కొత్త అవతారం ఎత్తేందుకు తాను సిద్ధమంటూ చాహల్ ఇటీవలే ఓ వీడియోలో చెప్పాడు. అవకాశం ఇస్తే ఓపెనర్ గా రాణిస్తానని అన్నాడు. పంజాబ్ కింగ్స్ ఈ సీజన్ లో తన తొలి మ్యాచ్ ను మార్చి 25న అహ్మదాబాద్ స్టేడియం వేదికగా గుజరాత్ టైటాన్స్ తో తలపడనుంది.

## ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ ధోనీ

### పంజాబ్ కింగ్స్ హిట్టర్ శశాంక్ సింగ్

టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై పంజాబ్ కింగ్స్ హిట్టర్ శశాంక్ సింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ మహేంద్ర సింగ్ ధోనీ అని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శశాంక్ సింగ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ధోనీని తొలిసారి కలిసినప్పుడు తనను గుర్తుపట్టాడని తెలిపాడు. 'ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ ధోనీ. ఆయనో దిగ్గజం. ధోనీని నేను తొలిసారి కలిసినప్పుడు ఆయన నన్ను గుర్తు పట్టారు. అది నాకు చాలా పెద్ద విషయం. ఎందుకంటే ధోనీలాంటి దిగ్గజ ఆటగాడికి మన పేరు తెలియడం కంటే మించిన గొప్ప విషయం ఏం ఉంటుంది. ఆయన నాకు కొన్ని సలహాలు ఇచ్చారు. అవి నాకు బాగా ఉపయోగపడ్డాయి.' అని శశాంక్ సింగ్ తెలిపాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తనకు ఇష్టమని, అతని సారథ్యంలో ఆడటం తన కలని చెప్పాడు. 'ప్రతీ ఒక్కరు రోహిత్ శర్మ కెప్టెన్సీ గురించి సానుకూలంగా చెప్తారు. అతను ఆటగాళ్లకు అండగా ఉంటాడు. వారికి చాలా అవకాశాలు ఇస్తాడు. అతను చాలా తెలివైన కెప్టెన్. అతని ఫీల్డ్ సెటప్ చాలా ఫన్నీగా ఉంటుంది. నేను ఎవరి కెప్టెన్సీలోనైనా ఆడాలనుకుంటే అది రోహిత్ శర్మనే. అతను బోంబేకు చెందినవాడు. ఇప్పటికే అతనితో కలిసి ఒకసారి బ్యాటింగ్ చేసే అవకాశం దక్కింది. అప్పుడు ఆయన కెప్టెన్ కాదు. అతని సారథ్యంలో ఆడాలని ఉంది. అదే నా కోరిక'అని శశాంక్ సింగ్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో శశాంక్ సింగ్ పంజాబ్ కింగ్స్ తరపున బరిలోకి దిగనున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్లలో శశాంక్ సింగ్ సంచలన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. దాంతో అతన్ని పంజాబ్ కింగ్స్ రూ. 5 కోట్లకు తీసుకుంది.



# వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

ధర్మారం, మార్చి 17(ది క్రైమ్ న్యూస్): ధర్మారం మండల కేంద్రంలో శివ భక్త మార్కండేయ స్వామివారి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయ కమిటీ చైర్మన్ వొడ్నాల శంకరయ్య ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది.ధర్మారం తహశీల్దార్ ఎండీ వకీల్ కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్త జనం.. శివపార్వతుల కళ్యాణాన్ని ఆసక్తిగా తిలకించారు. అనంతరం ధర్మారం పట్టణంలో సాయంత్రం స్వామివారి ఊరేగింపు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల తహసిల్దార్, ధర్మారం ఆర్ఐ వరలక్ష్మి,పెద్దపల్లి జిల్లా కుల సంఘల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, పద్మశాలి కుల బంధువులు,స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓబులాపురం మైనింగ్ కేసు

## బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్‌ను కొట్టివేత

హైదరాబాద్ : ఓబులాపురం మైనింగ్ కేసులో బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ప్రస్తుతం ఈ కేసు సీబీఐ కోర్టులో విచారణ దశలో ఉన్నందున పిటిషన్‌పై విచారణ చేపట్టలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఓబులాపురం అక్రమ మైనింగ్‌పై 2009లో సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ కేసులో గాలి జనార్ధన్‌రెడ్డి, బీవీ శ్రీనివాస్‌రెడ్డి సహా పలువురిని అరెస్ట్ చేయగా.. ప్రస్తుతం వారు బెయిల్‌పై ఉన్నారు. ఈ కేసులో భాగంగా ఓబులాపురం గనులను పరిశీలించిన సర్వే విభాగం అధికారి అక్రమాలు చోటు- చేసుకున్నట్లు- నివేదిక ఇచ్చారు. గతేడాది జనవరిలో సీబీఐ కోర్టులో సర్వే విభాగం అధికారిని క్రాస్ ఎగ్జామినేషన్ కూడా చేశారు. అయితే, ఆ అధికారి తప్పుడు సమాచారం ఇచ్చారని ఆర్నెళ్ల తర్వాత సీబీఐ కోర్టులో బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఆయన్ను మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్‌ను సీబీఐ కోర్టు కొట్టివేసింది. సీబీఐ కోర్టు ఉత్తర్వులను ఆయన హైకోర్టులో సవాల్ చేశారు. దీనిపై స్పందించిన ధర్మాసనం.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ కోర్టు ఓఎంసీ కేసును వేగంగా విచారిస్తోందని తెలిపింది. ఈ దశలో సాక్షిని మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు అవకాశం ఇవ్వలేమని స్పష్టం చేసింది. బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్‌లో సరైన కారణాలు కూడా పేర్కొనలేదని తెలిపింది.

# ఓయూ కోర్సుల వన్‌టైమ్ ఛాన్స్ పరీక్షలు ఖరారు

హైదరాబాద్ : ఉస్మానియా యూనివర్సిటీ- పరిధిలోని పీజీ కోర్సుల వన్ టైం ఛాన్స్ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ తదితర కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ వన్ -టైం ఛాన్స్ బ్యాక్ లాగ్ పరీక్షలను ఈనెల 18వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు- ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ లో చూసుకోవాలని సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీ- పరిధిలోని ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు- ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ఆగస్టులో జరిగిన ఐదేళ్ల ఇంటిగ్రే-టె-డ్ ఎంబీఏ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్ లాక్ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు- చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ లో చూసుకోవాలని సూచించారు.

# అన్నధాతల కష్టాలు, కన్నీళ్లను ప్రజలకు తెలుపుతూ మహాపాదయాత్ర



**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**

పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : మహా పాదయాత్ర అన్నధాతల కష్టాలను, కన్నీళ్లను ప్రజలకు వివరించుకుంటూ ముందుకు సాగుతుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఎండిన గోదావరితో రైతన్నల కన్నీళ్లు, కష్టాలను చూసి చలించిపోయిన కేసీఆర్, కాళేశ్వరం ప్రాజెక్టులో కన్నీళ్లను తుడిస్తే,అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్‌పై అక్కసుతో కాళేశ్వరం కూలిందని నెపం మోపి నీటిని దిగువకు వదిలి తెలంగాణను ఎండబెట్టిందని విమర్శించారు. కాళేశ్వరం అంటే ఏదో ఒక చిన్న ఆనకట్ట కాదని, కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మూడు బరాజ్‌లు, 15రిజర్వాయర్లు, 19సబ్ స్టేషన్లు, 21పంపు హౌస్లు, 200 కిలో మీటర్ల సొరంగాలు, 1530కిలో మీటర్ల గ్రావిటీ కెనాళ్లు, 98కిలో మీటర్ల ప్రెజర్ మెంట్స్?, 141టీఎంసీల కెపాసిటీ ఉన్న 530మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం, 240టీఎంసీల ఉపయోగంతో కాళేశ్వరం ప్రాజెక్టును గొప్పగా నిర్మించారని అన్నారు. కాళేశ్వరం ఎండబెట్టడం వల్లే తెలంగాణలో రైతన్నల పంట పొలాలు ఎండుతున్నాయని ప్రజలకు వివరించే విధంగా ఈ 180కిలో మీటర్ల యాత్ర సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, తెలంగాణ ఉద్యమకారుడు బొడ్డు రవీందర్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాపిల్ తినేటప్పుడు ఈ ఆహారాలు ఎట్టి పరిస్థితిలో తినొద్దు..

## తిన్నారో డేంజర్‌లో పడ్డట్లే!



రోజుకో యాపిల్ తింటే డాక్టర్‌కు దూరంగా ఉండొచ్చని పెద్దలు ఊరికే చెప్పలేదు. యాపిల్‌లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ యాపిల్‌లో మెండుగా లభిస్తాయి. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే యాపిల్‌ను చాలామంది ఇష్టంగా తింటారు. అయితే, యాపిల్‌ను తినే విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా, కొన్ని రకాల ఆహారాలతో కలిపి యాపిల్‌ను తినడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. అవేంటో తెలుసుకుందాం రండి. పాల ఉత్పత్తులు యాపిల్‌తో పాటు పాలు, పెరుగు, చీజ్ వంటి పాల ఉత్పత్తులను తినడం అంత మంచిది కాదు. యాపిల్స్‌లో ఉండే ఆమ్లాలు, పాల ఉత్పత్తుల్లో ఉండే ప్రోటీన్లు కలిసి జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తాయి. దీనివల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా, యాపిల్స్‌తో పాటు పాలు తాగడం వల్ల వికారం, వాంతులు కూడా కలుగుతాయని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి, యాపిల్ తిన్న వెంటనే పాల ఉత్పత్తులు తీసుకోకపోవడం ఉత్తమం. రామ్ చరణ్ 'గేమ్ చేంజర్' కంటే ఇదే బాగుంది.. తమన్ షాకింగ్ కామెంట్స్ కొన్ని రకాల కూరగాయలు: యాపిల్‌తో పాటు కొన్ని రకాల కూరగాయలు కూడా తినకూడదు. ముఖ్యంగా, క్యాబేజీ, బ్రోకలీ, కాలీఫ్లవర్ వంటి క్రూసిఫెరస్ కూరగాయలను యాపిల్‌తో కలిపి తినడం వల్ల గ్యాస్ సమస్యలు వస్తాయి. ఈ కూరగాయలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. యాపిల్స్‌తో కలిపి తిన్నప్పుడు జీర్ణక్రియ మరింత నెమ్మదిస్తుంది. ఫలితంగా కడుపులో అసౌకర్యం కలుగుతుంది. అధిక ప్రోటీన్ ఆహారాలు: మాంసం, చేపలు, గుడ్లు వంటి అధిక ప్రోటీన్ ఆహారాలను యాపిల్‌తో కలిపి తినడం కూడా మంచిది కాదు. ప్రోటీన్లు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి. యాపిల్స్ త్వరగా జీర్ణమయ్యే పండు. ఈ రెండింటినీ ఒకేసారి తినడం వల్ల జీర్ణక్రియలో గందరగోళం ఏర్పడుతుంది. దీనివల్ల పోషకాలు సరిగ్గా శోషించబడవు. అంతేకాకుండా, కడుపులో బరువుగా అనిపించడం, మలబద్ధకం వంటి సమస్యలు కూడా వస్తాయి. %ాశీషవతీవస దీఎ% పుల్లని పండ్లు: యాపిల్‌తో పాటు పుల్లని పండ్లను కలిపి తినడం కూడా అంత మంచిది కాదు. నారింజ, నిమ్మ, ద్రాక్ష వంటి పుల్లని పండ్లను యాపిల్‌తో కలిపి తినడం వల్ల ఎసిడిటీ సమస్యలు వస్తాయి. ఈ పండ్లలో ఉండే ఆమ్లాలు ఒకదానితో ఒకటి కలిసి కడుపులో మంటను కలిగిస్తాయి. ముఖ్యంగా, ఎసిడిటీ సమస్య ఉన్నవారు ఈ కాంబినేషన్‌కు దూరంగా ఉండటం మంచిది. %=వశీఎఎవఅనవస ఖీశీతీ˜శీబ% "మొలల వ్యాధికి గుడ్ బై.. రోజూ ఈ దివ్యౌషధం తీసుకుంటే ఉపశమనం!" ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాలు: ఇక ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాల గురించి చెప్పనక్కర్లేదు. వీటిని యాపిల్‌తో కలిపి తినడం ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు. ప్రాసెస్ చేసిన ఆహారాల్లో పోషకాలు తక్కువగా, అనారోగ్యకరమైన కొవ్వులు, ఉప్పు, చక్కెర ఎక్కువగా ఉంటాయి. చక్కెర పానీయాలలో కేలరీలు ఎక్కువ కానీ పోషకాలు శూన్యం. వీటిని యాపిల్‌తో కలిపి తినడం వల్ల యాపిల్‌లోని పోషకాలు కూడా శరీరానికి సరిగ్గా అందవు. అంతేకాకుండా, బరువు పెరగడం, ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం కూడా ఉంది. ఆహారాల కలయిక వెనుక శాస్త్రం: ఆయుర్వేదం వంటి సంప్రదాయ వైద్య విధానాలలో ఆహారాల కలయికకు చాలా ప్రాముఖ్యత ఉంది. కొన్ని రకాల ఆహారాలను కలిపి తినడం వల్ల జీర్ణక్రియ సక్రమంగా జరగదని, పోషకాలు సరిగ్గా అందవని వారు నమ్ముతారు. అయితే, ఆధునిక శాస్త్రం ఈ ఆహారాల కలయిక సిద్ధాంతాన్ని పూర్తిగా సమర్థించదు. కానీ, కొన్ని ఆహారాల కలయిక వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయని మాత్రం అంగీకరిస్తుంది. అయితే ఇవి సాధారణ సూచనలు మాత్రమే. ఒక్కొక్కరి శరీరం ఒక్కోలా స్పందిస్తుంది. కొన్ని ఆహారాలు కొందరికి పడకపోవచ్చు, మరికొందరికి ఎలాంటి సమస్యలు ఉండకపోవచ్చు. మీకు ఏ ఆహారాలు పడవు, ఏవి పడతాయి అనేది మీ శరీరాన్ని గమనించి తెలుసుకోవడం ముఖ్యం. ఒకవేళ మీకు ఏదైనా ఆహారం తిన్న తర్వాత సమస్యలు వస్తున్నాయనిపిస్తే, వెంటనే వైద్య నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం.

# నీ గురించి ఇదే చివరి పత్రికా సమావేశం

**పాత్రికేయుల ముందే చర్చకురా ఇగ...!:**

**కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి**




తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీలోని నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి మాట్లాడుతూ......అరుంధతి కళ్యాణ మండపంపై అనవసర ఆరోపణలు రసమయి చేస్తున్నాడని సరైన ఆధారాలుంటే నిరూపించాలన్నారు.నువ్వు పేదోనివే నీ కొడుకు పెళ్ళి అరుందతిలో చేయకుండా 50లక్షలు ఖర్చుచేసి సిద్దిపేటలో ఎందుకు చేశావని రసమయిని ప్రశ్నించారు. కళ్యాణ మండప సిబ్బంది తమ ఖర్చుల నిమిత్తం పెళ్ళివారి వద్ద డబ్బులు తీసుకుంటున్నారే తప్ప ఏ నాయకుడు వేలకు వేలు డబ్బులు తీసుకోవడంలేదని ఆధారాలుంటే చూపెట్టాలికానీ కాంగ్రెస్ నాయకులపై అనవసర నిందలు వేయడం మంచిది కాదని రసమయిని హెచ్చరించారు.పత్రికా సమావేశాల్లో పదేండ్లు ఎమ్మెల్యేగా చేసిన హుందానే రసమయిలో కనబడడం లేదని అసలు ఏం మాట్లాడుతున్నాడో కూడా ఎవలకు అర్థం కావడంలేదని విమర్శించారు.ఎల్ఓసిలు నీమ్స్ లో తప్ప ప్రైవేట్ ఆస్పత్రిలో తీసుకువచ్చినట్టు నిరూపించే సత్తా ఉందా అని రసమయిని ప్రశ్నించారు.రసమయి చేసిన అనేక అక్రమాలను, బాగోతాలను పత్రికా ముఖంగా బయటపెట్టామని కానీ రసమయి వ్యక్తిగతంగా పక్కన ఉన్న నాయకులతో అనవసరంగా తిట్టిస్తున్నాడని ఇది మానుకోవాలని హెచ్చరించారు.దమ్ముంటే ఏ అంశంపై మాట్లాడుతావో పక్కా అదారాలతో చర్చకు రావాలని ఏ అంశం పైనైనా కూడా కాంగ్రెస్ చర్చకు సిద్ధంగా ఉందని నువ్వు రాకున్నా నీ చెంచా నాయకులను పంపించినా చాలని అంతేగాని అనవసర మాటలు మానుకోవాలని సూచించారు.జనాకర్షణ కోసమే ప్రత్రికా సమావేశం పెడుతున్నాడని అర్థమైందని రసమయి గురించి ఇదే ఆఖరి పత్రికా సమావేశమని రసమయిని ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేనందున మేముకూడా సమావేశాల ఉద్దేశం మానుకున్నామని రసమయి చర్చకు సిద్దమైతే పాత్రికేయుల మందే చర్చకు రావాలని అంతే గాని అనవసరంగా మాట్లాడి విలువలు కోల్పోవద్దని హెచ్చరించారు.

# మార్కెట్

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..


దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లోకి ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 341.04 పెరగ్గా.. నిఫ్టీ 111 పాయింట్లకుపైగా పెరిగింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సూచీలు ఫ్లాట్‌గా మొదలయ్యాయి. గ్లోబల్ మార్కెట్‌లో సానుకూల పవనాలతో పాటు ఫైనాన్స్, హెల్త్‌కేర్, ఆటోమొబైల్ షేర్లు రాణించడంతో మార్కెట్లు లాభాల్లో పయనించాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 73,830.03 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది. ఇంట్రాడేలో 73,796.06 పాయింట్లు పతనమైన సెన్సెక్స్.. 74,376.35 పాయింట్ల గరిష్ఠానికి చేరుకుంది. ఇంట్రాడేలో 500 పాయింట్లకుపైగా గరిష్ఠాన్ని తాకింది. నిఫ్టీ 111.55 పాయింట్లు పెరిగి.. 22,508.75 వద్ద ముగిసింది. దాదాపు 1,541 షేర్లు లాభపడగా.. 2,403 షేర్లు పతనమయ్యాయి. రంగాల వారీగా చూస్తే, ఆటో, బ్యాంక్, మెటల్, పవర్, ఫార్మా 0.5 నుంచి 1.5 శాతం పెరిగాయి. రియాలిటీ, మీడియా 0.5 శాతం క్షీణించాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.7 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగిశాయి. నిఫ్టీలో బజాజ్ ఫిన్‌సర్వ్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, ట్రెంట్, యాక్సిస్ బ్యాంక్ అత్యధికంగా లాభపడ్డాయి, బ్రిటానియా, హీరో మోటోకార్ప్, విప్రో, బీపీసీఎల్, ఐటీసీ షేర్లు నష్టపోయాయి.



# ఇండస్ఇండ్ పరిస్థితి మెరుగ్గానే

## డిపాజిటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

## స్పష్టంచేసిన రిజర్వుబ్యాంక్




ముంబై : ప్రైవేట్ రంగ బ్యాం కుల్లో ఒకటైన ఇండస్ఇండ్ బ్యాంక్ లెక్కల్లో వచ్చిన రూ.2,100 కోట్ల తేడాపై రిజర్వు బ్యాంక్ దృష్టి సారించింది. బ్యాంక్ ఆర్థిక పరిస్థితి నిరాశాజనకంగా ఉన్నదని మార్కెట్లో గుప్పుమన్న వార్తలపై సెంట్రల్ బ్యాంక్ స్పందించింది. బ్యాంక్ ఆర్థిక పరిస్థితికి వచ్చిన ఢోకా ఏమీ లేదని, డిపాజిటర్లు, ఖాతాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చింది. ప్రస్తుతం బ్యాంక్‌లో నెలకొన్న పరిస్థితులను సమీక్షించడానికి, అకౌంటింగ్ తప్పిదాలపై వాస్తవ పరిస్థితులను త్వరగా అంచనావేయడానికి ఇప్పటికే బ్యాంక్ ప్రత్యేకంగా ఆడిట్ బృందాన్ని నియమించినట్లు ఆర్బీఐ పేర్కొంది. ఈ ప్రత్యేక ఆడిట్ బృందం ఈ నెల చివర్లో లేదా వచ్చే నెల తొలివారంలో తన నివేదికను సమర్పించనున్నదని పేర్కొంది. ఈ నివేదిక ఆధారంగా బ్యాంక్‌పై చర్యలు తీసుకుంటామని పేర్కొం ది. ప్రస్తుతం ఖాతాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బ్యాంక్ ఆర్థిక మూలాలు దృఢంగా ఉన్నాయని, క్యాపిటల్ అడక్వసీ రేషియో 16.46 శాతంగాను, ప్రొవిజన్ కవరేజ్ రేషియో 70.20 శాతంగా ఉన్నదని పేర్కొంది.

రంగంలోకి ఐసీఏఐ... ఇండస్ఇండ్ బ్యాంక్ ఖాతాల్లో నెలకొన్న అవకతవకలపై నిగ్గు తేల్చడానికి చార్టర్డ్ అకౌంటెంట్ సంఘం ఐసీఏఐ రంగంలోకి దిగింది. రూ.2,100 కోట్ల వరకు లెక్కల్లో వ్యత్యాసంపై ఐసీఏఐ ప్రత్యేక దృష్టి సారించింది. బ్యాంక్ ఆర్థిక రిపోర్టింగ్ బోర్డ్ ఇచ్చిన సమీక్షపై ఐసీఏఐ ప్రత్యేకంగా సమీక్షించి త్వరలో రిజర్వుబ్యాంక్‌కు తన నివేదికను సమర్పించనున్నది. బ్యాంక్‌లో అకౌంటింగ్ స్టాండర్డ్స్, ఆడిటింగ్, కంపెనీల చట్టం-2013 ప్రకారం షెడ్యూల్ 2, 3 పై కూడా ప్రత్యేకంగా చర్చించనున్నది. మరోవైపు, గడిచిన ఫారెక్స్ లావాదేవీలకు సంబంధించి హెడ్జింగ్ ఖర్చుల్ని బ్యాంక్ తక్కువగా అంచనా వేసినట్టు ఓ అంతర్గత సమీక్షలో తేలింది. బ్యాంకులో పాలనాపరమైన లోపాలున్నాయన్న దానిపై కూడా ఐసీఏఐ దృష్టి సారించనున్నది. గత వారం బ్యాంక్ సీఈవో, ఎండీ కత్‌పాలియా పదవీకాలాన్ని మూడేండ్లకు పెంచుతూ ఇండస్ఇండ్ బ్యాంక్ బోర్డు ప్రతిపాదించినా, ఆర్బీఐ మాత్రం ఏడాదికే అనుమతిచ్చింది.

# భారీగా పెరిగిన భారత్ ఫారెక్స్ నిలువలు..

## వెల్లడించిన ఆర్‌బీఐ డేటా..!

భారతదేశ ఫారెక్స్ నిలువలు భారీగా పెరిగాయి. గతవారం ఫారెక్స్ నిల్వలు 15.267 బిలియన్లు పెరిగాయని రిజర్వ్ బ్యాంక్ డేటా పేర్కొంది. దాంతో దేశం మొత్తం విదేశీ మారక ద్రవ్య నిలువలు 653.966 బిలియన్లకు చేరాయి. గత మూడేళ్లలో ఒక వారంలో అత్యధికంగా పెరగడం ఇదే తొలిసారి. దాదాపు నాలుగు నెలలుగా విదేశీ మారక ద్రవ్య నిల్వలు తగ్గుతూ వస్తున్నాయి. ఇటీవల 11 నెలల కనిష్ఠానికి చేరుకున్నది. ఆ తర్వాత హెచ్చుతగ్గులు నమోదయ్యాయి. గత సంవత్సరం సెప్టెంబర్ మొదటల్లో భారతదేశ విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయి 704.89 బిలియన్ డాలర్లకు చేరాయి. అప్పటి నుంచి ఫారెక్స్ నిలువలు వరుసగా తగ్గుతూ వచ్చాయి. ప్రస్తుతం గరిష్ఠ స్థాయితో పోలిస్తే 7శాతం తక్కువగా ఉన్నాయి. రూపాయి పతనం నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ జోక్యం వల్లే విదేశీ మారక ద్రవ్యం నిలువలు తగ్గడానికి కారణమని భావిస్తున్నారు. యూఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి ఇప్పుడు ఆల్‌టైమ్ కనిష్ఠానికి చేరుకుంది. విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో అతిపెద్ద భాగమైన.. భారతదేశ విదేశీ కరెన్సీ ఆస్తులు (%ఖీజూా%) 557.282 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బీఐ డేటా పేర్కొంది. ఈ డేటా ప్రకారం.. ప్రస్తుతం బంగారు నిల్వలు 74.325 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న నిలువలు దాదాపు 10 నుంచి 11 నెలల అంచనా వేసిన దిగుమతులకు సరిపోతాయని అంచనా. 2023లో భారత్ విదేశీ మారక ద్రవ్య నిల్వలకు దాదాపు 58 బిలియన్లు పెంచగా.. 2022లో 71 బిలియన్లు తగ్గాయి. 2024లో 20 బిలియన్లకుపైగా పెరిగాయి.



# ఉపాధి హామీలో 250కోట్ల మేర అవినీతి

**74కోట్ల అవినీతిని గుర్తించి పట్టుకున్నాం**

**పనులు చేయకున్న చేసినట్లుగా రికార్డులు**

**జగన్ హయాం అవినీతిపై అసెంబ్లీలో ప్రశ్నలు**

**ఆడిట్ జరిపి చర్యలు తీసుకుంటున్నామన్న పవన్**



అమరావతి : జాతీయ ఉపాధి హామీ పథకంపై తాను ప్రత్యేక దృష్టి పెట్టానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. వైసీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతిని గుర్తించామని, రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు తమ దృష్టికి తెచ్చారని చెప్పారు. ఉపాధి హామీ పథకంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని, అవినీతికి పాల్పడ్డ కొంతమందిని సస్పెండ్ చేశామన్నారు. ఉపాధి హామీ కూలీలకు వేతనాల పెంపు అంశం కేంద్రం పరిధిలో ఉంటుందని డిప్యూటీ సీఎం పవన్ చెప్పుకొచ్చారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో అవినీతిపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం సమాధానాలు ఇచ్చారు. 'గత ప్రభుత్వంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో అవినీతి జరిగింది. మేం అధికారంలోకి రాగానే ప్రత్యేక దృష్టి పెట్టాం. ఉపాధి హామీ పథకంలో సోషల్ ఆడిట్ డైరెక్టరే అవినీతికి పాల్పడ్డాడు. అందుకే మేం అధికారంలోకి రాగానే అతడిని పక్కన పెట్టాం. సోషల్ ఆడిట్, విజిలెన్స్ సెల్, క్వాలిటీ కంట్రోల్‌లో కొత్త అధికారులను నియమించాం. ఉపాధి హామీ పథకంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాం. అవినీతికి పాల్పడ్డ కొంతమందిని సస్పెండ్ చేసాము. దుర్వినియోగం అయిన కొంత సొమ్ము రికవరీ చేశాం. ఉపాధి హామీ పథకంపై నేను ప్రత్యేక దృష్టి పెట్టాను' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. 'గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయి. రూ.250 కోట్ల అవినీతి జాతీయ ఉపాధి హామీ పథకంలో జరిగింది. సాక్షాధారాలు లేక కేవలం రూ.74 కోట్లు మాత్రమే రికవరీ అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే రూ.71 లక్షలు రికవరీ చేసాము. సంబంధిత అధికారులపై చర్యలు తీస్కుంటున్నాము. జాతీయ ఉపాధి హామీలో సభ్యులు అడిగినట్టు వెజెస్ పెంచడం అనేది కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీస్కోవాలని పవన్ తెలిపారు. ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు సంబంధించి శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమాధానం ఇచ్చారు. జాతీయ ఉపాధి హామీ రాజకీయ ఉపాధి హామీ పథకం అయ్యిందని సభ్యులు అన్నారని.. అది గత ప్రభుత్వంలో జరిగిందని ఎన్డీఏ ప్రభుత్వంలో కాదని స్పష్టం చేశారు. పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక.. మొదట దృష్టి పెట్టింది ఉపాధి హామీ పథకంలో జరిగిన అవకతవకలపైనే అని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయన్నారు. అయినా కూడా సోషల్ ఆడిట్, విజిలెన్స్ సెల్, క్వాలిటీ కంట్రోల్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరుగకుండా చూడాల్సిన వ్యక్తే అవినీతికి పాల్పడినట్లు గుర్తించి ఆయనను తప్పించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్‌లతో మస్టర్ జాబితాలు సరిగా ఉన్నాయా లేవా అని తనిఖీ చేస్తున్నామన్నారు. 31 మందిపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పనులు చేయకుండానే చేసినట్లు రాసుకున్నారన్నారు. గత అయిదేళ్లుగా ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ను వైసీపీ ఆదాయ మార్గంగా మార్చుకున్నారని బీజేపీ ఎమ్మెల్యే పార్థసారధి ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పనులు మరలా మరలా చూపించి... కూలీలుగా రాని వారిని కూలీలుగా చూపించి డబ్బులు తీసేశారని ఆరోపించారు. ఆదోనిలో ఓ విలేఖరి బంధువులను మస్టర్‌లో రాసి వారికి పనికి రాకుండా బిల్లు చెల్లించారని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఇతర పార్టీల వారికి మస్టర్ ఇవ్వమని చెప్పారన్నారు. రాజకీయ ఉపాధి హమీ పథకమే తప్ప ప్రజలకు ఉపయోగపడే పథకం కాదు అనేలా మార్చేశారన్నారు. 70 రోజులు అయినా కూలీలకు ఎందుకు డబ్బులు పడడం లేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. 77 మంది ఫీల్డ్ అసిస్టెంట్‌ల అవినీతి వివరాలు తమ కార్యాలయానికి పంపాలని కోరుతున్నట్లు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనిసరావు అన్నారు. వీరిపై చర్యలకు ఆదేశించాలని కోరుతున్నామన్నారు.

## మ్యానిఫెస్టోను బైబిల్,భగవద్గీతతో సమానమని చెప్పి విస్మరించారు

**కల్యాణమస్తు స్కీం కింద తులం బంగారం ఎక్కడ..? : ఎమ్మెల్సీ కవిత**

హైదరాబాద్ : పేదింటి ఆడబిడ్డల వివాహానికి కల్యాణమస్తు స్కీం కింద తులం బంగారం ఇస్తామన్న హామీని రేవంత్ రెడ్డి సర్కార్ నిలుపుకోలేకపోయిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఆవరణలోని మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మ్యానిఫెస్టో ఖురాన్, బైబిల్, భగవద్గీతతో సమానం అని రేవంత్ రెడ్డి పలుమార్లు చెప్పారు. అది అబద్ధమని శాసనమండలి సాక్షిగా బయటపడింది. కల్యాణమస్తు పథకం ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని అన్నారు. కల్యాణమస్తు పథకం గురించి మేం అడిగిన ప్రశ్నకు ఆ పథకాన్ని ప్రవేశపెట్టే ఆలోచన లేదని కౌన్సిల్ సాక్షిగా సమాధానం చెప్పారు. ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికల తర్వాత మరో మాట మాట్లాడుతూన్నారు అని కవిత ధ్వజమెత్తారు. మహిళల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కవిత మండిపడ్డారు. ఆడపిల్లలకు అండగా కేసీఆర్ నిలబడ్డారు. తల్లిదండ్రులకు అండగా పాప పుట్టినప్పటి నుండి పెళ్లి అయ్యే వరకు కేసీఆర్ వారికి వెన్నుదన్నుగా నిలిచారు. మహిళ వ్యతిరేక ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలుస్తాడు. నిన్న అసెంబ్లీలో కూడా సీఎం రేవంత్ రెడ్డి మహిళల పట్ల దురుసుగా మాట్లాడారు అది చీకటి రోజుగా భావిస్తున్నామని కవిత పేర్కొన్నారు.

## ఉస్మానియా వర్సిటీకి సురవరం పేరు పెట్టాలి : ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్ : నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరు మార్పును బీజేపీ సభ్యులు వ్యతిరేకించారు. కావాలంటే ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టుకోవాలి అని అధికార కాంగ్రెస్ పక్షానికి సూచించారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును ప్రముఖ కవి, ఉద్యమకారుడు సురవరం ప్రతాప్ రెడ్డిగా మారుస్తూ అసెంబ్లీలో మంత్రి దామోదర రాజనర్సింహ బిల్లు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీకి పేరు మార్చి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకోండి.. కానీ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీకి పేరు మార్చకండి అని సూచించారు. అనంతరం బీజేపీ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు అవివేకమైన చర్య. పొట్టి శ్రీరాములు ఒక ప్రాంతానికి పరిమితమైన నేత కాదు. దళితుల కోసం పోరాటం చేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టాలి. సీఎం చెప్పినట్లు ఏపీలో పొట్టి శ్రీరాములు వర్సిటీ లేదు. పొట్టి శ్రీరాములు పేరుతో దేశంలో ఎక్కడా వర్సిటీ లేదు అని ఎమ్మెల్యే సూర్యనారాయణ పేర్కొన్నారు.

## నాలుగు రోజుల్లో పెరగనున్న ఎండల తీవ్రత

హైదరాబాద్ : రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. చాలాప్రాంతాల్లో 40డిగ్రీల పైబడి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో 4 రోజులు పాటు ఎండల తీవ్రత ఇదే రకంగా కొనసాగనుంది. ముఖ్యంగా మంగళవారాల్లో కొమరం భీం, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అయితే, 21 నుంచి 24 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఓ మాదిరి వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. ఇక, హైదరాబాద్‌లో వచ్చే మూడు రోజుల్లో 38-40 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని తెలిపింది. కాగా, ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ మండలంలో ఆదివారం రాష్ట్రంలోనే అత్యధికంగా 42.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అదే జిల్లా కెరమరిలో 42.3, బెజ్జూరులో 42.1, రెబ్బెనలో 41.9, కౌటాలలో 41.8, తిర్యాణి, పెంచికలపేటలో 41.6, సిర్పూర్(టి), వాంకిడి మండలాల్లో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సిరిసిల్ల, జగిత్యాల, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లోనూ 40 డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## ప్రతిపక్షాలను మాట్లాడనివ్వడం లేదు : అక్బరుద్దీన్ ఓవైసీ

హైదరాబాద్ : ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సభ నిర్వహణపై ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా.. అధికార పక్షానికే ఎక్కువ సమయం కేటాయించడాన్ని ఓవైసీ తప్పుబట్టారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. సభలో మాట్లాడుదామంటే మైక్ ఇవ్వరు.. అధికార పక్షం ఇలా చేయడం మంచిది కాదు. శాసనసభను నడపడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. ప్రశ్నలు కూడా మార్చుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం. ఇది గాంధీ భవన్ కాదు.. అసెంబ్లీ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి.. గాంధీ భవన్‌లా కాదు అని ఎమ్మెల్యే ఓవైసీ సూచించారు.

## హైడ్రా కాంగ్రెస్ ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు

**నోటీసులు ఇచ్చి లావాదేవీలు నడుపుతున్నారు : ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

హైదరాబాద్ : హైడ్రా నోటీసులు ఇచ్చి లావాదేవీలు నడుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫోన్ లిఫ్ట్ చేయడు.. ఆయన దగ్గర నుండి ఎలాంటి రెస్పాన్స్ ఉండదని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేకే స్పందించకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు. మ్యాన్ హట్టన్ ప్రాజెక్టుపై మరోసారి సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేస్తా అని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. ఖాజాగూడలోని కొత్తకుంటలో వంశీరాం బిల్డర్లు నిర్మాణాల విషయంలో ఇటీవల హైడ్రా తీరుపై ఎమ్మెల్యే అనిరుధ్ విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే.

## ముంచుకొస్తున్న వేసవి

**మంచినీటి కోసం ప్రజల ఆందోళన**

కాగజ్‌నగర్ : రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా అన్ని గ్రామాలకు నీటిని అందించాలన్న లక్ష్యంతో కొత్త ఊట బావికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో కొత్త ఊట బావి నిర్మాణంపై ఆశలు ఆవిరైనట్టు పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. వేసవిలో కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో తాగునీటికి ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉంది. రానున్న రోజుల్లో ఎండల తీవ్రత అధికంగా ఉండే అవకాశాలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. ఎండకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు తాగునీటి సమస్య ఏర్పడకుండా ముందస్తుగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. తాగు నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఎండలు పెరుగుతున్నాయి. రానున్న రోజుల్లో తాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంది. అధికారులు ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవాలి. ఏప్రిల్, మే మాసాల్లో పరిస్థితి ఊహించుకుంటే భయంగా ఉందంటున్నారు. ప్రస్తుతం సరఫరా చేస్తున్న వాటర్‌గ్రిడ్‌లో తాగునీటి సమస్యలు తలెత్తితే పరిస్థితి ఏమిటన్న ప్రశ్న ఉత్పన్న మవుతోంది. పెద్దవాగు ట్యాంకు పట్టణానికి పూర్తి స్థాయిలో సరఫరా చేసే అవకాశాలు ఏ కోశాన లేవు. ప్రస్తుతం పెద్దవాగు పూర్తిగా ఇసుకతో నిండిపోయింది. సిల్టు, ఇసుకను తొలగించాలంటే కనీసం రూ.50 లక్షలు మేర అవసరం ఉంటుంది. ఇందుకు అయ్యే నిధులు, తదితర అంశాలపై మున్సిపల్ అధికారులు నివేదికలను రూపొందించారు. కొత్త ఊట బావికి నిధులు రాక పోవటంతో, పెద్దవాగులో ఉన్న ఊట బావికి ఇసుక, సిల్టు తొలగించేందుకు ప్రత్యేక నిధుల కోసం అంతా వేచి చూస్తున్నారు. 2018లో పట్టణంలోని 30 వార్డుల్లో తాగునీటిని సరఫరా చేసేందుకు స్థానిక పెద్దవాగు వద్ద కొత్త ఊట బావి నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించారు. అధికారులు సర్వే చేసి ఈప్రతిపాదనకు రూ.30 కోట్లు అవసరమవు తాయని తేల్చారు. ఈ పనులకు టెండర్లు పిలిచినప్పటికీ సాంకేతిక కారణాలతో వీటిని రద్దు చేశారు. కొత్త ఊట బావి నిర్మిస్తే కాగజ్‌నగర్‌లోని అన్ని వార్డులకు సరిపడా నీటిని అందించే అవకాశాలున్నాయి. కాగజ్‌నగర్ పట్టణానికి నీటి సరఫరా కోసం స్థానిక పెద్దవాగులోని ఊట బావి నుంచి కొన్ని సంవత్సరాలుగా పైపులైన్ ద్వారా సరఫరా చేస్తున్నారు.

## అధ్వానంగా ఎస్సారెస్పీ కాలువలు

కరీంనగర్ : కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఉన్న ఎస్సారెస్పీ కాలువలు అధ్వానంగా మారాయి. కాలువల మరమ్మతులు చేయకపోవడంతో పిచ్చి మొక్కలు నిండి ఉన్నాయి. కొత్త జిల్లాలు ఏర్పాటైన తరువాత టేలాండ్ ప్రాంతాలకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో సంబంధిత ఎస్సారెస్పీ అధికారుల పర్యవేక్షణలో ఉపాధిహామీ పథకం ద్వారా కాలువలన్నింటిని మరమ్మతులు చేయించారు. దీంతో మండలంలో ఉన్న ఎస్సారెస్పీ కాలువల్లో పేరుకుపోయిన పిచ్చిమొక్కలు, చెత్తను తొలగించడంతో ఎస్సారెస్పీ నీరు చివరి ప్రాంతాలకు చేరింది. తరువాత ఈ కాలువల గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యారు. దీంతో మళ్లీ ఈ కాలువలు పిచ్చిమొక్కలు, చెత్తాచెదారంతో నిండి పోయింది. అక్కడక్కడ కాలువల్లో సీసీ కూడా పోయింది. దీంతో కాలువ నీరు చివరి ప్రాంతాలకు అందకపోవడంతో రైతులు బావులను ఆశ్రయిస్తున్నారు. గతంలో ఎన్నోసార్లు సంబంధిత కాంట్రాక్టర్లు నామమాత్రపు పనులు చేసి చేతులు దులుపుకున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు సీఎం చంద్రబాబు కాలువల చుట్టు సీసీ చేశారని అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎవరూ వీటిని పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ కాలువల్లో పెరిగిన చెత్తను తొలగించి మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు.

## ఎడాపెడా విద్యుత్ కోతలు..

**ఆందోళనలో అన్నదాతలు**

కామారెడ్డి : చిన్నపాటి మరమత్తులకే గంటల తరబడి విద్యుత్ సరఫరాను నిలిపివేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెప్పుకొస్తున్నప్పటికీ జిల్లాలో మాత్రం విద్యుత్‌శాఖ అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనే వాదన అన్నదాతల నుంచి వినిపిస్తుంది. ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇస్తుందనే భరోసాతో ఈ యాసంగి లో జిల్లాలో 2 లక్షల ఎకరాల వరకు రైతులు పంటలను సాగు చేశారు. విద్యుత్ కోతలను విధిస్తుండ డంతో పంటలు ఎండు ముఖం పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయరంగానికే కాకుండా గృహ అవసరా లకుసైతం నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు,గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ జిల్లా విద్యుత్‌శాఖ మాత్రం ఆ స్థాయి విద్యుత్‌ను సరఫరా చేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి. జిల్లాలో విచ్చలవిడి గా అప్రకటిత కరెంట్ కోతలను సంబంధిత శాఖధికారులు విధిస్తూ అన్ని వర్గాల ప్రజల ను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వ్యవ సాయరంగానికి సైతం విద్యుత్ కోతలు తప్ప డం లేదని రైతులు మండిపడుతున్నారు. వి ద్యుత్‌శాఖలో అధికారులు, సిబ్బంది మధ్య స మన్వయలోపం, మరమతుల్లో టెక్నికల్ అవ గాహన లేకపోవడమే కారణమని ఆ శాఖలో ని కొందరు చెప్పుకురావడం గమనార్హం. ఏ కంగా అధికారుల, ప్రజాప్రతినిధుల సమీక్షా సమావేశంల్లోనూ విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు వస్తున్న సంబంధిత శాఖధికా రుల్లో మాత్రం చలనం లేదంటు మంత్రులు, ఎమ్మెల్యేలు మండిపడుతున్నప్పటికీ ఆ శాఖ అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదు. జిల్లాలో రోజువారీగా విద్యుత్ వినియోగం ప్రస్తుతం గరిష్టంగా 5న్నర మిలియన్ల యూనిట్లుగా ఉంది. డిమాండ్ ఎక్కువగా ఉండడంతో విద్యుత్ వినియోగం పెరుగు తుందని, విద్యుత్ వినియోగం పెరగడంతో సబ్‌స్టేషన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ అధికంగా పడటంతో మరమతులు అవుతున్నాయి. ఇదే కారణంగా భావిస్తూ విద్యుత్‌శాఖ అ ధికారులు మరమతుల పేరిట సంబంధిత ఏరియానే కాకుండా ఆ ప్రాంతం మొత్తం ఇష్టానుసరంగా విద్యుత్ సరఫరాను నిలిపి వేయడం ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. వేసవి, వర్షకాలం వచ్చాయంటే చాలు విద్యుత్‌శాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవరిస్తూ ఇష్టారాజ్యంగా విధిస్తున్నారని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. కామారెడ్డి పట్టణంలో అధికారులు సమయం, సందర్భం లేకుండా పవర్‌ను కట్ చేయడంపై పట్టణ వాసులు ఇబ్బందులు పడుతుండటంతో తీవ్రంగా మండిపడుతున్నారు. జిల్లాలో ఎక్కడైనా మరమతులు చేయాలన్నా, విద్యుత్ కొత్తలైన్ వేయాలన్నా, టాన్స్ ఫార్మర్లు బిగించాలన్నా ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాను నిలిపివేసే ముందురోజు ప్రకటనలు చేయాల్సి ఉంటుంది. కానీ జిల్లా విద్యుత్‌శాఖ అధికారులు మాత్రం ఎలాంటి ముందస్తు ప్రకటనలు చేయ కుండానే ఇష్టానుసారంగా విద్యుత్ కోతలను విధిస్తుండడంపై అన్ని వర్గాల ప్రజలు మండిపడుతున్నారు.

## రాజాసింగ్ కామెంట్స్ ఎందుకు ఖండించడం లేదు

**రాజాసింగ్‌ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా : చిట్‌చాట్‌లో కేటీఆర్**

హైదరాబాద్ : బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన కామెంట్స్‌ను ఎందుకు ఖండించడం లేదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అడిగారు. రాజాసింగ్‌ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. అసెంబ్లీలో మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్ చేసిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి పంపే మూటల లెక్కలు చెప్తున్నాడు. మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్‌కు డబ్బులు పంపే పనిలో రేవంత్ బిజీగా ఉన్నాడు. సోషల్ మీడియా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యవస్థ.. అమెరికాలో ఉన్నవాడు కామెంట్ పెడితే.. ఎలా శిక్షిస్తారు? రేవంత్ చెప్పాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఎక్కడెక్కడ గోడలు దూకుతాడో మాకు తెలవదా? సాగర్ సొసైటీలో ఎంత సమయం గడిపేవాడో కూడా తెలుసు. ఇప్పటికీ సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ.. ఉదయ 5 గంటలకు మైహోం బూజాకు రేవంత్ రెడ్డి వెళ్తున్నాడు.

## అద్దెలు చెల్లించలేక అంగన్‌వాడీల అవస్థలు

ఖమ్మం : అంగన్‌వాడీ కేంద్రాల అద్దె చెల్లింపులు ప్రహసనంగా మారింది. ప్రభుత్వం ప్రతినెలా అద్దె చెల్లింపు సొమ్మును టీచర్లకు చెల్లించడం లేదు. దీంతో టీచర్లు అద్దె చెల్లించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తీసుకున్న భవనాలలో గదుల సంఖ్యను బట్టి ప్రభుత్వం అద్దెను చెల్లిస్తుంది. ప్రభుత్వం ఇచ్చే అరకొర అద్దెకు గ్రామాలలో ఎక్కడా భవనాలు దొరికే పరిస్థితి లేదు. దీంతో అంగన్‌వాడీ టీచర్లు సొంతంగా చెల్లించాల్సి వస్తోంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఇచ్చే అద్దె గిట్టుబాటు కాక గృహ యజమానులు భవనాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. దీంతో కేంద్రాలను నిర్వహించాల్సిన బాధ్యత టీచర్లపై ఉండడంతో తమ సొంత సొమ్మును కొంత కలిపి యజమానులకు అద్దె రూపంలో చెల్లిస్తుండడం గమనార్హం. ఇదిలా ఉండగా సెప్టెంబర్ నుంచి ప్రభుత్వం అద్దె బిల్లులను చెల్లించడం లేదు. దీంతో యజమానులు భవనాలను ఖాళీ చేయాలని టీచర్లపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నారు. దీనిని తట్టుకోలేక కొంతమంది అంగన్‌వాడీ టీచర్లు అప్పు చేసి మరీ చెల్లిస్తున్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేసి తమ ఇబ్బందులను తొలిగించాలని, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహణకు శాశ్వత భవనాలను నిర్మించాలని అంగన్‌వాడీ టీచర్లు కోరుతున్నారు. అద్దె భవనాలు కావడంతో అంగన్‌వాడీ కేంద్రాలు జిల్లాలో మౌలిక వసతులు లేక నిరుపయోగమవుతున్నాయి. సొంత భవనాలు లేక ఏళ్ల తరబడి అద్దె భవనాల్లోనే కాలం వెల్లదీస్తున్నాయి. సొంత భవనాలు గల అంగన్‌వాడీ కేంద్రాలు సైతం మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నాయి. నిరుపయోగంగా పడి ఉన్న మరుగుదొడ్లు ఈ కేంద్రాలలో దర్శన మిస్తున్నాయి. సరైన ఆట స్థలాలు లేక చిన్నారులు ఆట, పాటలకు దూరమవుతున్నారు. ఇరుకు గదుల్లో కేంద్రాలను నిర్వహిస్తుండడం అసౌకర్యంగా మారింది.

## డీకే అరుణ ఇంట్లో చోరీపై దర్యాప్తు జరుగుతుంది

**సీసీ కెమెరాల ఫుటేజీ సాయంతో గుర్తించే ప్రయత్నాలు : డీసీపీ విజయ్ కుమార్**

హైదరాబాద్ : బీజేపీ ఎంపీ డీకే అరుణ ఇంట్లో చోరీ కేసు వ్యవహారానికి సంబంధించి వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ కీలక వివరాలు వెల్లడించారు. ఆదివారం తెల్లవారుజామున ఎంపీ డీకే అరుణ ఇంట్లోకి అగంతకుడు ప్రవేశించాడని.. ఈ కేసులో సైంటిఫిక్ ఎవిడెన్స్ ఉపయోగించి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు డీసీపీ తెలిపారు. సీపీ కెమెరా ఫుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అయితే, ఇంట్లోకి చొరబడ్డ దొంగ.. ఎలాంటి వస్తువులు దొంగిలించలేదని డీసీపీ తెలిపారు. అసలు అగంతకుడు ఎందుకు వచ్చాడు అనే విషయంపై విచారణ చేస్తున్నామన్నారు. డీకే అరుణ ఇంటి వద్ద, పరిసర ప్రాంతాల్లో పోలీస్ గస్తీ పెంచుతామన్నారు. విచారణకు అవసరమైన వివరాలను డీకే అరుణ ఇచ్చారని డీసీపీ తెలిపారు. దర్యాప్తు కొనసాగుతోందని.. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని డీసీపీ విజయ్ కుమార్ చెప్పారు. అగంతకుడు ఇంట్లోకి చొరబడటంపై డీకే అరుణ పోలీసులకు కంప్లైంట్ ఇచ్చారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం నాడు డీకే అరుణ నివాసానికి జూబ్లీహిల్స్ పోలీసులు వచ్చారు. ఆమె ఇంటిని పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అదేవిధంగా ఇంట్లో పని చేసే వర్కర్స్ స్టేట్‌మెంట్ నమోదు చేశారు. ఇక చోరీ వ్యవహారంపై డీకే అరుణ స్పందించారు. జరిగిన మ్యాటర్ అంతా చెప్పేశారు. తమ ఇంట్లోకి ఓ అగంతకుడు ప్రవేశించి అలజడి సృష్టించాడని డీకే అరుణ చెప్పారు. వచ్చిన వ్యక్తి ఇంట్లో ఒక్క వస్తువు కూడా తీసుకుపోలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు కాల్ చేసి మాట్లాడారని ఎంపీ చెప్పారు. తాను 30 ఏళ్లుగా జూబ్లీహిల్స్‌లోనే నివాసం ఉంటున్నానని.. కానీ, ఎప్పుడూ ఇలా జరుగలేదన్నారు. తమకు భద్రత కల్పించాలని సీఎంను కోరినట్లు డీకే అరుణ తెలిపారు. అగంతకుడు రోడ్ నెంబర్ 45లో నుండి తమ ఇంటి వెనుక వైపు నుండి ఎంటర్ అయినట్లు ఎంపీ తెలిపారు. ఉదయం 3.28 గంటలకు ఇంట్లోకి ప్రవేశించి ఇల్లు మొత్తం తిరిగినట్లు ఆమె చెప్పారు. కొన్ని కెమెరాలు ఆఫ్ చేసి, గంటన్నర పైగా ఇల్లు మొత్తం తిరిగాడని తెలిపారు. సీసీఫుటేజీ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని.. ఇంట్లోకి అగంతకుడు వచ్చిన సమయంలో తమ మనమరాలు ఇంట్లోనే ఉందన్నారు. అగంతుకుడుని చూసి గట్టిగా అరిచి ఉంటే, అమ్మాయిపైన ఏదైనా దారుణానికి ఒడిగట్టి ఉంటే ఏంటి పరిస్థితి అనే భయంలో తామున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటన తరువాత ఇంట్లో పిల్లలు భయపడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి, సీపీ కాల్ చేసి అడిగారని.. జరిగిన విషయం మొత్తం చెప్పానన్నారు డీకే అరుణ. అయితే, ఇంట్లో నుంచి వెళ్లిపోయే ముందు రోడ్ నెంబర్ 45 నుంచి అగంతకుడు నాంపల్లి వెళ్లినట్లు పోలీసులు గుర్తించారన్నారు. నాంపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఎటు వెళ్లాడనేది ఇంకా క్లారిటీ లేదన్నారు. తనకు ఎవరిపై అనుమానం లేదని.. తమకు ఎవరితోనూ గొడవలు కూడా లేవన్నారు. అగంతకుడు ఎందుకు వచ్చాడనేది పోలీసుల విచారణలో తేలాల్సి ఉందన్నారు ఎంపీ. డీకే అరుణ ఇంట్లో అగంతకుడు చొరబడిన ఘటనపై పోలీసుల దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, జూబ్లీహిల్స్ ఏసీపీలు ఎంపీ డీకే అరుణ ఇంటికి చేరుకున్నారు. సీసీ కెమెరాలను పరిశీలించారు. ఎంపీ ఇంట్లో అగంతకుడు గంటన్నరకు పైగా సంచరించినట్లు పోలీసులు గుర్తించారు. రోడ్ నెంబర్ 45లో ఆటో తీసుకొని నాంపల్లి రైల్వే స్టేషన్ వెళ్లినట్లు గుర్తించారు. ఇంట్లోకి వచ్చిన అగంతకుడు.. కొన్ని సీసీ కెమెరాలను ఆఫ్ చేశాడు. ఇంటి మొత్తాన్ని రెక్కీ నిర్వహించిన తరువాతే ఇంట్లోకి ప్రవేశించినట్లు పోలీసులు గుర్తించారు. అగంతకుడికి, ఇంట్లో పని చేసే పని మనుషులకు ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.





## వార్2 సినిమా రిలీజ్ డేట్ కన్ఫమ్

### ఆగస్టు 14న రిలీజ్ చేస్తామని సినీవర్గాల వెల్లడి

ఆర్ఆర్ఆర్ సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఎన్టీఆర్ ఆ తర్వాత దేవర అనే సినిమా చేశాడు. ఈ సినిమా మంచి విజయం సాధించింది. ఇక వార్2 చిత్రంతో బాలీవుడ్ ఎంట్రీ కూడా ఇచ్చాడు. ఇందులో బాలీవుడ్ టాప్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నాడు. ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ వస్తున్నారు. అయితే వారి ఎదురుచూపులకి మేకర్స్ ఫులిస్టాప్ పెట్టారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ గురించి ఓ నెటిజన్ పోస్ట్ పెడుతూ 'వార్ 2' మూవీ గురించి ప్రస్తావించాడు. దీనిపై సదరు నిర్మాణ సంస్థ స్పందిస్తూ గుడ్ న్యూస్ చెప్పింది మేము వార్ 2 మార్కెటింగ్ ప్రారంభించక ముందే అద్భుతంగా సెటప్ చేశారు. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది ఆగస్ట్ 14న థియేటర్లలో అల్లకల్లోలం సృష్టిస్తుంది అంటూ పోస్ట్‌లో రాసుకొచ్చారు. దీంతో అభిమానుల ఆనందం హద్దులు దాటింది. ఇద్దరు పవర్ ఫుల్ హీరోస్ తెరపై జంటగా కనిపిస్తే ఆ సందడి పీక్స్‌లో ఉంటుంది. హృతిక్, ఎన్టీఆర్ పర్ఫార్మెన్స్ చూడడానికి రెండు కళ్లు సరిపోవు అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ఇండిపెండెన్స్ డే స్పెషల్‌గా ఆగస్టు 14న రిలీజ్ చేస్తారని ఎప్పటి నుంచో ప్రచారం సాగుతోంది. అయితే, ఇటీవల హృతిక్ రోషన్‌కు గాయం కావడంతో షూటింగ్‌కు బ్రేక్ పడిందని.. అనుకున్న టైంకు మూవీ రిలీజ్ కాదేమో అనే అనుమానాలు నెలకొనగా, ఎట్టకేలకి క్లారిటీ వచ్చేసింది. హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా తెరకెక్కిన స్పై థ్రిల్లర్ మూవీ 'వార్ కాగా, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్‌గా వార్ 2 వస్తోంది. ఈ సినిమాలో ఎన్టీఆర్, హృతిక్ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా.. ఎన్టీఆర్ రా ఏజెంట్‌గా కనిపించనున్నట్లు సమాచారం. అయితే, ఏజెంట్ పాత్రలన్నింటి కంటే డిఫరెంట్‌గా ఈ మూవీలో ఎన్టీఆర్ పాత్ర ఉండనున్నట్లు సినీ వర్గాల సమాచారం. ఈ మూవీతోనే ఎన్టీఆర్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా.. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. షూటింగ్ చివరి దశలో ఉన్నట్టు తెలుస్తుంది. ఇక ఈ మూవీ తర్వాత ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ చిత్రం షూటింగ్‌లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది.

## పెళ్లి తర్వాత స్పీడ్ పెంచిన కీర్తిసురేష్

సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ అమ్మడి అందానికి అభినయానికి అందరూ ఫిదా అవ్వాల్సిందే. తెలుగులో మహానటి సినిమాతో ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ అమ్మడి అందానికి అభినయానికి అందరూ ఫిదా అవ్వాల్సిందే. తెలుగులో మహానటి సినిమాతో ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఇటీవలే బేబీ జాన్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. కీర్తి సురేష్ తల్లిదండ్రులు ఇద్దరూ సినీరంగానికి చెందినవారే. ఆమె తండ్రి ప్రముఖ నిర్మాత కాగా.. తల్లి ఒకప్పటి నటి. బాలనటిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కీర్తి.. మలయాళంలో మూడు సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించింది. ఆ తర్వాత గీతాంజలి సినిమాతో హీరోయిన్ గా మారింది. తెలుగులో రామ్ పోతినేని సరసన నేను శైలజ సినిమాతో హీరోయిన్ గా పరిచయమైంది. ఆ తర్వాత టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమెకు ఆఫర్స్ క్యూ కట్టాయి. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం టాప్ హీరోయిన్ గా దూసుకుపోతున్న కీర్తి.. ఇటీవలే పెళ్లి చేసుకుంది. పెళ్ళికారణంగా సినిమాలకు చిన్న బ్రేక్ ఇచ్చిన ఈ చిన్నది. ఇప్పుడు వరుస సినిమాలతో బిజీగా మారనుంది. అంతే కాదు పెళ్లి తర్వాత వరుస ఫోటో షూట్స్ తో మతిపోగొడుతోంది. తాజాగా కొన్ని గ్లామరస్ ఫోటోలు వదిలింది ఈ చిన్నది.





## అవకాశాలు పెరిగిన కయాదు లోహర్

చిన్న సినిమాలు ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి మంచి విజయాలను అందుకుంటున్నాయి. అలాంటి సినిమాల్లో డ్రాగన్ సినిమా ఒకటి. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అందాల భామ కయాదు లోహర్ పేరు మారుమ్రోగింది. చిన్న సినిమాలు ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి మంచి విజయాలను అందుకుంటున్నాయి. అలాంటి సినిమాల్లో డ్రాగన్ సినిమా ఒకటి. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అందాల భామ కయాదు లోహర్ పేరు మారుమ్రోగింది. ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు. యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా వచ్చిన డ్రాగన్ సినిమాతో కయాదు లోహర్ అడియన్స్ హృదయాలను కొల్లగొట్టింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ చిన్నదాని పేరే వినిపిస్తుంది. సినిమాలో అమ్మడి లుక్స్, యాక్టింగ్ అంతా పర్ఫెక్ట్ గా అనిపించింది. అమ్మడి ఫీచర్స్ చూసిన ఎవరైనా సరే స్టార్ మెటీరియల్ అనేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ చిన్నది తెలుగులోకి అడుగుపెట్టనుందని తెలుస్తుంది. గతంలో ఓ తెలుగు సినిమాలో నటించింది. ఇప్పుడు మరో తెలుగు సినిమాలోనూ నటిస్తుందని అంటున్నారు. డ్రాగన్ సినిమా పుణ్యమా అని కయాదు లోహర్ కు క్రేజీ ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. తెలుగులో ఇప్పటికే రెండు సినిమాలకు సైన్ చేసిందని తెలుస్తుంది.

## నిరాశలో నిధి అగర్వాల్

### నిధి అగర్వాల్ సినిమాలు రెండు వాయిదా

అందాల భామ నిధి అగర్వాల్ నిరీక్షణకు ఇంకాస్తంత టైమ్ పట్టక తప్పడం లేదు. తెలుగులో చేస్తున్న రెండు పాన్ ఇండియా సినిమాలు వాయిదా మీద వాయిదా పడటంతో అమ్మడు కాస్తంత నిరాశకు లోనవుతున్నట్టు తెలుస్తోంది. ఆ మధ్య ఒకే రోజున రెండు పాన్ ఇండియా సినిమాల్లో ఇటు తెలంగాణ, అటు ఆంధ్రా మధ్య చక్కర్లు కొడుతున్నారంటూ నిధి సోషల్ మీడియా వేదికగా తన హర్షాన్ని వెలిబుచ్చింది. తెలుగులో చేస్తున్న ఈ రెండు కూడా క్రేజీ ప్రాజెక్ట్స్ కావడంతో తప్పకుండా తనకు మరోసారి ఈ సినిమాలతో జాతీయ స్థాయిలో క్రేజ్ వస్తుందని నిధి భావించింది. ఇప్పటికే అనేక పర్యాయాలను వాయిదా పడిన పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' మూవీని మే 9న విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇక మరో పాన్ ఇండియా మూవీ 'ది రాజా సాబ్' విడుదల ఎప్పుడనేది ప్రశ్నగా మారిపోయింది. ఎందుకంటే నిజానికి ఆ సినిమాను ఏప్రిల్ 10న విడుదల చేయాల్సి ఉంది. కానీ గ్రాఫిక్స్ అనుకున్న సమయానికి పూర్తి కాకపోవంతో దానిని జూన్ లేదా జులైకు వాయిదా వేస్తారని సమాచారం. కానీ అదీ ఖచ్చితంగా మేకర్స్ చెప్పడం లేదు. ఏప్రిల్ 10న 'రాజా సాబ్' రాదనే నమ్మకంతో సిద్ధు జొన్నలగడ్డ 'జాక్' మూవీని, ప్రదీప్ మాదిరాజు 'అక్కడ అమ్మాయి – ఇక్కడ అబ్బాయి' సినిమాను విడుదల చేస్తున్నారు. ఇక హిందీ అనువాద చిత్రం 'జాట్' , తమిళ అనువాద చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగులోనూ వస్తున్నాయి. 2022 జనవరి 15న వచ్చిన 'హీరో' సినిమా తర్వాత ఇంతవరకూ నిధి అగర్వాల్ నటించిన మరే చిత్రమూ తెలుగులో విడుదల కాలేదు. దాంతో మూడేళ్ళుగా ఈ రెండు ప్రాజెక్ట్స్ మీదనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. 'ది రాజా సాబ్'లో మరికొందరు కథానాయికలు ఉన్నా... 'హరిహర వీరమల్లు'లో మాత్రం నిధి అగర్వాల్ సోలో హీరోయిన్. పైగా తాజాగా విడుదలైన రిలీజ్ డేట్ పోస్టర్ లో గుర్రమెక్కి ఉన్న నిధి ఫోటోను చూస్తే... ఆమె ఇందులో భారీ యాక్షన్ సన్నివేశాలలోనూ నటించినట్టు అర్థమౌతోంది. మరి ఈ రెండు సినిమాలతో ఆమె ఆశించిన గుర్తింపు దక్కుతుందేమో చూద్దాం.

## సల్మాన్‌తో నటించడం ఆనందంగాఉంది: రష్మిక

బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హీరోగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక కనిపించనున్నారు. ఇటీవల హెూలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంకర' అనే పాటను విడుదల చేశారు. ఈ మధ్యనే విడుదల చేసిన పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఇందులో సల్మాన్, రష్మిక స్టెప్పులు అలరించాయి. మధ్యలో కాజల్ అగర్వాల్ తళుక్కున మెరిసింది. ఈ పాట మిలియన్‌ల వ్యూస్‌తో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం విడుదల చేసింది. బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హీరోగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక కనిపించనున్నారు. ఇటీవల హెూలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంకర' అనే పాటను విడుదల చేశారు. ఈ మధ్యనే విడుదల చేసిన పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఇందులో సల్మాన్, రష్మిక స్టెప్పులు అలరించాయి. మధ్యలో కాజల్ అగర్వాల్ తళుక్కున మెరిసింది. ఈ పాట మిలియన్‌ల వ్యూస్‌తో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ సందర్భంగా రష్మిక మాట్లాడుతూ.. సల్మాన్‌ఖాన్‌తో నటించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.



## నన్ను మాజీ భార్య అని పిలవచ్చు : సైరా

ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ ఇటీవల ఎక్కువగా వార్తలలో నిలుస్తున్నారు. విడాకులు, ఆ తర్వాత ఛావా సినిమాకి అందించిన సంగీతం, అనంతరం అనారోగ్యం విషయాలతో హాట్ టాపిక్ అయ్యారు. అయితే కొద్ది రోజుల క్రితం తన భార్య సైరా భానుతో విడిపోతున్నట్లు ఏఆర్ రెహమాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. 29 ఏళ్ల వైవాహిక జీవితానికి ఇద్దరూ పరస్పర అంగీకారంతో ముగింపు పలికామని చెప్పుకొచ్చారు. ముగ్గురు పిల్లలకు పెళ్లిళ్లు అయిపోయాక కూడా వీరు విడిపోవడం ఏంటని చాలా మంది ముచ్చటించుకున్నారు. అయితే తన భార్య నుండి రెహమాన్ విడిపోవడానికి కారణం ఆయన సంగీత బృందంలో బాసిస్ట్ గా ఉన్న మోహిని డే అనే అమ్మాయి అంటూ జోరుగా ప్రచారాలు జరిగాయి. ఈ నేపథ్యంలో, రెహమాన్ భార్య సైరా భాను స్పందించి రెహమాన్ బంగారం లాంటి వ్యక్తి అని, ఆయననేమీ అనొద్దని విజ్ఞప్తి చేశారు. గత కొన్ని నెలలుగా తాను ఆరోగ్యంగా లేనని, అందుకే రెహమాన్ నుంచి విడిపోవాలని నిర్ణయించుకున్నట్టు స్పష్టం చేశారు. ఇక తాజాగా సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ అస్వస్థతకు గురి కావడంతో, ఆయనని చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేరి, చికిత్స అనంతరం డిశ్చార్జి అయ్యారు. అయితే రెహమాన్ ఆసుపత్రికి వెళ్లాడని తెలుసుకున్న ఆయన భార్య సైరా భాను స్టేట్‌మెంట్ విడుదల చేసింది. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని, ఛాతి నొప్పి కారణంగా ఆయన ఆసుపత్రిలో చేరారని తెలిసింది. అల్లా దయతో ఆయన ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నారని తెలిసి సంతోషిస్తున్నాను అని పేర్కొంది. అయితే కొందరు నన్ను రెహమాన్ మాజీ భార్య అంటున్నారు. అలా పిలవొద్దని సైరా బాను కోరారు. రెహమాన్, తాను ఇంకా విడిపోలేదని, భార్యాభర్తలుగానే ఉన్నామని వెల్లడించారు. తాము అధికారికంగా విడాకులు తీసుకోలేదు. ఇప్పటికీ భార్యాభర్తలుగానే కొనసాగుతున్నాము. గత రెండు సంవత్సరాలుగా తాను ఆరోగ్యంగా లేనందున ఆయనకు ఎక్కువ ఒత్తిడి కలిగించకూడదనే ఉద్దేశంతో దూరంగా ఉన్నట్టు చెప్పుకొచ్చింది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com